సత్యమేవ జయతే

సాక్షి


WWW.SAKSHI.COM

పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00

సంపుటి: 16 సంచిక: 108

ఆదివారం 9-7-2023

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



'పారదర్శకతతో పథకాలు అమలు చేస్తే చిట్టచివరి వ్యక్తికి కూడా సంక్షేమం అందుతుంది'



సాక్షి ఫ్యామిలీ II
హైదరాబాద్
ఆదివారం ॥ 9-7-2023

వైరల్





ట్వింకిల్ ట్వింకిల్ సూపర్‌స్టార్

మహేష్ బాబు-నమ్రతా శిరోద్కర్‌ల ముద్దుల కూతురు సితార న్యూయార్క్‌లోని ప్రసిద్ధ టైమ్స్ స్క్వేర్ బిల్‌బోర్డ్‌పై మెరిసి నెటిజనులను కనువిందు చేసింది. ఒక జ్యుయెలరీ యాడ్‌లో సితార నటించింది. ఆ యాడ్‌కు సంబంధించిన చిత్రాలను బిల్ బోర్డ్‌పై ప్రదర్శించారు.

'సో సో ప్రౌడ్ ఆఫ్ యూ మై ఫైర్ క్రాకర్' అంటూ మహేష్‌బాబు సితార చిత్రాలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశాడు.

'పదాలలో చెప్పలేని సంతోషం ఇది. కీప్ షైనింగ్ మై సూపర్ స్టార్' అంటూ స్పందించింది నమ్రతా శిరోద్కర్.

చిన్న వయసులోనే యూ ట్యూబ్ చానల్ మొదలు పెట్టి 'ఆహా!' అనిపించిన సితార చక్కని డ్యాన్సర్ కూడా. 'ఫ్రోజెన్-2' సినిమా తెలుగు వెర్షన్‌లో బేబీ ఎల్సా పాత్రకు వాయిస్-వోవర్ ఇచ్చింది.

జ్యుయలరీ బ్రాండ్ 'పీఎంజే'కు సితార బ్రాండ్ అంబాసిడర్. ఈ నేపథ్యంలో యంగెస్ట్ స్టార్ కిడ్‌గా టైమ్స్ స్క్వేర్ బిల్‌బోర్డ్‌పై మెరిసింది.

నా రక్తమే నా రిక్షాకు పెట్రోలు!



ఆమె భర్త ఏ పనిచేస్తాడో? అసలు పనిచేస్తాడో లేదో కూడా తెలియదు. ఆమె మాత్రం బతుకుదెరువు కోసం ఇ-రిక్షా నడుపుతుంది. ఇంట్లో పిల్లాడిని చూసుకోవడానికి ఎవరూ లేరు. దీంతో పిల్లాడిని ఒళ్లో పడుకోబెట్టుకొని ఇ-రిక్షా నడుపుతోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఆమె వీడియో క్లిప్ 2.8 మిలియన్‌ల వ్యూస్‌ను సొంతం చేసుకుంది.

నెటిజనులను భావోద్వేగానికి గురి చేసింది.

'ఈ వీడియో చూసి నా గుండె చెరువు అయింది'

'ఆమె చాలా రిస్క్ తీసుకుంటోంది. పిల్లాడిని బేబీ కేర్ సెంటర్‌లో చేరిస్తే మంచిది'

'దగ్గర్లో ఉన్న దాతలు ఎవరైనా ఆమెకు బేబీ క్యారియర్ ఇప్పిస్తే బాగుంటుంది'... ఇలా రకరకాలుగా నెటిజనులు స్పందించారు.

హర హర 'మా'హా దేవా!



హరిద్వార్‌లో ఒక యువ భక్తుడు ఒక భుజాన తల్లిని, మరో భుజాన గంగానది జలం ఉన్న బిందెలను మోసుకువెళుతున్న వీడియో వైరల్ అయింది. కన్వర్ యాత్రలో భాగంగా భక్తులు గంగాజలాన్ని మోసుకు వస్తారు. దేశంలోని జ్యోతిర్లింగాలకు ఈ పవిత్రమైన నీటితో జలాభిషేకం చేస్తారు.

పదకొండు సెకండ్ల ఈ వీడియో క్లిప్‌ను చూస్తూ కొందరు పురాణాలలోని శ్రవణకుమారుడిని గుర్తు తెచ్చుకున్నారు.

'ఈ కాలంలో ఇలాంటి దృశ్యం చూడడం అపురూపంగా ఉంది'

'కడుపులో నవ మాసాలు మోసిన తల్లిని భుజాన మోయడం అదృష్టం'... ఇలా రకరకాలుగా స్పందించారు నెటిజనులు.

మై డియర్ కోహినూర్...



దిలీప్ కుమార్-సైరాభాను వేరు వేరు పేర్లు కావు. ఒకే నామం. వారిది ఆదర్శ దాంపత్య బంధం. దిలీప్ సాబ్-సైరాభానుల ఆన్-స్క్రీన్, ఆఫ్-స్క్రీన్ కెమిస్ట్రీ 'ఆహా' అనిపిస్తుంది. 78 ఏళ్ల వయసులో సైరాభాను తన డెబ్యూ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌తో నెటిజనుల దృష్టిని ఆకట్టుకుంది. తొలి పోస్ట్‌లో భర్తను జ్ఞాపకం చేసుకొని, అతడికి ఇష్టమైన ఉర్దూ ద్విపదలను ఉటంకించింది. ఈ పోస్ట్‌కు నెటిజనులు 'వహ్వా' అంటున్నారు.

'నేను సాహెబ్ అని ఎప్పుడూ పిలుచుకునే వ్యక్తి ఈరోజుకీ నాతోనే ఉన్నాడు. నాతోపాటే నడుస్తున్నాడు' అంటూ దిలీప్ కుమార్ వర్ధంతి సందర్భంగా తన మనసులోని మాట రాసింది.

ఆమె పోస్ట్ చేసిన దిలీప్ కుమార్‌కు నచ్చిన కవితా పంక్తులు...

**'నాకు ప్రియమైన వ్యక్తి గాఢమైన నిద్రలో ఉన్నాడు.
నా ప్రపంచం నిశ్చలనంగా మారిపోయింది.
మేలుకోవాల్సిందిగా అతడిని ప్రార్థిస్తున్నాను.
అతడి మెలకువతో నా ప్రపంచం మళ్లీ చలనశీలం అవుతుంది'**

రిమ్‌జిమ్ గిరె సావన్


సినిమా జంట
నిజ జంట

వానొస్తుంటే ఎవరైనా ఏం చేస్తారు? కిటికీలో నుంచి చూస్తారు. బయటకెళ్లకండి అని భార్య అంటుంది. టీ పెట్టమని భర్త అంటాడు. కాని ముంబైకి చెందిన శైలేష్, వందన అనే భార్యాభర్తలు మాత్రం ముంబై రోడ్ల మీద తడవడానికి బయలుదేరారు. ఒకప్పటి 'మంజిల్' సినిమాలో 'రిమ్‌జిమ్ గిరే సావన్' హిట్ పాటలో ఎలాగైతే అమితాబ్, మౌసమీ చటర్జీ తడుస్తూ తిరిగారో అచ్చు అలాగే తిరిగారు. పాటను షూట్ చేసి వదిలితే వైరలే వైరలు.

ఒక జంట. ఒక వాన. ఒక పాట. గతం మళ్లీ వర్తమానం అయ్యింది. నిజపాత్రలు నటీనటులు అయ్యారు. ముంబై నగర వీధుల్లో ఒక సుందర దృశ్యం ఆవిష్కృతం అయ్యింది. చూసిన ప్రేక్షకులు మురిసిపోయారు. ఆనంద్ మహీంద్ర అంతటి వాడు ట్వీట్ చేసి మెచ్చుకున్నాడు. ఇప్పటి వరకూ లక్షల మంది వీక్షించారు. ఇంతకూ ఏమిటది? రిమ్‌జిమ్ గిరె సావన్ పాట. రీమేక్ పాట.

మంజిల్ సినిమా నుంచి

అమితాబ్, మౌసమీ చటర్జీ నటించిన 'మంజిల్' (1979) సినిమాకు దర్శకుడు బాసూ చటర్జీ. సినిమా ఓ మోస్తరుగా ఆడినా 'రిమ్‌జిమ్ గిరె సావన్' పాట పెద్ద హిట్. కిశోర్ కుమార్ వెర్షన్, లతా వెర్షన్ ఉంటాయి. లతా వెర్షన్‌ను బాసూ చటర్జీ నిజమైన వర్షంలో తీయాలనుకున్నాడు. ముంబైలో వాన కురుస్తున్న రోజు ఒక చిన్న యూనిట్‌ను పెట్టుకుని సూట్‌లో ఉన్న అమితాబ్‌ను, చీరలో ఉన్న మౌసమీ చటర్జీని రోడ్ల మీద నడిపిస్తూ పిక్చరైజ్ చేశాడు. ఈ పాట పెద్ద హిట్. సేమ్ ఇదే పాటను ఇన్నేళ్ల తర్వాత ఈ జంట మళ్లీ అభినయించింది.

వారి పేర్లు శైలేష్, వందన

ముంబైలోని థానేలో నివసించే శైలేష్, వందనలకు పెళ్లయ్యి 26 ఏళ్లు. ఒకరి పట్ల ఒకరికి చాలా ప్రేమ, ఇష్టం. ఈ ఇష్టం ఒక వానరోజున రికార్డు చేద్దామని, అదీ రిమ్‌జిమ్ గిరె సావన్ పాటలా ఉండాలని శైలేష్ కోరిక. భార్య దగ్గర ఎప్పుడు ప్రస్తావన తెచ్చినా ఆమె సిగ్గుతో 'నేను చేయనండీ' అనేది. శైలేష్ పట్టు వీడక ఈ సంగతి తన స్నేహితుడు అనుప్ రింగాన్‌గవాకర్‌కు చెప్పాడు. అనుప్ భార్య అంకిత ఇది విని ఉత్సాహపడింది. వాళ్లిద్దరినీ మనిద్దరం వానలో షూట్ చేద్దాం అని చెప్పింది. ఇంకేముంది శైలేష్ అచ్చు మంజిల్ సినిమాలోని సూట్ లాంటిది కుట్టించుకున్నాడు. వందన అలాంటి చీరలోనే నిరాడంబరంగా తయారైంది. మొన్న మొదలైన వానల్లో ఒకరోజు మొత్తం పాటను సేమ్ అవే లోకేషన్లలో తీశారు.

పెద్ద హిట్

పాత పాట ఎంత హిట్టో ఈ పాట అంతే హిట్ అయ్యింది. 'మేము ఇంత రెస్పాన్స్ ఊహించలేదు' అని శైలేష్ అన్నాడు. 'మా లోకాలిటీలో మేము సెలబ్రిటీలం అయిపోయాం' అని చెప్పాడు. దేశవిదేశాల్లో ఈ వీడియోకు ఆదరణ లభించింది. 'మనసుండాలి గాని ప్రతి సందర్భాన్ని ఆనందమయం చేసుకోవచ్చు' అని చాలా మంది మెచ్చుకున్నారు. ఈ జంటను చాలామంది డిన్నర్‌కు పిలుస్తున్నారు. అన్నట్టు 'మంజిల్' కోసం ఈ పాటను నిజమైన వానలో తీసేప్పుడు అమితాబ్ నడకను అందుకోవడానికి మౌసమీ చటర్జీ పరుగులు తీయాల్సి వచ్చేది. అమితాబ్ కాళ్లు పొడవు కదా. 'చాలాసార్లు ఆయన మెల్లగా నడిచి బేలెన్స్ చేసేవాడు. షూటింగ్ కోసం చాలాసేపు చీర నానడం వల్ల ఇంటికొచ్చాక దాని రంగు నా ఒంటి మీద అంటుకుపోయింది. వానలో పాట మాకు ఏమీ వినిపించేది కాదు. దూరం నుంచి డైరెక్టర్ కర్చీఫ్ ఆడిస్తే యాక్షన్ అని, మళ్లీ ఆడిస్తే కట్ అని భావించే నటించాం' అని మౌసమీ చటర్జీ గుర్తు చేసుకుంది.

వానలు మనకు అంతగా పడట్లేదు. పడినప్పుడు ఈ పాట చూడండి.

హెల్త్

● జియార్డియాసిస్

పేగుల్లో పరాన్నజీవి!

సమస్య నీళ్ల విరేచనాల రూపంలోనైనా, లేదంటే ఒళ్లంతా దురదలతోనైనా కనిపించవచ్చు. కొన్నిసార్లు కడుపు బిగదీసుకుపోవడం, కింది నుంచి గ్యాస్, వికారం... లాంటి ఎన్నో రూపాల్లో వ్యక్తమవుతుందీ సమస్య. కలుషితమైన నీళ్లు, ఆహారంతో వచ్చే ఈ సమస్య కారణం కోసం మైక్రోస్కోప్‌లో చూసినప్పుడు పెద్ద పెద్ద కళ్లున్న భూతంలా కనిపించే ఏకకణ జీవి 'జియార్డియా' కనిపిస్తుంది. కాబట్టే దీనికి 'జియార్డియాసిస్' అని పేరు. ప్రస్తుత వర్షాలు తరుణంలో ఆహారం, నీళ్లు కలుషితమై, ఈ సమస్య కనిపించేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో 'జియార్డియాసిస్'పై అవగాహన కోసం ఈ కథనం.

అపరిశుభ్రంగా ఉండే పరిసరాల్లో, హాస్టళ్లు, మెస్‌లలో తినే విద్యార్థుల్లో జియార్డియాసిస్ ఎక్కువగానూ, చాలా సాధారణంగా కనిపిస్తుంది. అంతే కాదు... ఈ ఏకకణ పరాన్నజీవి (ప్రోటోజోవన్ పారసైట్) కలుషితమైన పరిసరాలూ, నీళ్లు, ఆహారంతోనే కాదు... అపరిశుభ్రంగా ఉండే స్విమ్మింగ్ పూల్స్, వాటర్‌పార్క్స్, మురుగునీళ్లు/నీళ్ల పైపులు లీకవుతూ ఉండే మంచినీటి వసతి ఉన్న ప్రదేశాలతో పాటు ఒక్కోసారి వ్యక్తి నుంచి వ్యక్తికీ వ్యాపిస్తుంది. కొన్ని రోజులు మొదలుకొని కొన్ని వారాలు బాధించే ఈ సమస్య... కొన్ని సందర్భాల్లో సుదీర్ఘకాలం బాధపడేలా చేస్తుంది. ఒళ్లంతా దురదలు పుట్టించి విపరీతంగా తమకంతో గోక్కుంటూ ఉండేలా చేసి, నలుగురిలో ఇబ్బంది పెడుతూ... మాటి మాటికీ పునరావృతమవుతూ ఉంటుంది.


డాక్టర్ ప్రవీణ్‌కుమార్ కులకర్ణి
సీనియర్ ఫిజీషియన్ అండ్ డయాబెటాలజిస్ట్

జియార్డియాసిస్‌కు కారణాలు

మానవవిసర్జితాల ద్వారా జియార్డియా వ్యాప్తికి కారణమైన సిస్ట్స్ బయటకు వచ్చి నీళ్లలో కలుస్తాయి. వాటిపై ఓ రక్షణ కవచం ఉండటం వల్ల చాలా కాలం పాటు... అంటే తాము విస్తరించడానికి అనువైన వ్యక్తి (హోస్ట్) దొరికే వరకు అవి సురక్షితంగా ఉంటాయి. కలుషితమైన ఆహారాన్ని లేదా నీళ్లను తీసుకున్నప్పుడు... ఆ రక్షణ కవచం కాస్తా తొలగిపోయి, పరాన్నజీవులు పేగుల్లోకి వెళ్లి స్థిరపడతాయి. ఒక్కోసారి నేరుగా వ్యక్తి నుంచి వ్యక్తికీ వ్యాపించే అవకాశం ఉంది. పిల్లల మలంలో పరాన్నజీవులు ఉంటే... వారి డయపర్లు ఉతకడం, వారు మల విసర్జన చేసినప్పుడు కడగడం వంటివి చేసే సమయంలో చేతులు శుభ్రంగా కడుక్కోని వాళ్లలో వ్యక్తి నుంచి వ్యక్తికి నేరుగా వ్యాప్తి జరుగుతుంది. అంటే వ్యక్తిగత పరిశుభ్రత (పర్సనల్ హైజీన్)ను సరిగా పాటించనప్పుడు జియార్డియా బారిన పడతారు.

లక్షణాలు : ● తీవ్రమైన అలసట ● కడుపు భాగంలో క్రాంప్స్ ● కింది నుంచి గ్యాస్ పోవడం ● తిన్న ఆహారాన్ని పరాన్నజీవులే పీల్చుకోవడంతో ఒంటికి పోషకాలు అందక బరువు తగ్గడం.

ముప్పు ఎప్పుడు ఎక్కువంటే...

● జియార్డియా వల్ల పెద్దల కంటే పిల్లలు ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశం ఉంది. మలవిసర్జన తర్వాత చిన్నారులు, కొత్తల్లో తామంతట తామే శుభ్రం చేసుకునే సమయంలో దీని బారిన పడే అవకాశాలు ఎక్కువ. ● వాగుల్లోని నీళ్లు తెచ్చుకునేవాళ్లలో, పెద్దబావుల నుంచి నీరు తెచ్చుకునే చోట్ల... ఒకవేళ అదే ప్రదేశంలో చాలా మంది బట్టలు (అందునా చిన్నపిల్లల నిక్కర్లు, డయపర్లు) ఉతకడం జరుగుతున్నప్పుడు. ● ప్రయాణాలు చేస్తూ... ఎక్కడ పడితే అక్కడ రోడ్డుసైడ్ ఆహారం తీసుకునే సందర్భాల్లో.



దుష్ప్రభావాలు (కాంప్లికేషన్లు)

● **డీ హైడ్రేషన్ :** జియార్డియాసిస్‌లో నీళ్ల విరేచనాలు కూడా ఒక ముఖ్య లక్షణం. ఈ కారణంగా దేహం ద్రవాలనూ, లవణాలనూ కోల్పోవడంతో డీ హైడ్రేషన్ బారిన పడవచ్చు. ● **ఎదుగుదల లోపం :** పిల్లల పేగుల్లో జియార్డియా పరాన్నజీవులు ఉన్నప్పుడు, తిన్న ఆహారం అంతా అవే తీసుకోవడం వల్ల తిన్నది ఒంటికి పట్టకపోవడంతో పిల్లల్లో ఎదుగుదలలో లోపం రావచ్చు. ● **పిల్లల్లో లాక్టోజ్ ఇంటాలరెన్స్ (పాలు సరిపడక పోవడం అనే సమస్య) రావడం :** పిల్లల పేగుల్లో ఈ పరాన్నజీవుల కారణంగా పాలూ, అందులోని చక్కెర సరిగా జీర్ణం కాకపోవడంతో పాలు, అందులోని చక్కెర పిల్లలకు సరిపడని కండిషన్ వస్తుంది. దీర్ఘకాలం పాటు ఈ పరాన్న జీవులు పేగుల్లో ఉన్నప్పుడు పిల్లల్లో ఈ సమస్య వచ్చే అవకాశం ఉంది.

నివారణ

● **చేతులు శుభ్రంగా కడుక్కోవడం :** తినడానికి ముందు, తిన్న తర్వాత పిల్లలూ, పెద్దలూ... ఇలా అందరూ చేతుల్ని సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. కరోనా సమయంలో చేసినట్లుగానే ఈ పరాన్నజీవుల సిస్ట్‌లు నశించడానికి కనీసం 20 నిమిషాల పాటు కడగాలి. పిల్లల డయపర్లు మార్చాక తప్పనిసరిగా చేతులు సబ్బుతో కడగాలి. చేతులు శుభ్రపరచుకోవడానికి ఆల్కహాల్ బేస్‌డ్ శానిటైజర్లనూ వాడవచ్చు.

● **రక్షిత మంచినీటి వాడకం :** చెరువులు, బావులు, సరస్సులు... ఇలాంటి చోట్ల నుంచి నీరు తెచ్చుకునేవారు ఆ నీటిని కనీసం 10 నిమిషాలు మరిగేలా కాచి, వడబోసి మాత్రమే వాడాలి. వీలైతే రక్షిత మంచినీరు (ప్యూరిఫైడ్ వాటర్) వాడటం మేలు. ప్రయాణాల్లో ఎక్కడ బడితే అక్కడ మంచి నీళ్లు తాగకుండా శుభ్రపరచిన నీళ్లు (బాటిల్స్‌లోని నీళ్లు/బాటిల్డ్ వాటర్) వాడటమే మంచిది.

● **స్విమ్మింగ్ పూల్స్‌లో :** వాటర్ పార్క్‌ల వంటి చోట్ల పిల్లలూ లేదా పెద్దలూ ఆటలాడే సమయంలో, అలాగే స్విమ్మింగ్ పూల్స్‌లో ఈదులాడే సమయంలో నోరు తెరుచుకుని ఈదకూడదు. నీళ్లలో ఉన్నంత సేపు నోరు మూసే ఉండాలి.

చికిత్స : సాధారణంగా ఆరు వారాల్లోపు జియార్డియాసిస్ చాలావరకు దానంతట అదే తగ్గుతుంది. ఒకవేళ అలా జరగకపోయినా లేదా లక్షణాలు తీవ్రంగా కనిపించినప్పుడు డాక్టర్లను తప్పక సంప్రదించాలి. మలపరీక్ష ద్వారా జియార్డియాసిస్ నిర్ధారణ జరిగితే డాక్టర్లు మెట్రోనిడజోల్, ట్రినిడజోల్, నిటజాగ్జనైడ్ వంటి మందులతో జియార్డియా ఏకకణ జీవిని తుదముట్టించే మోతాదుల్లో మందుల (యాంటీబయాటిక్స్) వాడకం ద్వారా ఈ సమస్యకు డాక్టర్లు చికిత్సను అందిస్తారు.

● లెప్టోస్పైరోసిస్

వర్షాలలో ఎలుకలతో వచ్చే జబ్బు!



చినుకు రాలే కాలమిది. వానలతో నేల తడిసే సమయమిది. దాంతో బొరియల్లోని ఎలుకలు బయటకు వస్తాయి. ఆహారం కోసం... మెతుకుల్ని వెతుక్కుంటూ కిచెన్‌లో ప్రవేశిస్తాయి. వర్షాలు ఎక్కువగా ఉండి, కిచెన్ ప్లాట్‌ఫామ్‌పై ఎలుక కనిపించిందంటే చాలా జాగ్రత్తగా ఉండాలని అర్థం. ఎందుకంటే... వాటి నుంచి వ్యాప్తిచెందే లెప్టోస్పైరా జాతికి చెందిన బ్యాక్టీరియాతో ఈ ఇన్ఫెక్షన్ వస్తుంది. చాలా సందర్భాల్లో పెద్దగా ప్రమాదం లేకపోయినా... కొన్నిసార్లు మాత్రం ప్రాణాంతకం అయ్యే ప్రమాదమూ ఉంది. మనం వర్షాకాలం ముంగిట్లో ఉన్న ప్రస్తుత సమయంలో 'లెప్టోస్పైరోసిస్' ఇన్ఫెక్షన్‌పై అవగాహన కోసం ఈ కథనం.

లెప్టోస్పైరా ఇంటెరోగాన్స్ అనే బ్యాక్టీరియా వల్ల వచ్చే ఆరోగ్య సమస్య కాబట్టి దీనికి 'లెప్టోస్పైరోసిస్' అని పేరు. ఇది ఎక్కువగా ఎలుకలు, కొన్ని పెంపుడు జంతువులైన కుక్కలూ, ఫామ్‌లలో పెంచే జంతువులతోనూ వ్యాపిస్తుంది. దీన్ని 'వీల్స్/వెయిల్స్ డిసీజ్' అని కూడా అంటారు.

వ్యాప్తి ఇలా... ఎలుకలు, ఇతర రోడెంట్స్‌ల (ఎలుక జాతికి చెందిన జీవుల) మూత్రవిసర్జనతో పొలాల్లోని నీరు కలుషితమవుతుంది. ఆ నీరూ, మట్టీ కలిసిన బురదలో పనిచేసేవారి ఒంటిపై గాయాలుంటే... వాటి ద్వారా ఈ బ్యాక్టీరియా... మనిషి దేహంలోకి ప్రవేశించి లెప్టోస్పైరోసిస్‌ను కలుగజేస్తుంది. అందుకే చేలలో పనిచేసే రైతులు, పశువుల డాక్టర్లు (వెటర్నేరియన్స్), అండర్‌గ్రౌండ్ సీవరేజ్ వర్కర్లు వంటి వాళ్లలో ఇది ఎక్కువ. కలుషితమైన చెరువులు, వాగులు, సరస్సుల్లో ఈదేవారిలోనూ కనిపిస్తుంది.

లక్షణాలు : బ్యాక్టీరియా దేహంలోకి ప్రవేశించిన రెండువారాల్లో లక్షణాలు బయటపడవచ్చు. కొన్ని సందర్భాల్లో అసలు లక్షణాలే కనిపించక పోవచ్చు. ➡ తీవ్రమైన తలనొప్పి (కొన్నిసార్లు కొద్దిగా జ్వరంతో) ➡ ఛాతీ నొప్పి, కండరాల నొప్పి ➡ కొందరిలో కామెర్లు (కళ్లు, చర్మం పచ్చబడటం) ➡ వాంతులు, విరేచనాలు ➡ కొందరిలో చర్మంపై ర్యాష్‌తో.

నిర్ధారణ : రక్తపరీక్షల్లో బ్యాక్టీరియా తాలూకు యాంటీబాడీస్‌తో దీన్ని నిర్ధారణ చేయవచ్చు. మరింత ఖచ్చితమైన నిర్ధారణ కోసం డీఎన్‌ఏ పరీక్ష కూడా అవసరం పడవచ్చు. అయితే లక్షణాలు,ఆయా సీజన్‌లలో ఇది వచ్చే అవకాశాలను దృష్టిలో పెట్టుకుని ఈ జబ్బును అనుమానించి చికిత్స అందిస్తారు.

నివారణ : ఆహారాన్ని శుభ్రమైన ప్రదేశాల్లో (ఎలుకల వంటివి చేరలేని చోట్ల) సురక్షితంగా ఉంచాలి. రోడ్లపై మలమూత్రాలతో కలుషితమైన నీళ్లు (సీవరేజ్) ప్రవహించే చోట్ల నడవకపోవడం (కాళ్లకు పగుళ్లు, ఇతర గాయాలు ఉంటే వాటి ద్వారా బ్యాక్టీరియా దేహంలోకి ప్రవేశించే అవకాశం ఉంటుంది); వీలైనంతవరకు జంతుమూత్రాలతో కలుషితమైన బురదనీటిలో, బురదనేలల్లో తిరగకుండా ఉండటం; పెంపుడు జంతువులకు దూరంగా ఉండటం వంటి జాగ్రత్తలతో దీన్ని చాలావరకు నివారించవచ్చు.

చికిత్స : పెన్సిలిన్, డాక్సిసైక్లిన్ వంటి మామూలు యాంటిబయాటిక్స్‌తో చికిత్స అందించడం ద్వారా దీన్ని తేలిగ్గానే నయం చేయవచ్చు. కాకపోతే లక్షణాల తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు కొన్నిసార్లు హాస్పిటల్‌లో ఉంచి చికిత్స అందించాల్సి రావచ్చు. ఎందుకంటే బ్యాక్టీరియా తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు ఇది కిడ్నీ ఫెయిల్యూర్, మెదడువాపు కలిగించే మెనింజైటిస్, లంగ్ ఫెయిల్యూర్ వంటి కాంప్లికేషన్లకు దారితీసే ప్రమాదం ఉంది. కొన్ని సందర్భాల్లో గుండె కండరాలు, అంతర్గత రక్తస్రావం వంటి ప్రమాదకరమైన పరిస్థితికి దారితీసే అవకాశం ఉన్నప్పటికీ అది చాలా అరుదు.


డాక్టర్ గురుప్రసాద్
సీనియర్ ఫిజీషియన్ అండ్ ఇంటర్నల్ మెడిసిన్ స్పెషలిస్ట్

చినుకు సీజన్ జబ్బుల్ని నివారించుకోవాలిలా...

మెడిటిప్

వర్షాలు పడటం మొదలుకాగానే దోమల బ్రీడింగ్ మొదలవుతుంది. వాటి కారణంగా మలేరియా, డెంగీ, చికున్‌గున్యా వంటి వ్యాధులు వస్తాయి. ఈగలతో టైఫాయిడ్ వంటి జ్వరాల వ్యాప్తి జరుగుతుంది. అంతేకాదు... అవి నీళ్లవిరేచనాల సమస్యను పుట్టించే సూక్ష్మజీవుల్నీ మోసుకెళ్లి, వ్యాధుల్ని వ్యాప్తి చేస్తాయి. చినుకు, బురద, కలుషితమైన నీళ్ల వల్ల కలిగే వ్యాధుల్ని నివారించడానికి ఈ కింది సూచనలు ఉపకరిస్తాయి.

● ఈ సీజన్‌లో వ్యాప్తిచెందే దాదాపు అన్ని వ్యాధులకూ కలుషితమైన నీరే ప్రధాన కారణం. అందుకే నీటిని కాచి చల్లార్చి తాగాలి.

● తాజాగా వండుకున్న ఆహారాన్ని వేడిగా ఉండగానే తినేయాలి. వీలైనంతవరకు బయటి ఆహారానికి దూరంగా ఉండాలి.

● కుండల్లో చాలాకాలం నిల్వ ఉన్న నీటిని వాడకూడదు.

● పరిసరాల శుభ్రత పాటించాలి. పరిసరాల్లో దోమలు, ఈగలు పెరగకుండా చూసేందుకు... ఇంటి చుట్టూ ఉండే పాత టైర్లు, నీరు పేరుకునేందుకు తావిచ్చే ఖాళీ కొబ్బరి చిప్పల వంటి వాటిని దూరంగా పారేయాలి.



● దోమలతో వచ్చే వ్యాధులైన మలేరియా, డెంగీల నుంచి కాపాడుకోడానికి శరీరమంతా కప్పేలా దుస్తులు ధరించాలి. ● వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి. మల, మూత్ర విసర్జనకు ముందు, తర్వాతా చేతులు శుభ్రంగా సబ్బు / హ్యాండ్ వాష్‌తో కడుక్కోవాలి.

● పాత్రలు శుభ్రం చేయడానికి సబ్బు లేదా డిటర్జెంట్‌ని వాడాలి.

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 16 సంచిక: 108

SUNDAY Special | ఆదివారం 9-7-2023

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



'మహిళల ముఖాలు కళకళలాడుతూ ఉంటేనే కుటుంబమూ, సమాజమూ బాగుంటాయి'



ప్రీక్వార్టర్స్ చేరిన జొకోవిచ్

ఈ సీజన్‌లో వరుసగా మూడో గ్రాండ్‌స్లామ్ టైటిల్‌పై కన్నేసిన జొకోవిచ్ వింబుల్డన్ ఓపెన్‌లో ప్రీక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు.

- వివరాలు 10లో



ఏసీ రైళ్లలో తగ్గనున్న చార్జీలు

50% కంటే తక్కువ ఆక్యుపెన్సీ ఉండే రైళ్లలో ఏసీ చైర్ కార్, ఎగ్జిక్యూటివ్ క్లాసుల చార్జీలను 25% తగ్గించనున్నట్లు రైల్వే బోర్డు తెలిపింది.

- వివరాలు 6లో



బెంగాల్ ఎన్నికలు హింసాత్మకం

పశ్చిమ బెంగాల్ పంచాయతీ ఎన్నికలు రక్తసిక్తమయ్యాయి. హింసాత్మక ఘటనల్లో 16 మంది ప్రాణాలు కోల్పోయారు.

వివరాలు 6లో ▸



ప్రజాసేవకు వయసుతో పనేంటి?

'నేను ప్రధాని గానీ, మంత్రి గానీ కావాలను కోవట్లేదు. ప్రజలకు సేవ చేయాలని అనుకుంటున్నా' అని శరద్‌పవార్ అన్నారు.

వివరాలు 6లో ▸



వారే అబద్ధాల్లో మొనగాళ్లు..

మిగతా వారితో పోలిస్తే మిలీనియల్స్ ఎక్కువ అబద్ధాలు చెబుతారనే ఆసక్తికర విషయం ఓ సర్వేలో వెల్లడైంది.

వివరాలు 6లో ▸



మణిపూర్‌లో మళ్లీ హింస

మణిపూర్‌లో ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. అల్లరి మూక రోడ్డుపై పార్క్ చేసి ఉన్న రెండు వాహనాలకు నిప్పుపెట్టింది.

వివరాలు 6లో ▸

అత్యంత అవినీతి సర్కార్

బీఆర్ఎస్ ప్రభుత్వ అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు దృష్టిపెట్టాయి

వరంగల్ బహిరంగ సభలో ప్రధాని మోదీ ఫైర్

- తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణ ప్రజలను నిండా మోసం చేశారు
- ఒక్క కుటుంబమే అధికార కేంద్రంగా, తెలంగాణకు యజమానిగా భావిస్తోంది
- మోదీని, కేంద్రాన్ని తిట్టడం.. అవినీతికి పాల్పడటమే వారికి వచ్చిన పని
- బీఆర్ఎస్, ఆప్ ప్రభుత్వాలు, పార్టీలు అవినీతిలోనూ ఒప్పందం కుదుర్చుకున్నాయి
- రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలతో యువత, రైతులు, ఇతర వర్గాలకు తీరని నష్టం
- కుటుంబ పార్టీల డీఎన్ఏ అవినీతిమయమే.. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రమాదకారులే..
- అబ్‌కీ బార్ బీజేపీ సర్కార్.. తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బీజేపీనే..
- కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటులో రాష్ట్రం కీలకం కాబోతోందన్న ప్రధాని

" అభివృద్ధి కోసం, వివిధ రంగాల్లో పురోగతి కోసం దేశాల మధ్యనో, రాష్ట్రాల మధ్యనో ఒప్పందాలు కుదరడం సహజం. కానీ రెండు రాజకీయ పార్టీలు, రెండు రాష్ట్ర ప్రభుత్వాలు అవినీతి డీల్ కుదుర్చుకోవడం దుర్మార్గం. బీఆర్ఎస్ సర్కార్ అవినీతి ఢిల్లీ దాకా వ్యాపించింది. ఇలాంటి అవినీతి, అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు దృష్టి పెట్టాయి. వరంగల్‌సభ విజయవంతంతో హైదరాబాద్‌లోని ఓ కుటుంబానికి నిద్ర కరువైనట్టే.

- ప్రధాని మోదీ

వివరాలు 2లో





వరంగల్ సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రధాని మోదీ

దేశ అభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకం

- ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక శక్తిగా దేశం ఎదగడంలో రాష్ట్ర పాత్ర
- అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల కార్యక్రమంలో మోదీ

2లో

అభివృద్ధి, రాజకీయం కలగలిపి..

వరంగల్ పర్యటనలో వ్యూహాత్మకంగా మోదీ తీరు

3లో

కల్వకుంట్ల కుటుంబ బహిష్కరణ!

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి

2లో

కేసీఆర్ గడీలు బద్దలు కొడతాం

ప్రధాని సభలో బండి సంజయ్ భావోద్వేగ ప్రసంగం



పదవుల వెంట రాజకీయాలు పరుగులు

- మహారాష్ట్ర ఘటనలను ప్రజలు గమనిస్తున్నారు: సీఎం కేసీఆర్
- బీఆర్ఎస్‌లోకి షోలాపూర్, నాగ్‌పూర్ ప్రాంతాల నేతలు

3లో



వివరాలు 3లో


మోదీ పిట్ట బెదిరింపులకు భయపడం

- ప్రధాని తీరు ఆత్మవంచన, పరనింద అన్నట్టుగా ఉంది: మంత్రి కేటీఆర్
- కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీల దర్యాప్తు అనగానే కలవరపడం
- మోదీ రాష్ట్రానికి వచ్చి అవాకులు, చవాకులు పేలడం పరిపాటైంది

లడ్డూ లాక్కెళ్లి... పిప్పర్‌మెంట్ ఇచ్చారు

ప్రధాని మోదీపై మంత్రులు, బీఆర్ఎస్ నేతల ధ్వజం

3లో



'వాన్‌పిక్' ఆస్తుల అటాచ్‌మెంట్ చెల్లదు

వెంటనే ఆ 11,804.78 ఎకరాలను రిలీజ్ చేయండి

- ఈడీకి హైకోర్టు ఉత్తర్వులు.. వాన్‌పిక్‌కు భారీ ఊరట
- 2014, 2017లో 13,221 ఎకరాలను అటాచ్ చేసిన ఈడీ
- గత సెప్టెంబర్‌లో 1,416 ఎకరాల రిలీజ్‌కు ఆదేశాలు
- తాజాగా.. మిగతా 11,804.78 ఎకరాల విడుదలకు లైన్‌క్లియర్
- కీలక తీర్పు వెలువరించిన హైకోర్టు సీజే బెంచ్

5లో

తెలంగాణకు 'ఎన్‌హెచ్' మణిహారం!



- రూ.1.10 లక్షల కోట్లతో రాష్ట్రంలో ప్రాజెక్టులు
- కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ

3లో

నేడు 11 రాష్ట్రాల బీజేపీ అధ్యక్షుల సమావేశం

బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా బండి

వివరాలు 3లో

ఎస్4 బోగీలో షార్ట్ సర్క్యూట్?

- ఫలక్‌నుమా రైలు ప్రమాదానికి అదే కారణమని అంచనా
- 'సిగరెట్' వల్ల కాదని నిర్ధారణ
- బీబీనగర్ స్టేషన్‌కు రైల్వే అధికారుల బృందం

12లో





ప్రధానికి నమస్కరిస్తున్న ఈటల, రాజగోపాల్‌రెడ్డి. చిత్రంలో గడ్కరీ, సంజయ్, పొంగులేటి, విశ్వేశ్వరరెడ్డి తదితరులు • వేదికపై మోదీతో కిషన్‌రెడ్డి • భద్రకాళి ఆలయ గోశాలలో గోవులకు గ్రాసం తినిపిస్తున్న ప్రధాని నరేంద్రమోదీ

అత్యంత అవినీతి సర్కార్

బీఆర్‌ఎస్ ప్రభుత్వ అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు దృష్టిపెట్టాయి
వరంగల్ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ ఫైర్

వరంగల్ నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి:

దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వం కేసీఆర్‌దేనని, ఈ అవినీతి ఢిల్లీ దాకా చేరిందని ప్రధాని మోదీ ఆరోపించారు. రాష్ట్రంలో ప్రతిప్రాజెక్టులోనూ అవినీతి ఆరోపణలు ఉన్నాయని.. అవన్నీ బట్టబయలు అవుతాయని పేర్కొన్నారు. ఇలాంటి అవినీతి, అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు దృష్టిపెట్టాయని చెప్పారు. కేంద్రం తెలంగాణ అభివృద్ధి కోసం వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు, పనులు చేసి, పూర్తి సహాయ సహకారాలు అందిస్తే.. కేసీఆర్ సర్కారుకు మాత్రం పొద్దస్తమానం మోదీని, కేంద్రప్రభుత్వాన్ని తిట్టడమే సరిపోయిందని విమర్శించారు. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో ఏదోలా మభ్యపెట్టి మళ్లీ మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని.. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ రెండూ తెలంగాణ ప్రజలకు అత్యంత ప్రమాదకరంగా మారాయని వ్యాఖ్యానించారు. శనివారం వరంగల్‌లోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో జరిగిన బీజేపీ 'విజయ సంకల్ప సభ'లో మోదీ మాట్లా డారు. ప్రసంగం వివరాలు ఆయన మాటల్లోనే..

''తెలంగాణలో ఒక్క కుటుంబమే అధికార కేంద్రంగా మారింది. తనకు తాను తెలంగాణకు యాజమాని అనుకుంటోంది. ఇలా కుటుంబ పార్టీల పాలనలో తెలంగాణ కూరుకుపోతుందని ప్రజలు ఏనాడూ అనుకోలేదు. దేశవ్యాప్తంగా కుటుంబ పార్టీల డీఎన్‌ఏ మొత్తం అవినీతిమయమే. వారికి పరివారం, కుటుంబసభ్యులు, పిల్లల భవిష్యత్ తప్ప ప్రజల జీవితాలను మార్చాలని ఉండదు. కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా అవినీతి కార్యకలాపాలకు పాల్పడితే.. బీఆర్‌ఎస్ తెలంగాణలో అలాంటి పనితో భ్రష్టు పట్టించింది. తొమ్మిదేళ్ల పాలనలో ప్రజలను ధోకా చేసింది. ప్రజల నమ్మకాన్ని ముక్కలు చేసింది. బీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలతో నిరుద్యోగ యువత, రైతులు, ఇతర వర్గాలకు తీరని నష్టం జరిగింది.

మేం చెప్పినవన్నీ చేశాం: బీజేపీ ప్రభుత్వం చెప్పినవన్నీ చేసింది. ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వనివీ నెరవేర్చింది. పేదలకు ఉచిత రేషన్, ఆయుష్మాన్‌భారత్ కింద రూ.5 లక్షల దాకా వైద్య సాయం, ఇంటింటికీ మరుగుదొడ్ల నిర్మాణం, నల్లాల ద్వారా తాగునీటి సరఫరా వంటివి చేపట్టాం. 2014కు పూర్వంతో పోల్చితే తెలంగాణకు కేటాయించిన రైల్వే బడ్జెట్ 17 రెట్లు పెరిగింది. దీనికి పూర్తి భిన్నంగా బీఆర్‌ఎస్ సర్కార్ అన్నింటా విఫలమైంది. దళితులు, బలహీన వర్గాలను ఈ ప్రభుత్వం మోసం చేస్తోంది. గిరిజనులు, ఆదివాసీలను అభివృద్ధికి దూరం పెడుతోంది. రోడ్లు, తాగునీరు, స్కూళ్లు, ఆస్పత్రులు వంటి వాటిలో చివరి ప్రాధాన్యతగానే గిరిజనులను చూస్తున్నారు. దీనిని దూరం చేసేందుకు కేంద్రం చర్యలు చేపడుతోంది. వారికి రోడ్లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నాం. 'సికిల్ సెల్ ఎనీమియా' వ్యాధితో బాధపడుతున్న గిరిజనులను ఆదుకునేందుకు ఎన్నో చర్యలు చేపట్టింది. ఈ వ్యాధిని వేళ్ల నుంచి పెకలించేందుకు బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తోంది.

వచ్చేది బీజేపీ ప్రభుత్వమే..
అబ్‌కీ బార్ బీజేపీ సర్కార్.. తెలంగాణలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లను ఓడించి బీజేపీ అధికారంలోకి రాబోతోంది. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటులో తెలంగాణ కీలకపాత్ర పోషించబోతోంది. వరంగల్ మాకు జనసంఘ్ రోజుల నుంచీ సైద్ధాంతిక భూమికగా నిలుస్తోంది. దేశవ్యాప్తంగా బీజేపీకి రెండే ఎంపీ సీట్లున్నపుడు.. అందులో ఒకదానిని చందుపట్ల జంగారెడ్డి ఇక్కడి నుంచే గెలిచారు. ఇప్పుడు బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయపార్టీగా ఎదిగింది. ఇందులో తెలంగాణ భూమిక కూడా ఉంది. 2021లో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ స్థానాలు గెలిచి ట్రైలర్ చూపించింది. అదొక స్పష్టమైన సంకేతం. ఇప్పుడు కూడా ఇక్కడి నుంచి బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లను ఓడించి బీజేపీ అధికారాన్ని కైవసం చేసుకోబోతోంది.

తెలుగులో ప్రసంగం మొదలుపెట్టిన మోదీ

సభలో ప్రధాని మోదీ తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. "భారత్ మాతా కీ జై.. జై భద్రకాళి మాతా.. అమ్మవారి మహాత్మ్యానికి, సమ్మక్క – సారలమ్మ పౌరుషానికి, రాణీరుద్రమ పరాక్రమానికి ప్రఖ్యాతి గాంచిన వరంగల్‌కు రావడం ఎంతో సంతోషంగా ఉంది" అని పేర్కొన్నారు. తర్వాత హిందీలో మాట్లాడారు.



మాట్లాడుతున్న ప్రధాని మోదీ

కేసీఆర్ సర్కారు వైఫల్యాల చిట్టా ఇదీ..

''తొమ్మిదేళ్లుగా బీఆర్‌ఎస్ సర్కారు ప్రజలను మోసం చేస్తూనే ఉంది. తెలంగాణ ఉద్యమ సమయంలో పెద్దపెద్ద మాటలు చెప్పారు. ఎన్నో ఉద్యోగాలు ఇస్తామన్నారు. అవన్నీ అబద్ధాలేనని తేలిపోయింది. టీఎస్‌పీఎస్సీ స్కామ్ గురించి అందరికీ తెలుసు. తెలంగాణలోని 12 విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యను తొక్కిపెట్టారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును అణచివేస్తున్నారు. వర్సిటీల్లో 3వేల అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. స్కూళ్లలో 15 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. నిరుద్యోగులకు రూ.3 వేల భృతి ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారు. పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టిస్తామని చెప్పి.. మోసం చేశారు. రైతులకు లక్షరుణమాఫీ హామీ ఇచ్చి అమలు చేయలేదు. గ్రామ పంచాయతీలకు కేంద్రం నేరుగా నిధులు ఇస్తున్నా.. బీఆర్‌ఎస్ సర్కారు వాటిని నిర్వీర్యం చేసింది. ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను ఓడించడంలో సర్పంచులు ముందు వరుసలో నిలవనున్నారు.''

తెలంగాణ అభివృద్ధే లక్ష్యం

దేశం ఆత్మనిర్భర్‌గా నిలవడంలో తెలంగాణ కూడా భాగస్వామి. దేశాభివృద్ధిలో చాలా కీలకం. తెలంగాణ అభివృద్ధే బీజేపీ లక్ష్యం. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని నూతన హంగులతో మొదలుపెట్టాం. కాజీపేట ఫ్యాక్టరీలో తయారయ్యే రైల్వే వ్యాగన్లను దేశవ్యాప్తంగా ఉపయోగించనున్నాం. కోవిడ్ సమయంలో తెలంగాణ పోషించిన పాత్ర మరువలేనిది. వ్యాక్సిన్ల తయారీలో ముందు నిలిచి ప్రపంచాన్ని ఆదుకుంది. మేకిన్ ఇండియాకు తెలంగాణ తయారీదారులు ఎంతో ప్రోత్సాహం ఇచ్చారు. దేశంలో ఏడు మెగా టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేస్తుంటే.. అందులో ఒకటి తెలంగాణలో ఉంది..'' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

కల్వకుంట్ల కుటుంబ బహిష్కరణ!

తెలంగాణ ప్రజలు ఈసారి ఆ పని తప్పకుండా చేస్తారు

- దళిత జాతిని, తెలంగాణ సమాజాన్ని దగా చేసిన సీఎం కేసీఆర్
- కాంగ్రెస్, బీఆర్‌ఎస్ ఒకే తాను ముక్కలు.. దొందూ దొందే..
- మజ్లిస్‌తో కలిసి బీఆర్‌ఎస్ రౌడీయిజాన్ని పెంచి పోషిస్తోంది
- కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి



సాక్షి ప్రతినిధి, వరంగల్: రాష్ట్ర ప్రజలను పచ్చి అబద్ధాలతో మోసం చేస్తున్న కల్వకుంట్ల కుటుంబాన్ని, బీఆర్‌ఎస్ పార్టీని ప్రజలు బహిష్కరించే సమయం ఎంతో దూరంలో లేదని కేంద్ర పర్యాటక, ఈశాన్యరాష్ట్రాల అభివృద్ధి శాఖల మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ నుంచి ముందు బహిష్కరించాల్సింది సీఎం కేసీఆర్, ఆయన కుటుంబాన్నేనని వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ వరంగల్ పర్యటన సందర్భంగా శనివారం హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రానికి ఏం చేశారని బీఆర్‌ఎస్ పార్టీని ప్రజలు ఇంకా భరించాలని ప్రశ్నించిన ఆయన.. వచ్చే నాలుగు నెలల తర్వాత బీఆర్‌ఎస్‌ను ఫామ్‌హౌస్‌కే పరిమితం చేయడం ఖాయమన్నారు. రాష్ట్ర ప్రజలకు కల్వకుంట్ల కుటుంబం అవినీతి, బీఆర్‌ఎస్ అక్రమాల గురించి అర్థమైందని.. అందుకే అధికార పార్టీలో భయం పట్టుకుందని, త్వరలోనే తెలంగాణలోని అన్ని వర్గాలు సంపూర్ణంగా బీఆర్‌ఎస్‌ను బహిష్కరించబోతున్నాయని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్, బీజేపీలు ఒక్కటే అని కొందరు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డ కిషన్‌రెడ్డి.. బీఆర్‌ఎస్‌తో లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకున్నది కాంగ్రెస్ పార్టీయేనని విమర్శించారు. ఆ రెండు పార్టీలు ఒకే తాను ముక్కని, రానున్న ఎన్నికల్లో రెండు పార్టీలకు తెలంగాణ ప్రజలు తప్పక బుద్ధి చెబుతారని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో తమ పోరాటం కొనసాగుతుందని.. కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లకు భవిష్యత్ లేదని చెప్పారు. ఈ రెండు పార్టీల నిర్లక్ష్యం కారణంగానే ఇన్నాళ్లూ తెలంగాణ అన్యాయానికి గురైందన్నారు. మజ్లిస్ పార్టీతో బీఆర్‌ఎస్ ప్రభుత్వం కలిసి గూండాయిజం, రౌడీయిజాన్ని పెంచి పోషిస్తోందని ఆరోపించారు.

రాష్ట్రాభివృద్ధికి కేంద్రం సహకరిస్తోందనే..
మోదీ సభను బహిష్కరించారా..?

బీఆర్‌ఎస్ ప్రభుత్వం సహకరించపోయినా.. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తున్నందుకే.. మోదీ పర్యటనను బహిష్కరించారా? అని సీఎం కేసీఆర్, బీఆర్‌ఎస్ నేతలను కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. మోదీ రాకతో కేసీఆర్ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని.. తెలంగాణ అభివృద్ధి చెందడం ఇష్టంలేకే.. చవకబారు ప్రకటనలు చేస్తున్నారని ఆయ న మండిపడ్డారు. అసెంబ్లీ వేదికగా అబద్ధాలతో లక్ష ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇవ్వనందుకు.. ఎంసెట్ పేపర్, పదోతరగతి పేపర్ లీక్, టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్‌లను ఆపనందుకు.. గ్రూప్–1, గ్రూప్–2 పరీక్షల నిర్వహణను మరిచిపోయినందుకు.. పోలీసుల రిక్రూట్‌మెంట్ జరపనందుకు.. 9 ఏళ్లుగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వనందుకు.. నిరుద్యోగ భృతి ఇవ్వనందుకు.. తెలంగాణ యువత బీఆర్‌ఎస్ సర్కారును బహిష్కరించేందుకు సిద్ధంగా ఉందని కిషన్‌రెడ్డి హెచ్చరించారు. దళితబంధు పేరుతో పార్టీ కార్యకర్తలకు దోచి పెడుతున్నందుకు.. ఎస్సీ వర్గీకరణను అటకెక్కించినందుకు.. దళితులు బీఆర్‌ఎస్‌ను బహిష్కరిస్తారని స్పష్టం చేశారు. రైతు రుణమాఫీ చేయనందుకు, ఉచితంగా ఇస్తామన్న యూరియా ఇవ్వనందుకు, ధరణి పేరుతో ఇబ్బందులు పెడుతున్నందుకు కల్వకుంట్ల కుటుంబాన్ని, ఆ పార్టీని బహిష్కరించేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని కిషన్‌రెడ్డి చెప్పారు.



హకీంపేట విమానాశ్రయంలో ప్రధాని మోదీకి స్వాగతం పలుకుతున్న సీఎస్ శాంతికుమారి, డీజీపీ అంజనీకుమార్ తదితరులు

స్వాగతానికి అధికారులు మాత్రమే!

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ ప్రత్యేక విమానంలో హకీంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. ప్రొటోకాల్ ప్రకారం ప్రధానికి.. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి, మంత్రులు స్వాగతం పలకాల్సి ఉంటుంది. కానీ ప్రధాని పర్యటనను బహిష్కరిస్తున్నట్టు మంత్రి కేటీఆర్ ప్రకటించడంతో అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నేతలెవరూ వెళ్లలేదు. ప్రభుత్వ సీఎస్ శాంతికుమారి, డీజీపీ అంజనీకుమార్ ఇతర అధికారులు హకీంపేట వెళ్లి స్వాగతం పలికారు. తిరిగి వెళ్లే సమయంలోనూ అధికారులే వీడ్కోలు పలికారు.

ప్రధాని సభకు దూరంగా వివేక్ వెంకటస్వామి!
హనుమకొండ: ప్రధాని మోదీ సభకు బీజేపీ చేరికల కమిటీ సభ్యుడు, మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి హాజరుకాలేదు. ఆయన కొన్ని రోజులుగా బీజేపీ కార్యక్రమాలకు దూరంగా ఉంటుండటంతో.. పార్టీ మారుతారనే ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సభకు ఆయన రాకపోవడం బీజేపీ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

ఇదం జగత్



దేశ అభివృద్ధిలో తెలంగాణ కీలకం

- తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నుంచి పెద్దఎత్తున సహకారం
- తెలంగాణలో హైవేల నిర్మాణంతో వ్యవసాయం, పరిశ్రమలు, పర్యాటకానికి ప్రయోజనం
- మేకిన్ ఇండియాలో భాగంగానే కాజీపేట వ్యాగన్ ఫ్యాక్టరీ
- ఇది యువ భారత్‌కు గోల్డెన్ పీరియడ్ అన్న ప్రధాని

వరంగల్ నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి:

ప్రపంచంలో ఐదో పెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదగడంలో తెలంగాణ పాత్ర ఉందని.. తెలంగాణ కొత్త రాష్ట్రమే అయినా దేశ చరిత్రలో దీని పాత్ర చాలా కీలకమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. తెలుగు ప్రజల సామర్థ్యంతో దేశ సామర్థ్యం పెరిగిందని చెప్పారు. గత తొమ్మిదేళ్లలో తెలంగాణ అభివృద్ధికి, రవాణా సదుపాయాలు పెంచడానికి కేంద్రం పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందించిందన్నారు. మేకిన్ ఇండియాలో భాగంగా కాజీపేటలో వ్యాగన్ తయారీ ఫ్యాక్టరీని.. సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్‌ను అనుసరిస్తూ హైవేలు, ఇతర అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు. శనివారం వరంగల్ పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ.. రూ.6,109 కోట్ల విలువైన మౌలిక వసతుల ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో రూ.5,500 కోట్లకుపైగా ఖర్చయ్యే జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులు.. కాజీపేటలో తలపెట్టిన రైల్వే వ్యాగన్ తయారీ ఫ్యాక్టరీ ఉన్నాయి. ఈ సందర్భంగా విడిగా ఏర్పాటు చేసిన అధికారిక కార్యక్రమంలో మోదీ మాట్లాడారు. ప్రసంగం వివరాలు ఆయన మాటల్లోనే..

''పెట్టుబడులకు, ఎదుగుదల అవకాశాలకు భారతదేశం పెట్టింది పేరుగా మారింది. 21వ శతాబ్దపు మూడో దశాబ్దం స్వర్ణ సమయంగా మారింది. ప్రస్తుత కాలం యువ భారత్‌కు గోల్డెన్ పీరియడ్. ప్రతి సెకన్‌ను సద్వినియోగం చేసుకోవాలి. వేగంగా సాగుతున్న అభివృద్ధిలో దేశంలోని ఏ ప్రాంతాన్నీ వదలకుండా ముందుకు తీసుకెళ్తాం. సరి కొత్త లక్ష్యాల సాధన కోసం కొత్త మార్గాలు కనుక్కోవాలి. అప్పుడే దేశ అభివృద్ధి వేగం పుంజుకుంటుంది. ఇప్పుడున్న మౌలిక వసతు లతో ఇది అసాధ్యం కాబట్టే.. కొత్త మౌలిక సదుపాయాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంది. అందుకే ఎక్స్‌ప్రెస్ హైవే లు, పారిశ్రామిక కారిడార్లు, ఆర్థిక కారిడార్లను, జాతీయ రహదారుల విస్తరణను చేపట్టి.. రవాణా వ్యవస్థను పటిష్టం చేస్తున్నాం.

ఆర్థిక కార్యకలాపాల కేంద్రంగా తెలంగాణ
తెలంగాణలో జాతీయ రహదారుల నెట్‌వర్క్ గతంలో 2,500 కిలోమీటర్లే ఉండగా.. ఇప్పుడు 5 వేల కిలోమీటర్లకుపైగా పెరిగింది. మరో 2,500 కిలోమీటర్ల జాతీయ రహదారులు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయి. భారత్ మాల ప్రాజెక్టులో భాగంగా డజన్ల కొద్దీ కారిడార్లు నిర్మాణంలో ఉన్నాయి. వాటిలో కొన్ని తెలంగాణ మీదుగా వెళుతున్నాయి. హైదరాబాద్ – ఇండోర్ ఆర్థిక కారిడార్, చెన్నై – సూరత్ ఆర్థిక కారిడార్, హైదరాబాద్ – పనాజీ ఆర్థిక కారిడార్, హైదరాబాద్ – విశాఖపట్నం ఇంటర్ కారిడార్ ఆ కోవలోనివే. ఒక విధంగా తెలంగాణ చుట్టు పక్కల ఉన్న అనేక ఆర్థిక ప్రాంతాలకు, ఆర్థిక కార్యకలాపాలకు కేంద్ర స్థానంగా తయారవుతోంది.

ఈ హైవేలతో ఎంతో ప్రయోజనం
ఇప్పుడు శంకుస్థాపన చేసిన నాగ్‌పూర్ – విజయవాడ కారిడార్‌లోని మంచిర్యాల–వరంగల్ సెక్షన్ నిర్మాణంతో.. తెలంగాణకు అటు మహారాష్ట్రతో, ఇటు ఏపీతో మెరుగైన అనుసంధానాన్ని కలిగిస్తుంది. మంచిర్యాల–వరంగల్ మధ్య దూరం తగ్గి ట్రాఫిక్ కష్టాలకు చెక్ పడుతుంది. కరీంనగర్–వరంగల్ సెక్షన్‌ను నాలుగు లేన్ల రహదారిగా మార్చటం వలన హైదరాబాద్ – వరంగల్ పారిశ్రామిక కారిడార్, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, వరంగల్ ఎస్‌ఈజెడ్ వంటివి ఎక్కువగా లబ్ధి పొందుతాయి. వ్యవసాయం, పరిశ్రమలతోపాటు కరీంనగర్ జిల్లాలోని గ్రానైట్ పరిశ్రమకూ ప్రయోజనం ఉంటుంది. యువతకు ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. కనెక్టివిటీ పెరగడం వల్ల పర్యాటక రంగం కూడా లబ్ధి పొందుతుంది.



భద్రకాళి ఆలయంలో మోదీ పూజలు

వరంగల్ పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ.. మామునూరు ఎయిర్‌పోర్టు నుంచి నేరుగా భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని చేరుకున్నారు. అర్చకులు, అధికారులు ప్రధానికి మేళతాళాలతో పూర్ణ కుంభ స్వాగతం పలికారు. మోదీ గోశాలలో ఆవులకు గ్రాసం తినిపించి, ధ్వజస్తంభం వద్ద జ్యోతి వెలిగించారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రధానార్చకులు భద్రకాళి శేషు.. అమ్మవారి శేషవస్త్రంతో మోదీని సత్కరించారు. ఈ సందర్భంగా అమ్మవారి దర్శనం చాలా బాగా అనిపించిందని ప్రధాని పేర్కొన్నారు.

మేకిన్ ఇండియా.. ఓ ఉద్యమం..

మేకిన్ ఇండియా ఒక ఉద్యమం. పీఎల్‌ఐ పథకంతో దేశంలో తయారీ రంగానికి ఎంతో ప్రోత్సాహం లభించింది. యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. తెలంగాణలోనూ ఈ పథకం కింద 50కిపైగా పెద్ద సంస్థలు లబ్ధిపొందుతున్నాయి. దేశం ఈ ఏడాది రక్షణ రంగ ఉత్పత్తుల ఎగుమతిలో రికార్డు సృష్టించింది. తొమ్మిదేళ్ల కింద రూ.1,000 కోట్లుగా ఉన్న రక్షణ రంగ ఉత్పత్తుల ఎగుమతులు ఇప్పుడు రూ.16 వేల కోట్లు దాటాయి. హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) ఇలా ఎగుమతులు చేసిన సంస్థల్లో ఉంది. తయారీ రంగంలో భారత రైల్వే కూడా సరికొత్త రికార్డులు నెలకొల్పుతోంది. మేడిన్ ఇండియా వందే భారత్ రైళ్లు పట్టాలెక్కాయి. కాజీపేటలో ఈరోజు శంకుస్థాపన చేసిన రైల్వే తయారీ యూనిట్ మేకిన్ ఇండియాకు కొత్త జీవం పోస్తుంది. దీనితో ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు వస్తాయి. ఈ ప్రాంతంలోని ప్రతి కుటుంబమూ ఏదో ఒక విధంగా లబ్ధి పొందుతుంది. అభివృద్ధి మంత్రంలో తెలంగాణ ప్రజలు భాగస్వాములు కావాలి..'' అని ప్రధాని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై, కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, జి.కిషన్‌రెడ్డి, ఎంపీ బండి సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ గడీలు బద్దలు కొడతాం

- తెలంగాణలో కాషాయ రాజ్యం స్థాపిస్తాం
- పార్టీ నాకు ఎన్నో అవకాశాలిచ్చింది.. రుణపడి ఉంటా
- ప్రపంచమే బాస్‌గా గుర్తించిన నేత ప్రధాని మోదీ
- ప్రధాని సభలో బండి సంజయ్ భావోద్వేగ ప్రసంగం



సంజయ్‌ను ఆప్యాయంగా పలకరిస్తున్న మోదీ

సాక్షి ప్రతినిధి, వరంగల్: తెలంగాణలో కాషాయ రాజ్యం స్థాపించి, కేసీఆర్ గడీలు బద్దలు కొడతామని బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. సీఎం కేసీఆర్, ఆయన కుటుంబ పాలనపై విసిగి వేసారిన రాష్ట్ర ప్రజలు ఆయన పాలనకు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని పేర్కొన్నారు. శనివారం హనుమకొండ ఆర్ట్స్‌అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ప్రధాని మోదీ సభలో పాల్గొన్న బండి సంజయ్.. భావోద్వేగ ప్రసంగం చేశారు. సాధారణ కార్యకర్తగా ఉన్న తనను పార్టీ, కార్పొరేటర్ స్థాయి నుంచి ఎంపీగా చేసిందని, అంతేకాక రాష్ట్ర అధ్యక్షుడిగా అవకాశమిచ్చిందని.. బీజేపీకి రుణపడి ఉంటానని అన్నారు. 'శిరస్సు వంచి దండాలు పెడుతున్నా.. బీజేపీ జెండాను మోసిన భుజం అన్నా, 140 కోట్ల మంది ప్రజలకు భరోసా ఇచ్చే మహానుభావుడు మోదీ భుజం తడితే ఎట్లా ఉంటదో ఈ నా భుజాన్ని అడిగితే చెబుతుంది' అంటూ భావోద్వేగానికి గురయ్యారు. 'ఒక్కసారి ప్రధాని మోదీ తన నోటినుంచి సంజయ్.. అని ఎప్పుడంటారా? అని ఎదురు చూసిన' అని అన్నారు. ప్రపంచమే బాస్‌గా గుర్తించిన నేత ప్రధాని మోదీ అని కొనియాడారు. 'నన్ను ఎంపీగా గెలిపించిన కరీంనగర్ ప్రజలకు దండాలు.. మా జాతీయ నాయకత్వం నన్ను రాష్ట్ర అధ్యక్షుడినిగా చేసింది. మోదీగారు నా భుజం తట్టి బండి.. అంటూ ఆప్యాయంగా పలకరించారు. ఇది నా పూర్వజన్మ సుకృతం. ఈ జన్మకు ఇది చాలు. రాబోయే రోజుల్లో కిషన్‌రెడ్డి నాయకత్వంలో కేసీఆర్ సర్కార్ గడీలను బద్దలు కొడతాం. తెలంగాణలో మోదీ రాజ్యం... కాషాయ రాజ్యం స్థాపించేందుకు నిరంతరం కృషి చేస్తాం' అని పేర్కొన్నారు. మోదీ ఏ ముఖం పెట్టుకుని తెలంగాణకు వస్తున్నారంటూ బీఆర్‌ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలపై ఆయన దీటుగా స్పందించారు. 'రూ.6,100 కోట్ల నిధులను తెలంగాణకు తెచ్చేందుకు మోదీ వచ్చారు. వరంగల్‌కు రైల్వే వ్యాగన్ ఫ్యాక్టరీ తేవడానికి వచ్చారు. టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు వచ్చారు' అంటూ ఎదురుదాడి చేశారు. మరి సీఎం కేసీఆర్ ఇక్కడికి ఎందుకు రాలేదో సమాధానం చెప్పాలని బండి సంజయ్ నిలదీశారు. మోదీ వద్దకు రావడానికి కేసీఆర్‌కు ముఖం చెల్లడం లేదని, ఆయనను చూస్తేనే కేసీఆర్‌కు జ్వరం, కోవిడ్‌లు వస్తాయని ఎద్దేవా చేశారు. మీరు జై మోదీ.. అనే నినాదాలు చేస్తే కేసీఆర్ చెవుల నుంచి రక్తం కారాలంటూ సభికులను ఉత్సాహపరిచారు.

పోరాడండి.. తోడుగా ఉంటాం..
ఈటలకు మోదీ భరోసా

సాక్షి ప్రతినిధి, వరంగల్: ప్రధాని మోదీ ప్రసంగం ముగిశాక సభా వేదికపై ఓ వైపు నిలుచున్న రాష్ట్ర బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ భుజంపై చేయి వేసి పలకరించారు. కాసేపటికి వేదిక వెనక్కి వెళ్లాక కూడా ఈటల భుజంపై చేయి వేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ''మేం అన్ని విషయాల్లో మీకు అండగా నిలుస్తాం. ధైర్యంగా పోరాడండి. వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వచ్చేలా కృషి చేయండి. పూర్తి సహకారం అందిస్తాం'' అని ఈటలతో ప్రధాని మోదీ పేర్కొన్నట్టు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సమయంలో పొంగులేటిని కూడా మోదీ పలకరించారు. ఇక సభా వేదిక వెనకాల ఈటల, ఎమ్మెల్యే రఘునందన్‌రావు, మాజీ ఎంపీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలతో కేంద్ర మంత్రి గడ్కరీ కాసేపు మాట్లాడారు.

క్లుప్తంగా...

బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా బండి

ఏపీ మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజుకూ జాతీయ కార్యవర్గంలో అవకాశం

సాక్షి, న్యూఢిల్లీ: కరీంనగర్ ఎంపీ, బీజేపీ తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బండి సంజయ్‌ను జాతీయ కార్యవర్గ సభ్యుడిగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నియమించారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవిలో ఉన్న బండి సంజయ్ స్థానంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని బీజేపీ అధిష్టానం నియమించిన విషయం తెలిసిందే. ఈ నెల 4న ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన భేటీలో సముచిత స్థానం కల్పిస్తామని జేపీ నడ్డా బండి సంజయ్‌కు హామీ ఇచ్చారు. అందులో భాగంగా శనివారం జాతీయ కార్యవర్గ సభ్యులుగా బండి సంజయ్ సహా 10 మంది నాయకులకు అవకాశం కల్పిస్తూ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో బీజేపీ ఏపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు ఉన్నారు.

ప్రధాని ప్రసంగం పాత చింతకాయ పచ్చడి

టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ



సాక్షి, హైదరాబాద్: వరంగల్‌లో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రసంగం పాత చింతకాయ పచ్చడిలా ఉందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ ఎద్దేవా చేశారు. ఆయన శని వారం గాంధీ భవన్ లో విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ అవినీతిపై మాట్లాడిన మోదీ ఏ రోజైనా ప్రశ్నించారా.? చర్యలు తీసుకున్నారా? అని నిలదీశారు. బీఆర్ఎస్, బీజేపీలను తెలంగాణ ప్రజలు బొంద పెట్టాలని కోరారు.

బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే: మల్లు రవి



సాక్షి, హైదరాబాద్: బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటేనని, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారనే బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి బండి సంజయ్‌ను పక్కన పెట్టారని కాంగ్రెస్ మాజీ ఎంపీ మల్లు రవి ఆరోపించారు. రాష్ట్రానికి వచ్చిన ప్రధాని మోదీని నిలదీసే అవకాశాన్ని బీఆర్ఎస్ కోల్పోయిందని, ప్రజలు ఆ పార్టీని బహిష్కరిస్తారని శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కేసీఆర్ రూ.లక్షల కోట్లు తింటున్నారని విమర్శిస్తూనే వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు.


ఓట్ల కోసమే వ్యాగన్ వర్క్‌షాపు: తమ్మినేని



సాక్షి, హైదరాబాద్: తొమ్మిదేళ్ల తర్వాత వరంగల్‌లో వ్యాగన్ వర్క్‌షాపునకు శంకుస్థాపన చేయడం తెలంగాణ ప్రజలను మోసగించడమేనని, మోదీ పర్యటన రానున్న ఎన్నికలలో ఓట్ల కోసమే తప్ప రాష్ట్రానికి ఉపయోగం లేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. మోదీ పర్యటన సందర్భంగా విభజనచట్టం హామీల గురించి ప్రస్తావిస్తారని రాష్ట్ర ప్రజలు ఆశించారని శనివారం ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వరంగల్‌కు రైల్వే కోచ్ ఫ్యాక్టరీని కేటాయించినప్పటికీ ఆ ఫ్యాక్టరీని గుజరాత్‌కు తరలించుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

పునర్విభజన చట్టంలోని హామీల ప్రస్తావనేదీ?

కూనంనేని సాంబశివరావు



సాక్షి, హైదరాబాద్: పునర్విభజన చట్టంలోని హామీలను వరంగల్ సభలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రస్తావించకపోవడం తెలంగాణ ప్రజలను వంచించడమే అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. రాష్ట్రానికి కేంద్రం అమలు చేయాల్సిన హామీలను విస్మరించి, రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలకే ప్రధాని పరిమితమయ్యారని శనివారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక హామీలను తొమ్మిదేళ్ల నుంచి అమలు చేయని, ప్రధాని ఎన్నికలు దగ్గర పడుతుండటంతో హడావుడిగా శంకుస్థాపనలు చేశారని ఎద్దేవా చేశారు. హామీ ఇచ్చిన కోచ్ ఫ్యాక్టరీ బదులు వ్యాగన్ రిపేరు యూనిట్‌కు శంకుస్థాపన చేయడం ప్రజలను మోసం చేయడమే అవుతుందని విమర్శించారు.

నాపై హత్యాయత్నం చేసిన వారిని క్షమిస్తున్నా

ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ


చాంద్రాయణగుట్ట: తనపై దాడి చేసిన వారిని క్షమిస్తున్నానని చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ అన్నారు. సాలారే మిల్లత్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన ఒవైసీ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీని శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. 13 ఏళ్ల క్రితం తనపై జరిగిన హత్యాయత్నం ఘటనలో ప్రాణాలకు తెగించి తనను కాపాడిన మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల, మజ్లిస్ నాయకులు అహ్మద్ సాది, మన్సూర్ అవల్గీ, మహమూద్ అవల్గీలకు రుణపడి ఉంటానన్నారు.

మహానేత వైఎస్సార్‌కు ఘనంగా స్మృత్యంజలి

ఇడుపులపాయలో ఏపీ సీఎం వైఎస్ జగన్ ప్రత్యేక ప్రార్థనలు

కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నివాళి

సాక్షి ప్రతినిధి, కడప: దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి సందర్భంగా శనివారం ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా స్మృత్యంజలి ఘటించారు. ప్రత్యేకంగా అలంకరించిన సమాధిపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించారు. అక్కడే ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనుబంధాన్ని తలచుకున్నారు. ఈ సందర్భంగా దివంగత మహానేత సతీమణి వైఎస్ విజయమ్మ ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. సీఎం వైఎస్ జగన్ కుటుంబ సభ్యులందరితో పాస్టర్ నరేష్‌బాబు ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. మూడు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా శనివారం ఇడుపులపాయ చేరుకున్న సీఎం వైఎస్ జగన్.. సతీమణి వైఎస్ భారతి, తల్లి వైఎస్ విజయమ్మ, దివంగత వైఎస్ జార్జిరెడ్డి సతీమణి వైఎస్ భారతమ్మ, వైవీ స్వర్ణమ్మ, వైఎస్సార్ సోదరుడు వైఎస్ సుధీకర్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి, డాక్టర్ ఈసీ సుగుణమ్మ, డాక్టర్ ఈసీ దినేశ్‌రెడ్డిలతో కలిసి వైఎస్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. మరోవైపు ఏపీ, తెలంగాణ వ్యాప్తంగా మహానేత జయంతి వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు.



వైఎస్సార్ ఘాట్ వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ భారతి, వైఎస్ విజయమ్మ తదితరులు.. (ఇన్‌సెట్‌లో) తనయుడు వైఎస్ జగన్‌ను ఆత్మీయంగా ముద్దాడుతున్న విజయమ్మ

పదవుల వెంట రాజకీయాలు పరుగులు

- మహారాష్ట్ర ఘటనలను ప్రజలు గమనిస్తున్నారు: కేసీఆర్
- మహారాష్ట్రతో తెలంగాణది రోటీ బేటీ అనుబంధం



మహారాష్ట్రకు చెందిన నేతకు కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న సీఎం కేసీఆర్

సాక్షి, హైదరాబాద్: దేశంలో ప్రస్తుత రాజకీయాలు పదవుల వెంట పరుగులు తీస్తున్నాయని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు వ్యాఖ్యానించారు. పదవుల కోసం తమ పార్టీలనే చీలికలు పేలికలు చేసుకుంటూ ఇతర పార్టీల్లోకి దూకుతున్నారని, మహారాష్ట్రలో ఈ దిశగా జరుగుతున్న ఘటనలను దేశ ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. మహారాష్ట్రలోని షోలాపూర్, నాగపూర్ తదితర ప్రాంతాలకు చెందిన వివిధ పార్టీల నేతలు శనివారం సీఎం కేసీఆర్ సమక్షంలో తెలంగాణ భవన్ వేదికగా భారత్ రాష్ట్ర సమితిలో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ తొమ్మిదేళ్లలో తెలంగాణలో సాధించిన అభివృద్ధి దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు.

మనది రోటీ.. బేటీ అనుబంధం

''వేయి కిలోమీటర్ల మేర సరిహద్దును పంచుకుంటున్న తెలంగాణ, మహారాష్ట్ర నడుమ 'రోటీ.. బేటీ' సంబంధం ఉంది. రెండు రాష్ట్రాల ప్రజల నడుమ మొదటి నుంచీ సామాజిక బాంధవ్యం, సాంస్కృతిక సారూప్యత ఉంది. ఎంతో అనుబంధమున్న మహారాష్ట్ర నుంచే బీఆర్ఎస్ పార్టీని విస్తరిస్తున్నాం. గడప ముందు నిలబడిన బీఆర్ఎస్‌ను ఆదరిస్తే తెలంగాణలో జరిగినట్టు మహారాష్ట్రలో ప్రగతి ఎందుకు సాధ్యం కాదో చూద్దాం. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ నినాదంతో బీఆర్ఎస్‌ను మహారాష్ట్ర మీదుగా యూపీ, మధ్యప్రదేశ్ సహా దేశవ్యాప్తంగా విస్తరిస్తాం. సాగునీటి ప్రాజెక్టులు సహా తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని చూసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తాం'' అని కేసీఆర్ అన్నారు.

త్వరలో సోలాపూర్‌లో భారీ బహిరంగ సభ

'మరో మారు సోలాపూర్ పర్యటనకు రావడానికి వారం రోజుల ముందు మంత్రి హరీశ్‌రావును పంపిస్తా. ప్రజల భాగస్వామ్యంతో భారీ ర్యాలీ తీసి 50 ఎకరాల స్థలంలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తాం' అని కేసీఆర్ ప్రకటించారు. తమకు తెలంగాణ కన్నతల్లి అయితే మహారాష్ట్ర పెంచిన తల్లిలాంటిదని బీఆర్ఎస్‌లో చేరిన మహారాష్ట్ర నేతలు అన్నారు. తెలంగాణ నుంచి తమ తాతలు, తండ్రులు వలస వెళ్లి స్థానిక ఆదరణతో ప్రజా ప్రతినిధులుగా కొనసాగుతున్నామన్నారు. కాగా పార్టీలో చేరిన నేతలు కేసీఆర్‌కు స్థానిక గ్రామ దేవత ప్రతిమను అందజేశారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో షోలాపూర్ కార్పొరేటర్లు నగేశ్ వల్యాల్, జుగన్‌బాయ్ అంబేవాలే, సంతోష్ భోంస్లే, మాజీ కార్పొరేటర్ రాజేశ్వరి చవాన్‌తో పాటు సోలాపూర్, నాగపూర్‌కు చెందిన పలువురు నేతలు ఉన్నారు. చేరికల కార్యక్రమాన్ని మంత్రి హరీశ్‌రావు సమన్వయం చేయగా, ఎమ్మెల్యేలు బాల్క సుమన్, ఎ జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీలు తక్కెల్లపల్లి రవీందర్ రావు, మధుసూదనాచారి, మాజీ మంత్రి ఎస్ వేణుగోపాలాచారి, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ల చైర్మన్లు రవీందర్ సింగ్, సోమా భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణకు 'ఎన్‌హెచ్' మణిహారం!

- రూ.1.10 లక్షల కోట్లతో రాష్ట్రంలో ప్రాజెక్టులు
- కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ప్రధాని మోదీ. చిత్రంలో గవర్నర్ తమిళిసై, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

సాక్షి ప్రతినిధి, వరంగల్: జాతీయ రహదారుల మణిహారంగా తెలంగాణ మారుతోందని కేంద్ర ఉపరితల రవాణా, రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తోందని, గతిశక్తి పథకంలో భాగంగా రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో రహదారుల నిర్మాణానికి కేంద్రం పెద్దపీట వేయాలని నిర్ణయం తీసుకుందని, ఇప్పటివరకు రూ.లక్షా పదివేల కోట్లతో ప్రాజెక్టులు చేపట్టినట్లు తెలిపారు. వరంగల్-ఖమ్మం జిల్లాల పరిధిలో నాలుగు లైన్ల రహదారుల నిర్మాణానికి రూ.2,235 కోట్ల నిధులు కేటాయించామన్నారు. వరంగల్ -ఖమ్మం (ఎన్‌హెచ్-163) రహదారిపై వరంగల్ జిల్లా వెంకటాపూర్ గ్రామం నుంచి మహబూబాబాద్ జిల్లాలోని తాళ్లసేనకేశ గ్రామం వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి రూ. 1,111.76 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఈ రహదారికి కొనసాగింపుగా తాళ్లసేనకేశ గ్రామం నుంచి ఖమ్మం జిల్లాలోని వెంకటాయపాలెం వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి మరో రూ.1,123.32 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈరెండు రహదారులను కలిపి 70 కిలోమీటర్ల రహదారిని 'హైబ్రిడ్ అన్యుటీ మోడ్'లో నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. మంచిర్యాల-వరంగల్-విజయవాడ, కరీంనగర్-వరంగల్‌తో పాటు హైదరాబాద్, నాగపూర్, విజయవాడ, విశాఖపట్నంను కలిపేలా పలు జాతీయ రహదారులు నిర్మిస్తున్నట్లు తెలిపారు.

ఆరునూరైనా బీజేపీ గెలుస్తుంది: ఈటల

'సీఎం కేసీఆర్‌ను గద్దె దింపాలని ప్రజలంతా కోరుకుంటున్నారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో ఆరునూరైనా బీజేపీ గెలుస్తుంది' అని ఆ పార్టీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ జోస్యం చెప్పారు. హామీలు ఇచ్చి ప్రజల కళ్లలో మట్టికొట్టిన సీఎం కేసీఆర్ ఓటమే లక్ష్యంగా.. బీజేపీ శ్రేణులు కంకణబద్ధులుగా పని చేస్తారన్నారు. కొన్ని మీడియా సంస్థలు బీఆర్ఎస్, బీజేపీ ఒకటేనని విష ప్రచారం చేస్తున్నాయని, కాంగ్రెస్,బీఆర్ఎస్ ఒక్కటై బీజేపీపై ఇలాంటి కుట్రలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. వరంగల్‌లో రైల్వే వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌కు శ్రీకారం చుట్టడం ఉత్తర తెలంగాణ జిల్లాలకు శుభ సూచకమని ఈటల పేర్కొన్నారు.

మోదీ పిట్ట బెదిరింపులకు భయపడం

ప్రధాని తీరు ఆత్మవంచన, పరనింద అన్నట్టుగా ఉంది: మంత్రి కేటీఆర్

- కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీల దర్యాప్తు అనగానే కలవరపడం
- మోదీ రాష్ట్రానికి వచ్చి ప్రతిసారీ అవాకులు, చవాకులు పేలడం పరిపాటైంది
- కేంద్ర ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ.. రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీపై మాట్లాడతారా? అని ఫైర్
- తమది తెలంగాణ ప్రజల కుటుంబ పార్టీ అని వ్యాఖ్య



సాక్షి, హైదరాబాద్: ప్రధాని మోదీ మరోసారి తెలంగాణ ప్రజలను మోసగించారని.. ఎన్నోఏళ్ల కల అయిన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీకి ఎగనామం పెట్టి, చిన్న వ్యాగన్ రిపేర్ షాప్‌కు శంకుస్థాపన చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కె.తారక రామారావు ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపై కేంద్ర ఏజెన్సీలు దృష్టిపెట్టాయంటూ మోదీ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలకు తాము భయపడే ప్రసక్తే లేదని, ఇలాంటి ఉడత ఊపులు, పిట్ట బెదిరింపులకు కలవరపడే ప్రభుత్వం, నాయకత్వం తమది కాదని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. వివరాలు ఆయన మాటల్లోనే..

''తెలంగాణ ప్రజలు 45ఏళ్లుగా ఎదురు చూస్తున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని మోదీ ఎగనామం పెట్టారు. రూ.20వేల కోట్ల విలువైన ఫ్యాక్టరీని తన సొంత రాష్ట్రం గుజరాత్‌కు మోసపూరితంగా తరలించుకుపోయారు. సబ్‌కా సాత్ – సబ్‌కా వికాస్ అనే నినాదం గుజరాత్‌కా సాత్, గుజరాత్‌కా వికాస్‌గా మారిపోయింది. తెలంగాణ గత తొమ్మిదేళ్లలో కోరిన దేన్నీ కేంద్రం మంజూరు చేయలేదు. బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు, సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పునః ప్రారంభంతోపాటు జాతీయ రహదారి ప్రాజెక్టులు, నూతన రైల్వే లైన్లు, ఉన్న రైల్వే లైన్ల బలోపేతం వంటి అన్ని రకాల డిమాండ్లను పక్కన పెట్టారు.

మోదీవన్నీ అసత్యాలే..

ప్రధాని పర్యటన మొత్తం ఆత్మవంచన, పరనింద అన్న తీరుగా కొనసాగింది. ప్రధాని రాష్ట్రానికి వచ్చిన ప్రతిసారీ తెలంగాణ ప్రభుత్వంపై అవాకులు చవాకులు పేలడం, అసత్యాలు మాట్లాడడం పరిపాటైంది. దేశంలో ఎన్నడూ లేనంత నిరుద్యోగాన్ని పెంచిన ప్రధాని మోదీని ఉద్యోగాలపై ప్రశ్నిస్తే.. పకోడీలు వేసుకోవడం కూడా ఉద్యోగమే అంటూ అవహేళన చేశారు. కేంద్రంలో ఖాళీగా ఉన్న సుమారు 16 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను నింపకుండా, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్న ప్రధాని.. తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై మాట్లాడటం గురవింద గింజ సామెత కన్నా హీనంగా ఉంది.

అన్ని వర్గాలకూ అన్యాయమే..

రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో ఖాళీల భర్తీ కోసం తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన చట్టాన్ని గతంలో బీజేపీ నేత, ప్రస్తుత గవర్నర్ తమిళిసై తొక్కిపెట్టిన విషయంపై ప్రధాని స్పందించకుండా ఖాళీల గురించి మాట్లాడారు. సెంట్రల్ యూనివర్సిటీల ఖాళీలు ప్రధానికి కనిపించలేదా? తెలంగాణ ప్రభుత్వ బడుల వ్యవస్థ గురించి అసత్యాలు మాట్లాడారు. వ్యవసాయ నల్ల చట్టాలు తీసుకొచ్చి 700 మంది రైతుల మరణాలకు కారణమైన ప్రధాని ఈరోజు వ్యవసాయ రంగం గురించి మాట్లాడడం దుర్మార్గం. ఆదివాసీలు, గిరిజనుల సంక్షేమం గురించి ప్రస్తావించిన ప్రధానికి.. పార్లమెంట్ సాక్షిగా తెలంగాణకు ఇవ్వాల్సిన గిరిజన విశ్వవిద్యాలయాన్ని తొక్కిపెట్టిన విషయం తెలియదా?

కుటుంబపాలన అంటే నవ్వుతారు

ప్రధాని మోదీ కుటుంబ పాలన గురించి మాట్లాడటం దారుణం. అనేక రాష్ట్రాల్లో బీజేపీ నాయకుల నుంచి తన కేబినెట్లో మంత్రుల వరకు వారసత్వ రాజకీయాల నుంచి వచ్చిన వారేనన్న విషయాన్ని ప్రధాని గుర్తుంచుకుంటే మంచిది. తెలంగాణ రాష్ట్రాన్ని ఒక కుటుంబంగా, తెలంగాణ ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి వారి సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతున్న తెలంగాణ కుటుంబ పార్టీ మాది..'' అని కేటీఆర్ పేర్కొన్నారు.

నేడు 11 రాష్ట్రాల బీజేపీ అధ్యక్షుల సమావేశం

- ఆయా రాష్ట్రాల్లో పార్టీ బలోపేతానికి చర్యలపై చర్చలు
- సమావేశానికి పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా



సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో ఆదివారం జరగనున్న 11 రాష్ట్రాల బీజేపీ అధ్యక్షులు, సంస్థాగత ప్రధానకార్యదర్శుల సమావేశానికి పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, జాతీయ సంస్థాగత ప్రధానకార్యదర్శి బీఎల్ సంతోష్ హాజరు కానున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, గోవా, లక్షద్వీప్, అండమాన్ నికోబార్, మహరాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని రాజకీయ పరిస్థితులు ఎలా ఉన్నాయి? అక్కడ పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సిన రాష్ట్రాలపై ప్రత్యేక దృష్టితో పాటు, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఆయా రాష్ట్రాల నుంచి గతంలో కంటే అధికంగా లోక్‌సభ సీట్లను గెలుచుకోవడంపై అనుసరించాల్సిన వ్యూహాలపైనా ప్రణాళికలు రచించనున్నారు. ఈ భేటీకి బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శులు తరుణ్‌ఛుగ్, సునీల్ బన్సల్, సంస్థాగత సహ ప్రధానకార్యదర్శి శివప్రకాశ్, తెలంగాణ ఎన్నికల ఇన్‌చార్జ్ ప్రకాశ్ జవదేకర్, రాష్ట్రపార్టీ సంస్థాగత సహ ఇన్‌చార్జ్ అర్వింద్ మీనన్ హాజరవుతారు.

జాతీయ కార్యవర్గసభ్యులతో జేపీ నడ్డా భేటీ!

ఇదిలా ఉంటే ఆదివారం సాయంత్రం నోవాటెల్ హోటల్‌లో తెలంగాణకు చెందిన జాతీయ కార్యవర్గ సభ్యులతో జేపీనడ్డా సమావేశం కానున్నట్టు తెలుస్తోంది. ఈ సందర్భంగా పార్టీలో ముఖ్యనేతలు నిర్వహించాల్సిన పాత్ర, ఎన్నికల సందర్భంగా చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చిస్తారని సమాచారం. సోమవారంపార్టీ పదాధికారులు, ముఖ్యనేతలతో ప్రకాశ్ జవదేకర్, సంస్థాగత ఇన్‌చార్జ్ సునీల్ బన్సల్ సమావేశం కానున్నట్లు తెలిసింది.

లడ్డూ లాక్కెళ్లి... పిప్పర్‌మెంట్ ఇచ్చారు

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వరంగల్ పర్యటన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్‌పై చేసిన విమర్శల మీద బీఆర్ఎస్ మంత్రులు, పార్టీ నేతలు తీవ్రంగా స్పందించారు. మోదీ విమర్శలను తిప్పికొట్టారు. రాష్ట్రంలో అభివృద్ధిని, సీఎం కేసీఆర్‌కు వస్తున్న ఆదరణను చూసి కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఓర్వలేకపోతోందని మండిపడ్డారు. నేతల విమర్శలు వారి మాటల్లోనే..

ప్రధాని మోదీపై మంత్రులు, బీఆర్ఎస్ నేతల ధ్వజం



పోడు భూముల పట్టాలను పంపిణీ చేస్తున్న మంత్రి హరీశ్‌రావు

సాక్షిప్రతినిధి, సంగారెడ్డి/సాక్షి, హైదరాబాద్/సూర్యాపేట/మిర్యాలగూడ: ప్రధాని మోదీ తెలంగాణకు రావాల్సిన కోచ్ ఫ్యాక్టరీని గుజరాత్‌కు తరలించి, రాష్ట్రానికి వ్యాగన్ యూనిట్ ఇచ్చారు. ఇది లడ్డూను గుజరాత్‌కు లాక్కెళ్లి, పిప్పర్‌మెంట్ తెలంగాణ చేతిలో పెట్టినట్టు ఉంది. మోదీ రాష్ట్రానికి వచ్చినప్పుడల్లా తెలంగాణ సర్కారుపై బురద చల్లుతూ, బద్నాం చేయడం పరిపాటిగా మారింది. మహాభారతంలో కౌరవులపై పాండవులు గెలిచినట్టే, ఈడీ, సీబీఐ, ఐటీ వంటి కౌరవులపై తెలంగాణ ప్రభుత్వమే విజయం సాధిస్తుంది. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంటే కేంద్రంలోని బీజేపీ కళ్లల్లో నిప్పులు పోసుకుంటోంది. సీఎం కేసీఆర్ లేవనెత్తిన కిసాన్ ఎజెండాతో కాంగ్రెస్, బీజేపీలకు పరేషాన్ పట్టుకుంది. తెలంగాణలో అభివృద్ధి జరగకపోతే కేంద్రం రాష్ట్రానికి అవార్డులు ఎలా ఇస్తోంది.

ఢిల్లీలో అవార్డులు ఇచ్చి.. గల్లీలో విమర్శలు చేస్తున్నారు. కేసీఆర్ అమలు చేస్తున్న రైతుబంధు, మిషన్‌కాకతీయ, మిషన్‌భగీరథ వంటి పథకాలను కేంద్రం కాపీ కొట్టింది. కేసీఆర్, అధికారుల పనితనంతోనే తెలంగాణకు పెట్టుబడులు వస్తున్నాయి. తెలంగాణకు చెందిన ఏడు మండలాలను ఏపీలో కలిపి, కేంద్రంలోని బీజేపీ సర్కారు రాష్ట్రానికి అన్యాయం చేసింది. లోయర్ సీలేరు ప్రాజెక్టు రాష్ట్రానికి లేకుండా చేశారు. రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన రూ.లక్ష కోట్లు ఇవ్వకుండా మోదీ, తెలంగాణపై కపట ప్రేమను ప్రదర్శిస్తున్నారు. నీతి ఆయోగ్ చెప్పినా నిధులు ఇవ్వడం లేదు. రాష్ట్రానికి వెంటనే బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, గిరిజన వర్సిటీని మంజూరు చేయాలి.

– మెదక్ జిల్లా నర్సాపూర్‌లో పోడుపట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆర్థిక మంత్రి హరీశ్‌రావు

ప్రధాని దిగజారి మాట్లాడటం విచారకరం

విభజన హామీలను అమలు చేయకుండా సీఎం కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులపై నిందలు, అసత్య ప్రచారాలు చేయడం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి తగదు. మోదీ దిగజారి మాట్లాడటం విచారకరం. విభజన చట్టంలో పొందుపరిచిన విధంగా తెలంగాణకు రైల్వేకోచ్ ఫ్యాక్టరీ ఇవ్వకుండా ఏ ముఖం పెట్టుకొని వరంగల్‌కు వచ్చారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయహోదా ప్రకటించకుండా ప్రజలను మోసం చేసిన ఘనత బీజేపీది.

– శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

దేశాన్ని తాకట్టు పెట్టిన ఘనుడు మోదీ

ప్రధాని హోదాలో ఉన్న మోదీ తన స్థాయిని తగ్గించుకొని అబద్ధాలు చెప్పారు. మరోసారి తెలంగాణ మీద, సీఎం కేసీఆర్ మీద మోదీ తన అక్కసు వెళ్లగక్కారు. అవినీతిలో బీజేపీ, కాంగ్రెస్‌ని మించిపోయింది. తమ బండారం ఎక్కడ బయటపడుతుందోననే భయంతోనే కేసీఆర్ కుటుంబంపై మోదీ అవాకులు, చవాకులు పేలుతున్నారు. కొద్ది మంది కోసం దేశాన్ని తాకట్టు పెట్టిన ఘనుడు ప్రధాని మోదీ. – మంత్రి జగదీశ్‌రెడ్డి

తెలంగాణపై విషం కక్కారు..

వరంగల్ పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణపై విషం కక్కారు. రాష్ట్రంలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పెట్టకుండా, చిన్న రిపేర్ కంపెనీతో సరిపెట్టారు. 80 కోట్ల మంది బీసీలు ఉన్న భారతదేశంలో వారికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేదు. అవినీతి జరిగే తెలంగాణలో అద్భుత ప్రగతి ఎలా సాధ్యమైంది. – మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్

స్థాయిని మరచిన ప్రధాని..

దేశానికి ప్రధాని అనే విషయాన్ని మరచి నరేంద్ర మోదీ.. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్‌పై ఆరోపణలు చేశారు. సీఎం కేసీఆర్‌ను తిట్టడానికే ప్రధాని వరంగల్ వచ్చినట్టు ఉంది. ప్రజల సమస్యలు, డిమాండ్లపై ఓ గ్రామ సర్పంచికి ఉండే కనీస అవగాహన కూడా ప్రధానికి లేకపోవడం విచారకరం. కేంద్రం రాష్ట్రానికి ఇవ్వాల్సిన మెడికల్ కాలేజీలు, మెట్రో రైల్ కోసం నిధులు ఏమయ్యాయి. – మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

తెలంగాణ అభివృద్ధికి మోదీ ఏం చేశారో చెప్పాలి

తెలంగాణ అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏం చేశారో ముందు చెప్పాలి. మోదీ ప్రసంగం అయోమయం, అందోళనకరంగా ఉంది. దేశంలో బీఆర్ఎస్‌కు వస్తున్న ఆదరణ తట్టుకోలేక, రాష్ట్రంలో ఓడిపోతామన్న భయంతో మోదీ విమర్శలు చేస్తున్నారు. – మంత్రి సత్యవతి రాథోడ్

నియంతలా పాలించాలన్నదే మోదీ లక్ష్యం

నియంతలా పాలించాలన్నదే మోదీ లక్ష్యం. రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న బీజేపీ నేతలను నిలదీయాలి. జాతీయ రాజకీయాల్లో కేసీఆర్‌కు వస్తున్న ఆదరణ చూసి మోదీ ఓర్వలేక పోతున్నా రు.

– ఎంపీ బి.వెంకటేశ్ నేత, చీఫ్ విప్ భానుప్రసాద్

ఎన్నికలకు ముందే ఓటమిని అంగీకరించిన మోదీ

ఎన్నికలకు ముందే మోదీ రాష్ట్రంలో బీజేపీ ఓటమిని అంగీకరించారు. ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో పర్యటనల సందర్భంగా భారీగా నిధులు ఇచ్చి, హామీలు కురిపించే మోదీ.. వరంగల్ సభలో ఒక్క రూపాయి కూడా ప్రకటించ లేదు. ఉద్యోగాల కామన్ రిక్రూట్‌మెంట్ బిల్లును గవర్నర్ చేత తొక్కిపెట్టించి, వర్సిటీలలో ఉద్యోగాలు భర్తీ చేయ డం లేదని మోదీ చెప్పడం విడ్డూరంగా ఉంది.

– రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్

అభివృద్ధి, రాజకీయం కలగలిపి..

- వరంగల్ పర్యటనలో వ్యూహాత్మకంగా ప్రధాని మోదీ తీరు

వరంగల్ నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి: రాష్ట్ర పర్యటనలో ప్రధాని మోదీ అభివృద్ధి, రాజకీయం రెండింటిని కలగలిపి వ్యూహాత్మకంగా వ్యవహరించారు. వివిధ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో అభివృద్ధి మంత్రం పఠించడంతోపాటు విడిగా ఏర్పాటు చేసిన పార్టీ బహిరంగ సభలో పూర్తిగా రాజకీయ ప్రసంగం చేశారు. తొలిసారిగా బీఆర్ఎస్ సర్కార్, సీఎం కేసీఆర్‌లను ఉద్దేశిస్తూ నేరుగా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఇదే సమయంలో కాంగ్రెస్ సహా కుటుంబ పాలనకు ఆలవాలంగా ఉన్న పార్టీలన్నీ అవినీతిమయమే అంటూ విరుచుకుపడ్డారు. సభలో చేసిన విమర్శలు, వ్యాఖ్యలతో మోదీ రాష్ట్రంలో ఒక్కసారిగా రాజకీయ వేడిని పెంచేశారు. పార్టీ నేతలు, కార్యకర్తలకు భరోసా ఇచ్చి, జోష్ నింపేలా మోదీ ప్రసంగం సాగిందని, విజయ సంకల్ప సభ ద్వారా మోదీ ఎన్నికల శంఖం పూరించినట్టు అయిందని బీజేపీ వర్గాలు చెప్తున్నాయి.

మారుమోగిన సభా ప్రాంగణం

ప్రధాని మోదీ సభ ఆద్యంతం తెలంగాణలోని రాజకీయ పరిస్థితులు, బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల తీరును ఎండగడుతూనే.. బీజేపీ చేసిన అభివృద్ధిని వివరిస్తూ వచ్చారు. ఈ క్రమంలో సభా ప్రాంగణం 'మోదీ.. మోదీ..' అంటూ ప్రధాని నామస్మరణతో మారుమోగి పోయింది. బీజేపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పలుమార్లు చప్పట్లు, ఈలలు, కేకలతో సందడి చేశారు. అయితే శనివారం ఉదయం పూటే సభ నిర్వహించడంతో.. అనుకున్న స్థాయిలో జనం రాలేదని నేతల్లో కొంత అసంతృప్తి కనిపించినా, మోదీ ఇచ్చిన సందేశం పార్టీ కేడర్‌లో ఉత్సాహాన్ని నింపిందని బీజేపీ వర్గాలు చెప్తున్నాయి.



“ చీమలు బలములేని జీవులు అయినను అవి వేసవిలో తమ ఆహారమును సిద్ధపరచుకొనును.
– క్రైస్తవ ధర్మం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం, **తిథి:** బ. సప్తమి రా. 1.23 వరకు, తదుపరి అష్టమి, **నక్షత్రం:** ఉత్తరాభాద్ర రా. 1.15 వరకు, తదుపరి రేవతి, **వర్జ్యం:** ఉ. 11.35 నుండి 1.08 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.50 నుండి 5.43 వరకు, **అమృతఘడియలు:** రా.8.42 నుండి 9.54 వరకు.

సూర్యోదయం : 5.35
సూర్యాస్తమయం : 6.35
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

శరద్ పవార్ (ఎన్సీపీ అధ్యక్షుడు) రాయని డైరీ

మాధవ్ శింగరాజు

అజిత్ ఇంతపని చేస్తాడని నేనస్సలు ఎప్పుడూ ఊహించకుండా లేను. 63 ఏళ్లకు కాకున్నా తన 82 లేదా 83వ యేటనైనా అజిత్ ఈ పని చేసి ఉండేవాడు. అతడికి కావలసింది చిన్నాన్న శరద్ పవార్ కాదు. జీవితంలో ఒక్కరోజైనా సీఎం పవర్.

చవాన్ దగ్గర నాలుగేళ్లు డిప్యూటీ సీఎంగా ఉన్నాడు. ఫడ్నవిస్ దగ్గర నాలుగు రోజులు డిప్యూటీ సీఎంగా ఉన్నాడు. ఉద్ధవ్ దగ్గర రెండున్నరేళ్లు డిప్యూటీ సీఎంగా ఉన్నాడు. ఇప్పుడు షిండే దగ్గర ఎనిమిది రోజులుగా డిప్యూటీ సీఎంగా ఉంటున్నాడు.

జీవితమంతా డిప్యూటీనేనా అని అజిత్ ఫ్రస్ట్రేషన్. ఈసారైనా సీఎం కాలేకపోతే డిప్రెషన్‌లోకి వెళ్లిపోయేలా ఉన్నాడు.

నేనొకవేళ ఇప్పుడు సీఎంగా ఉండి ఉంటే సొంత చిన్నాన్నే కదా అనే చనువుతో పార్టీని చీల్చి తను సీఎం అయి ఉండేవాడు. సీఎంగా లేను కనుక 'పార్టీని, పార్టీ సింబల్‌ని నాకు ఇచ్చేస్తే కనీసం ఇప్పుడైనా సీఎంని అవుతాను కదా చిన్నాన్నా.. 82 ఏళ్లు నిండాయి మీకు. ఇంకా ఎన్నాళ్లు ఉంటారు?" అని విజ్ఞాపనగా



నిందిస్తున్నాడు. "నువ్వు దేవుడివి చిన్నాన్నా. నువ్వంటే నాకు గౌరవం చిన్నాన్నా.." అంటూనే "ఐ.ఏ.ఎస్.లు 60 ఏళ్లకు, బీజేపీలో 75 ఏళ్లకు రిటైర్ అవుతున్నారు చిన్నాన్నా.." అంటున్నాడు!

వారం అయింది. తొమ్మిది మంది ఎమ్మెల్యేలను తీసుకుని పక్కకు వెళ్లిపోయాడు అజిత్. ఆ తొమ్మిది మంది ఈ వారం రోజుల్లో 32 మంది అయ్యారని బయటి నుంచి ఫోన్ చేసి.. "బ్లెస్ చెయ్యండి చిన్నాన్నా.." అని అడుగుతున్నాడు! బ్లెస్ చెయ్యడం అంటే.. మిగతా 21 మంది ఎమ్మెల్యేలను తనకు ఇచ్చేయడం.

ఒకరు ఇస్తే వచ్చేది ఒకరు తీసుకుంటే పోకుండా ఉంటుందా? ఎవరికై వాళ్లు సాధించుకోవాలి. 83 ఏళ్ల పవార్ పోతేనే 63 ఏళ్ల పవార్ వచ్చే పనైతే 53 మంది ఎమ్మెల్యేలు ఏ పవార్‌తో ఉన్నట్లో ఆలోచించాడా అజిత్?

లోపలే ఉండి లోపల ఉండేవాళ్లతో పోరాడేవారు ఎప్పటికీ గెలవలేరు. బయటికి వచ్చేయాలి. అవసరం అయితే బయటకు పంపించుకునేలా పోరాటం చేయాలి.

అజిత్‌కి సీఎం అవ్వాలని ఉన్నట్లే, నాకూ పీఎం అవాలని ఉండేది. అవాలని ఉండటం కాదు, పీఎం అయ్యే అవకాశం కూడా వచ్చింది. కానీ అయ్యానా? కానిచ్చారా?

"నువ్విక ఎప్పటికీ వెళ్లిపోవా చిన్నాన్నా.." అని అజిత్ ఇప్పుడు అడిగినట్లే.. "పవార్ ప్రధాని అయ్యాడంటే ఇక ఎప్పటికీ వెళ్లిపోడు.." అని అప్పట్లో కాంగ్రెస్ అనుకుంది. నాకు బదులుగా పీవీని ప్రధానిని చేసింది. నాకై నేను బయటికి పంపించుకునేలా పోరాడి, వేరే పార్టీ పెట్టుకున్నాను. ఆ పార్టీనే అజిత్ ఇప్పుడు తనకు ఇమ్మని అడుగుతున్నాడు!

"శరద్‌జీ.. దేవగిరి బంగళా నుంచి మిమ్మల్ని కలిసేందుకు ఒకరు వచ్చారు.." అని చెప్పారు అశోక్‌రావ్ నా గదిలోకి వచ్చి. ఆదివారం అజిత్ వైపు వెళ్లి, గురువారం మళ్లీ నా వైపు తిరిగి వచ్చిన ఎమ్మెల్యే అశోక్‌రావ్.

"దేవగిరి బంగళా అంటే అజిత్ పవారే కదా.." అని అంటున్నానూ.. "చిన్నాన్నా.. నన్ను ఆశీర్వదించండి. జూలై 22న నా బర్త్‌డే.." అంటూ అజిత్ నేరుగా లోపలికి వచ్చేశాడు!

"ఇంత ముందుగా ఏంటి అజిత్!" అన్నాను.. తనను దగ్గరకు తీసుకుంటూ.

"ఎందుకో ముందుగానే మీ ఆశీస్సులు తీసుకోవాలనిపించింది చిన్నాన్నా.." అన్నాడు!

"82 అయినా, 92 అయినా నేనెప్పుడూ ఎఫెక్టివ్‌గానే ఉంటాను అజిత్.." అని నవ్వాను.

"చిన్నాన్నా.. ఒక డౌట్. కొన్ని జీవితాలు ఎందుకని ఎప్పుడూ సెకండ్ ప్లేస్‌లోనే ఉండాలి?!" అని ఆవేదనగా అడిగాడు.

ఏం చెప్పి అతడిని డిప్రెషన్ నుంచి తప్పించాలి?

ప్లేస్‌లు ముఖ్యం కాదు అజిత్, ఏ ప్లేస్‌లో ఉన్నా ఎఫెక్టివ్‌గా ఉండటం ముఖ్యం.. అని చెబితే కన్విన్స్ అవుతాడా? అవకుండా 'మీ బ్లెసింగ్స్ ఉంటే చాలు చిన్నాన్నా, సెకండ్ ప్లేస్ నుంచి ఫస్ట్ ప్లేస్‌లోకి వెళ్లిపోతాను..' అంటాడా?!

ప్రజాస్వామ్యాన్ని కాపాడేదెలా?

మహారాష్ట్రలో శివసేన పార్టీలో వచ్చిన చీలిక సంక్షోభం ఒక కొలిక్కి రాకుండానే, తాజాగా నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)లోనూ ఉపద్రవం పుట్టింది. అనిశ్చితి అనేది రాజకీయాల్లో భాగమే కావచ్చు, కానీ ఈ రాజకీయ సంక్షోభాల వల్ల ప్రభుత్వాలు అస్థిరపడుతున్నాయి. దీనివల్ల ప్రజాస్వామ్యం అన్నది అపహాస్యం పాలవుతోంది. దీంతో ఫిరాయింపుల నిరోధక చట్టం మరోసారి వార్తల్లోకి వచ్చింది. ఈ చట్టాన్ని మరింత పటిష్ఠపరిస్తే ప్రయోజనం ఉంటుందని కొందరూ, అసలు ఆ చట్టాన్నే రద్దు చేయాలని మరికొందరూ వాదిస్తున్నారు.

పార్టీ ఫిరాయింపులను చట్టాలు నిరోధించలేవు!

అభిప్రాయం



చక్షు రాయ్

రాజకీయ పార్టీలో అంతర్గత విభేదాలు ఎప్పుడూ ఒక పద్ధతిని అనుసరిస్తాయి. వర్గ విభేదాలు బహిరంగంగా మారిన తర్వాత, ప్రతి ఒక్క పక్షం కూడా పార్టీపై నియంత్రణ సాధించడానికి ప్రయత్నిస్తుంది. మొదటగా, రెండు గ్రూపులూ తమతమ కార్యకర్తలను నియమిస్తాయి, పార్టీ స్థానాల నుండి ప్రత్యర్థులను తొలగిస్తాయి. అప్పుడు, రెండు వైపులా ప్రత్యర్థి సమూహానికి చెందిన చట్టసభ సభ్యుల సభ్యత్వం నుండి అనర్హులుగా ప్రకటించే ప్రక్రియను ప్రారంభిస్తాయి. చివరగా, పార్టీపై నియంత్రణను చేజిక్కించుకోవడానికి చట్టపరమైన తగాదాలు ప్రారంభమవుతాయి. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) పార్టీ గుర్తు, దాని పేరు ఏ వర్గాని దన్న సంగతి నిర్ణయిస్తుంది. అనర్హత నిర్ణయించే క్రమంలో తెలుసుకున్న సమాచారం మేరకు శాసనసభ ప్రిసైడింగ్ అధికారి (స్పీకర్) ప్రతి వర్గానికి చెందిన చట్ట సభ సభ్యుల బలం ఎంతో నిర్ణయిస్తారు. ప్రతి దశలో, ప్రతి గ్రూపునకు చెందిన సంఖ్యా బలం, పార్టీ రాజ్యాంగం ఈ నిర్ణయంలో కీలక పాత్ర పోషిస్తాయి.

మహారాష్ట్రను చుట్టుముట్టిన రాజకీయ నాటకంలో, శరద్ పవార్, అజిత్ పవార్‌ల నుండి మొదటి రెండు దశలు అంటే... టిట్-ఫర్-టాట్ తొలగింపులు, అనర్హతా పిటిషన్ల దాఖలు చేయడం ఇప్పటికే పూర్తయ్యాయి. మూడవ దశ ప్రారంభం కావడానికి కొద్ది సమయం మాత్రమే ఉంది.

ఎన్సీపీకి శాసనసభలో 53 మంది, శాసనమండలిలో తొమ్మిది మంది, లోక్‌సభలో ఐదుగురు, రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు. అయితే ఎవరి వర్గంలో గణనీయమైన సంఖ్యలో నాయకులు ఉన్నారనే విషయం తెలియడంలేదు. ఇది కీలకమైనది. శివసేన కేసులో, ఎన్నికల చిహ్నాలపై, ఫిరాయింపులపై నిర్ణయం తీసుకునేటప్పుడు ఈసీఐ, స్పీకర్ ఇద్దరూ శాసనసభలో, పార్టీ సంస్థాగత విభాగాలలో వర్గ బలాలను పరిగణనలోకి తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పు నిచ్చింది.

సుప్రీంకోర్టు నొక్కిచెప్పిన రెండో అంశం పార్టీ రాజ్యాంగం. ఎన్సీపీ రాజ్యాంగం ఒక వివరణాత్మక పత్రం. ఇది పార్టీ సంస్థాగత నిర్మాణం, కార్యకర్తల నియామకం, వారి పాత్ర, క్రమశిక్షణా చర్యల ప్రక్రియను నిర్దేశిస్తోంది. చివరి నుంచి రెండో నిబంధన పార్టీని రద్దు చేయడం లేదా మరొక సంస్థలో విలీనం చేసే ప్రక్రియను తెలియజేస్తోంది. ఈ అంశంపై పార్టీ జాతీయ కమిటీ మాత్రమే నిర్ణయం తీసుకోగలదని అది పేర్కొంది. పార్టీ అధ్యక్షుడు ఈ కమిటీ సమావేశానికి నెల రోజుల ముందు నోటీస్ ఇస్తారు. కోరమ్, కమిటీలోని ఎన్నుకోబడిన సభ్యులలో 75 శాతం అని కూడా ఈ పత్రం నిర్దేశిస్తోంది. పార్టీని రద్దు చేయడానికి లేదా విలీనం చేయడానికి 90 శాతం మంది అంగీకరించాలి.

మహారాష్ట్ర స్పీకర్ రాహుల్ నార్వేకర్ ఫిరాయింపు పిటిషన్లపై విచారణ ప్రారంభించినప్పుడు, ఆయన ముందు ఈ పత్రం ఉంటుంది. గత సంవత్సరం నుండి పెండింగ్‌లో ఉన్న సేన పిటిషన్లతోపాటు రెండు ఎన్సీపీ వర్గాల ఫిరాయింపు అభ్యర్థనలు 11 వరకు ఆయన ముందు ఉన్నాయి. ఎన్సీపీ సంక్షోభం ముదిరితే, సేన మాదిరిగానే, దాదాపు ఎన్సీపీ శాసనసభ్యులందరూ ఏదో ఒక వర్గం నుండి అనర్హత ప్రమాదాన్ని ఎదుర్కొనే అవకాశం ఉంది. రాష్ట్రంలోని దాదాపు 100 మంది చట్టసభ సభ్యులు అంటే అసెంబ్లీ బలంలో మూడింట ఒక వంతు – ఫిరాయింపుల నిరోధక చట్టంలో చిక్కుకునే పరిస్థితిని ఇది సృష్టించవచ్చు.


దురదృష్టవశాత్తు, ఈ చట్టం తరచుగా పరిష్కారం కంటే సమస్యగానే ఉంటోంది. శాసనసభ అమాయకత్వం లేదా రాజకీయ వంచన 1985లో ఈ చట్టం ఆమోదం పొందడానికి దారి తీసింది. ఒక రాజకీయ పార్టీ టిక్కెట్‌పై ఎన్నికైన చట్టసభ సభ్యులు పార్టీ ఆదేశాలకు విరుద్ధంగా ప్రవర్తించినా లేదా ఓటు వేసినా రెండు మినహాయింపులతో తమ స్థానాన్ని కోల్పోతారని ఇది పేర్కొంది. మొదటి మినహాయింపు ఏమిటంటే, చట్టసభ సభ్యులలో మూడింట ఒక వంతు మంది పార్టీ నుండి విడిపోతే, దానిని ఫిరాయింపుగా పేర్కొనరు. ఈ నిబంధన ప్రభుత్వాలను పడగొట్టడానికి విస్తృతంగా ఉపయోగపడింది. చివరికి 2003లో పార్లమెంటు దానిని తొలగించింది. రెండవ మినహాయింపు – విలీన నిబంధన అని పిలవబడేది – ఒక రాజకీయ పార్టీ మరొక దానితో విలీనం అయితే, విలీనంలో భాగమైన చట్టసభ సభ్యులను అనర్హులుగా ప్రకటించరు. పైగా పార్టీ శాసనసభ్యులలో మూడింట రెండొంతుల మంది అంగీకరించినట్లయితే అటువంటి విలీనం జరిగినట్లు పరిగణిస్తారు.

దీన్ని యథాతథంగా తీసుకుంటే, ఒక రాజకీయ పార్టీని మరొక దానితో విలీనం చేయడానికి కావాల్సిందల్లా దాని శాసన సభ్యులలో మూడింట రెండు వంతుల మందిని ఒప్పించడమే. ఉదాహరణకు, 2019 రాష్ట్ర ఎన్నికల తర్వాత, 10 మంది సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్ ఎమ్మెల్యేలు బీజేపీలో విలీనం అయ్యారు. ఫలితంగా ఇంతకుముందు ఒక్క సభ్యుడు కూడా లేని బీజేపీ ఒక్కసారిగా రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా అవతరించింది.

అయితే పార్టీ ఫిరాయింపులను నిరోధించే ఉద్దేశాన్ని దృష్టిలో ఉంచుకుని ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని అర్థం చేసుకోవాలని సుప్రీం కోర్ట్ శివసేన కేసు విషయంలో భావించింది. పార్టీకి చెందిన చట్ట సభలకు ఎన్నికైన సభ్యులలో మూడింట రెండు వంతుల మంది విలీనం కావడానికి ముందు... ఆ రాజకీయ పార్టీకి చెందిన కార్యకర్తలు, సభ్యులు విలీనం అవ్వాలి. అప్పుడే ఒక పార్టీ మరో పార్టీలో విలీనం అయినట్లు పరిగణిస్తారు. విలీనాన్ని నిర్ధారించ వలసిన చట్ట సభ స్పీకర్ విలీనానికి ఎంత మంది పార్టీ కార్యకర్తలు అనుకూలంగా ఉన్నారో ఎలా తెలుసుకుంటారు? అందుకే 1999లో లా కమిషన్ విలీన నిబంధనను తొలగించాలని సిఫార్సు చేసింది. కానీ అది అమలుకు నోచుకోలేదు.

ఫిరాయింపుల నిరోధక చట్టం ఏనాడూ పని చేయలేదు. ఉదాహరణకు, సేన ఫిరాయింపు కేసు గత ఏడాది జూన్‌లో ప్రారంభమైంది, కానీ ఎక్కడా అది ముగింపునకు రాలేదు. ప్రస్తుత ఎన్సీపీ ఫిరాయింపు పిటిషన్‌లకు కూడా ఒక సంవత్సరం పట్టవచ్చు. అప్పటికి ఎన్నికలు సమీపిస్తాయి. దీంతో అప్పటి వరకు జరిగిన ప్రక్రియ అంతా–కనీసం రాజకీయంగా చూసినా నిష్ఫలమైనట్లే. రాజ్యాంగంలో కొన్ని చట్టపరమైన నిబంధనలను చేర్చినంత మాత్రాన రాజకీయ నైతికతను సాధించలేమని మనం గ్రహించాల్సిన సమయం ఇది. ఫిరాయింపుల సమస్యను ఎప్పటికైనా పరిష్కరిస్తుందనే ఆశతో అంటిపెట్టుకోకుండా 'ఫిరాయింపుల నిరోధక చట్టా'న్ని పూర్తిగా తొలగించడం మంచిది. ఫిరాయింపులు రాజకీయ సమస్యలు, వాటికి రాజకీయ పరిష్కారాలు అవసరం. ఈ విషయంలో చట్టం పరిమిత పాత్ర మాత్రమే పోషిస్తుంది.

వ్యాసకర్త లెజిస్లేటివ్, సివిక్ ఎంగేజ్‌మెంట్ హెడ్, పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్
('ది హిందుస్తాన్ టైమ్స్' సౌజన్యంతో)



చట్టాన్ని మరింత శక్తిమంతం చేయాలి!

అభిప్రాయం



సాయంతన్ ఘోష్

మహారాష్ట్రలో ఫిరాయింపుల రాజకీయం రసవత్తరంగా సాగుతోంది. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నిలువునా చీలిపోవడం, మరాఠా యోధుడు శరద్ పవార్‌ను తోసిరాజంటూ ఆయన కుమారుడి వరసైన అజిత్ పవార్ శివసేన (షిండే)– భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వంలో భాగమైపోవడం చాలామందిని ఆశ్చర్యచకితులను చేసింది. అనిశ్చితి అనేది రాజకీయాల్లో భాగమే కావచ్చు కానీ ఈ సంఘటనతో ఫిరాయింపులు, ప్రజాస్వామ్య పరిరక్షణ అన్న అంశాలు మరోసారి ముఖ్యమైన చర్చనీయాంశాలుగా మారాయి. తరువాతి పరిణామాల్లో ప్రజలు ఒకింత గందరగోళంలోనూ, ఆందోళనలోనూ పడిపోయారు. ఎన్నో ప్రశ్నలు వారినిప్పుడు ముప్పిరిగొంటున్నాయి. పార్టీ చీలిపోనుందని శరద్ పవార్ ముందుగా అంచనా వేయలేకపోయారా? ఈ రాజకీయ తిరుగుబాటు ప్రాముఖ్యత ఎంత? బీజేపీపై దీని ప్రభావం ఏమిటన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ ప్రశ్నలుగా ఉన్నాయి.

రాజకీయాల్లో ఫిరాయింపులు ఇప్పుడు చాలా సాధారణ విషయమైపోయాయి. ఎంతగానంటే.. ఇది తప్పు అని ఖండించడమూ దండగ అనుకునేంత. కొన్ని ప్రతిపక్ష పార్టీలను మినహాయిస్తే ఈ ఫిరాయింపు రాజకీయాలకు ఫుల్‌స్టాప్ పెట్టాలన్న విషయంపై ఏకాభిప్రాయం లేదు. ఈ నేపథ్యంలోనే ప్రజాస్వామ్య పరిరక్షణ మాటేమిటన్న కీలకమైన ప్రశ్న ఎదురవుతోంది. ఫిరాయింపుల అంశం చట్టసభలకు సంబంధించిన అంశమైనప్పటికీ అవి అర్థవంతమైన చర్చ ఏదీ తీసుకునే పరిస్థితుల్లో లేవన్నది సుస్పష్టం. ఇది దురదృష్టకరమైన అంశం. అందుకే న్యాయ వ్యవస్థ అయినా ఆచరణ సాధ్యమైన రీతిలో ఈ ఫిరాయింపుల భాగోతానికి ఒక ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నం చేయాలి. ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలుపుతూ గర్హనీయమైన ఫిరాయింపులను దూరం చేయాలి.

రాజకీయ ఫిరాయింపులను నిరోధించేందుకు... నేతలు బాధ్యతాయుతంగా వ్యవహరించేలా చేసేందుకు, రాజకీయ స్థిరత్వం లక్ష్యాలుగా 1985లో 'ఫిరాయింపుల నిరోధక చట్టం' ఏర్పాటయ్యింది. ఈ చట్టాన్ని భారత రాజ్యాంగంలో పదవ షెడ్యూల్‌లో ప్రక్షిప్తం చేశారు. రాజకీయ నేతలు తమ ఇష్టానుసారం పార్టీలు మారుతూండటాన్ని నిలపాలన్నదే దీని లక్ష్యం. ప్రజా ప్రతినిధుల్లో ఒకింత నిబద్ధత, విశ్వసనీయత పెంపొందించాలన్నది సంకల్పం. దీనివల్ల రాజకీయ ముఖచిత్రంలో తరచూ మార్పులుండవని భావించారు. అనైతిక పార్టీ ఫిరాయింపులకు ప్రతిక్రియగా రూపొందిన ఈ చట్టం ప్రజాస్వామ్య మౌలిక విలువలూ, సిద్ధాంతాలకూ ముప్పుగా మారిన విషయం తెలిసిందే. అంతేకాకుండా ఈ దేశ రాజకీయ ప్రక్రియలపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లేందుకూ ఈ ఫిరాయింపులు కారణమయ్యాయి. అయితే ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గమనిస్తే ఈ ఫిరాయిపుల నిరోధక చట్టాన్ని మరింత బలపరచాల్సిన సమయం ఆసన్నమైనట్లే కనిపిస్తోంది. దీనిద్వారా ప్రజాస్వామ్య సంస్థల పవిత్రతను కాపాడవచ్చు.

మహారాష్ట్రలో ఇటీవలి పరిణామాలు అందరినీ ఆశ్చర్యపరిచిన మాట నిజం. శివసేన, ఎన్సీపీ లాంటి ప్రముఖ రాజకీయ పార్టీలు ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని ఏమాత్రం లెక్క చేయకుండా వ్యవహరించాయి. బీజేపీ ప్రభుత్వానికి మద్దతిచ్చే క్రమంలో ఈ రెండు పార్టీలు నైతికంగా పతన మయ్యాయని చెప్పాలి. ఈ ఉదంతం మరోసారి స్పష్టం చేసేది ఏమిటంటే... రాజకీయ నేతలకు ఫిరాయింపుల నిరోధక చట్టంపట్ల ఏమాత్రం గౌరవం లేదని! దురదృష్టకరమైన అంశం ఏమి టంటే అసెంబ్లీ స్పీకర్, గవర్నర్లు కూడా ఈ విషయంలో కుమ్మక్కై వ్యవహరిస్తూండడం. ఫిరాయింపులను ప్రోత్సహిస్తూండటం. శివసేన విషయంలో గవర్నర్లు, స్పీకర్ల ఈ అనైతిక కుమ్మక్కు విషయమై దేశ సర్వోన్నత న్యాయస్థానం ఇప్పటికే ఒక విస్పష్టమైన తీర్పునిచ్చింది. ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో పార్టీ చీలినప్పుడు జరిగిన అవ్యవహారాలు అన్నింటినీ ఎత్తిచూపింది.

ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని బలపరచడం ప్రజాస్వామ్య ప్రక్రియను మరింత సుసంపన్నం చేయడమే. ప్రభుత్వాలు ఎన్నికైన కాలం మొత్తం కొనసాగేందుకు అవకాశం కల్పించడమే. సైద్ధాంతిక సారూప్యత, పార్టీ క్రమశిక్షణ, ప్రజాభీష్టాలకు గౌరవం దక్కేలా చేయడం. రాజకీయ సుస్థిరత అనేది ప్రజాస్వామ్యం సక్రమంగా పనిచేసేందుకు చాలా కీలకం అని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తరచూ ఫిరాయింపులు చోటు చేసుకుంటూంటే పరిపాలన అనేది బలహీనపడుతుంది. విధానాల అమలుకూ అవరోధాలు ఎదురవుతాయి. బలమైన చట్టం మాత్రమే నేతలు తమ స్వప్రయోజనాల కోసం పార్టీలు మారడాన్ని అడ్డుకోగలదు.

ప్రస్తుతం దేశంలో చోటు చేసుకుంటున్న ఫిరాయింపులను దృష్టిలో ఉంచుకుంటే ఇంకో ముఖ్యమైన విషయాన్ని కూడా మనం గుర్తుంచుకోవాలి. రాజకీయ నేతలు పార్టీలు మార్చినంత సులువుగా సిద్ధాంతాలనూ వదిలేసుకుంటున్నారు. రాజకీయాల పరిధిలో ఇది బాధాకరమైన ధోరణి. తాము ప్రకటించే సైద్ధాంతిక ఆలోచనలకు భిన్నంగా మనం ఎన్నుకున్నవారు వ్యవహరిస్తూండడం మనం చూస్తూనే ఉన్నాం. వ్యక్తిగత లాభాల కోసం, తమ రాజకీయ అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు తాము నమ్మి ఆచరించే సిద్ధాంతాలను కూడా వదిలించుకునే పరిస్థితి ఏర్పడిందన్నమాట.

పార్లమెంటులో కేవలం రెండు స్థానాలు మాత్రమే కలిగి ఉన్న స్థితి నుంచి భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టే స్థాయికి ఎదగడం గురించి తెలిసిందే. గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేసిన నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా ఎదిగిన వైనమూ మనం చూశాం. ఈ అనూహ్యమైన ఎదుగుదల వేర్వేరు నేపథ్యాలున్న రాజకీయ నేతల్లోనూ... కాంగ్రెస్ పార్టీ, ఇతర ప్రాంతీయ పార్టీల్లోనూ, బీజేపీ అసంతృప్త నేతల్లోనూ ఆసక్తిని రేకెత్తించింది. అధికార పార్టీ పక్షాన ఉంటే లభించే లాభాలేమిటో మన నేతలకు చాలా స్పష్టంగా తెలుసు.

ఈ నేపథ్యంలో ప్రస్తుతం భారత ప్రజాస్వామ్యానికి గడ్డు కాలమని చెప్పక తప్పదు. ప్రజాస్వామ్య పరిరక్షణ అవసరాన్ని కూడా ప్రస్తుత పరిస్థితులు చెబుతున్నాయి. మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, అటల్ బిహారీ వాజ్‌పేయి, జయప్రకాశ్ నారాయణ్ వంటి మహామహులైన రాజకీయ నేతలున్న ఈ దేశంలో ఇప్పుడు తమదైన రాజకీయ సిద్ధాంతాలు కలిగిన వాటికి నిజాయితీతో కట్టుబడి ఉన్న నేతలు కరవయ్యారంటే బాధాకరమే. ఇదో రకమైన రాజకీయ శూన్యతని చెప్పాలి. ప్రభుత్వం, ప్రజలపట్ల ఏమాత్రం బాధ్యత లేని నేతలున్న కాలం. ఇప్పటికైనా న్యాయస్థానాలు చొరవ తీసుకుని ఈ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని బలపరచడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే ప్రయత్నం చేస్తాయని ఆశిద్దాం!

వ్యాసకర్త జర్నలిజం అధ్యాపకులు, కాలమిస్టు
('ఫ్రీ ప్రెస్ జర్నల్' సౌజన్యంతో)

బౌద్ధాన్ని కలిపేసుకున్నారు!

అభిప్రాయం




డా॥ దేవరాజు మహారాజు

బౌద్ధం బలంగా ఉన్న దేశాలలో రాముణ్ణి, రావణుణ్ణి ఇప్పటికీ బౌద్ధులు గానే పరిగణిస్తారు. వేల సంవత్సరాలుగా అక్కడ ప్రచారంలో ఉన్న సాహిత్య ప్రభావం అక్కడి ప్రజల మీద ఉంది. ఇతర దేశాలలో మనువాదుల ప్రభావం లేదు కాబట్టి, మార్పులకు లోను కాని మూల రచనలే అక్కడ కొనసాగుతున్నాయి.

బౌద్ధుల 'వైపల్య సూత్రా'లలో 'లంకావతార' అనే ఒక పేరు తటస్థ పడుతుంది. అందులో బుద్ధుడు బౌద్ధ రాజు రావణుడికి ఉపదేశం ఇస్తాడు. అలాగే 'దశరథ' జాతక కథ అనేది మరొకటి ఉంది. ఈ రెండు కథలను జోడించి, సీతాపహరణం రావణుడితో చేయించి బ్రాహ్మణవాదులు ఒక కొత్త కథకు రూపకల్పన చేశారని పరిశీలకులు చెబుతున్నారు. ఐదవ శతాబ్దంలో బుద్ధ ఘోషుడు ఈ సీతాపహరణాన్ని తన రచనలో వ్యతిరేకించాడని కూడా చెబు తారు. విష్ణువు, ఈశ్వరుడు, వ్యాసుడు, ఇంద్రుడు, బలి, వరుణుడు వంటి పేర్లన్నీ ఇప్పటికీ బ్రాహ్మణ సమాజంలో చలామణిలో ఉన్నాయి. అయితే ఈ పదాలు ఎక్కడివి? అని ప్రశ్నించుకుంటే – ఇవన్నీ పాలి, ప్రాకృత భాషల సమ్మేళనంతో మహా యానంలో ఏర్పడ్డవి. సంస్కృతం ఒక భాషగా అప్పటికి పూర్తిగా రూపుదిద్దుకోని సమయంలో బ్రాహ్మణవాదులు పాలి, ప్రాకృత భాషా పదాల మిశ్రమాన్ని తమ సంస్కృత భాషలోకి స్వీకరించి వ్యవహారంలోకి తెచ్చారు. అందువల్ల, సంస్కృతం – బౌద్ధ హైబ్రిడ్ సంస్కృతం (బీహెచ్ఎస్)గా నిలిచిపోయింది.

దేశం ముస్లింల పాలనలో ఉన్నప్పుడు, బ్రాహ్మణాచార్యులు బౌద్ధ సాహిత్యాన్ని మార్చి తమ బౌద్ధ హైబ్రిడ్ సంస్కృత భాషలో అమోఘంగా తిరగరాసుకున్నారు. పాలి, ప్రాకృతాలు ముడి భాషలైతే అందులోంచి సంస్కరించబడిందే సంస్కృతమని భారతీయ పరిశోధకులు తేల్చి చెప్పారు. తమ పొట్ట కూటి కోసం బోధిసత్వుడి పేర్లు మార్చి, హిందూ దేవీ దేవతలకు ఆపాదించుకుని, తమకు లెక్కలేనంత మంది దేవతలున్నారని ఒక భ్రమ కల్పించారు.

మహాయాన్ 'వైపుల్య సుత్తం'లో భగవాన్ బుద్ధుడికి అనేకానేక పేర్లున్నాయి. 'లలిత్ విస్తార్' అనే గ్రంథంలో బుద్ధుడికి ఒక పెద్ద పేర్ల పట్టికే ఉంది. అలాగే, 'మహా వస్తు' అనే గ్రంథంలో పేర్ల జాబితా మరింత పెరిగి వంద దాటింది. ఎలాగైతే ఒక వస్తువుకు ఉన్న ఆకృతి, ఉపయోగాలను బట్టి, వేరు వేరు పేర్లతో పిలవబడుతుందో...



అలాగే, బుద్ధుడి అనుయాయులు ఆయనను అనేక పేర్లతో పిలుచుకున్నారు. 'లంకావతార్' సూత్రంలో కొందరు ఆయనను 'తథాగతుడు' అని పిలిస్తే, మరికొందరు 'స్వయంభూ నాయక్' అనీ, 'వినాయక్' అనీ, 'పరిణాయక్' అనీ, బుద్ధుడు, రుషీ, వృషమ్, బ్రాహ్మణ, విష్ణు, ఈశ్వర్, ప్రధాన కపిల్, భూతాంత్, రామ్, వ్యాస్, శుక్ర్, ఇంద్ర్, బలి, వరుణ వంటి అనేక పేర్లతో పిలుచుకునే వారు. అనిరోధానుప్పాదం, శూన్యత, సత్యం, ధర్మధాతు, నిర్వాణ్ – అని కూడా అన్నారు.

బుద్ధుణ్ణి దశావతారాలలో తొమ్మిదో అవతారంగా చేర్చుకుని, ఆయన గురించి వాస్తవాలు దాచేసి, బ్రాహ్మణాచార్యులు అబద్ధాలు ప్రచారం చేశారు. బుద్ధుడు ఇల్లువిడిచి వెళ్లి చెట్టుకింద ధ్యానముద్రలో ఉండగా 'నాగ ముచిళింద'డనే నాగుపాము వచ్చి, పడగ విప్పి ఆయనకు నీడ నిచ్చింది వంటి కల్పనలు ప్రచారం చేశారు. నాగుపాము అనేది కల్పన. అక్కడ వాస్తవమేమంటే, నాగజాతి ఆదివాసులు బుద్ధుని బోధనలకు ఆకర్షితులయ్యారు. ఆయన వెన్నంటే రక్షణగా ఉండేవారు.

బుద్ధావతారానికి ముందున్న ఎనిమిది అవతారాలలో అభూత కల్పనలున్నట్టే, బుద్ధుడి నిజ జీవితాన్ని కూడా కల్పనలతో నింపేశారు. బుద్ధుడు ఒక చారిత్రక పురుషుడు. ఈ నేల మీద వాస్తవంగా తిరిగిన ఒక మహానుభావుడు. ఇది చాలా సున్నితమైన అంశం. అర్థం చేసుకోవడానికి అవగాహన కొంచెం పెంచుకోవాల్సి ఉంటుంది. వైదిక ధర్మాన్ని విశ్వసించే మునులు, రుషులు చేసే తపస్సుకూ, బుద్ధుడు చేసిన ధ్యానానికీ చాలా తేడా ఉంది. వైదికులు చేసే తపస్సు దైవాన్ని తలపోస్తూ చేసేది. దైవాన్ని విశ్వసించని బుద్ధుడు చేసింది తనలోకి తాను చేసిన ప్రయాణం! సమాజ హితం కోరి చేసిన తీవ్రమైన ఆలోచన. మనిషి జీవితంలో నైతికత ప్రాధాన్యత గురించిన అంతర్మథనం. ఈ లోకంలోని దుఃఖాన్ని పోగొట్టడమెలాగా? అని తీవ్రంగా మథనపడటం. జాగ్రత్తగా అవలోకిస్తేగానీ, రెండు ధర్మాల మధ్య తేడా ఏమిటో బోధపడదు.

బుద్ధుణ్ణి 'భగవాన్' అని ఎందుకు పిలుచుకుంటారూ? అనే అనుమానం చాలామందికి వస్తుంది. బౌద్ధ ధమ్మం ప్రకారం భగవాన్ అంటే పరిపూర్ణతను సాధించినవాడు అని అర్థం. ఆ పదాన్ని కూడా కాపీ కొట్టి వైదిక ప్రచారకులు వాడుకున్నారు. ఉనికిలో లేని ఒక శూన్యాన్ని దేవుడిగా భావించి, పిలుచుకున్నారు. సర్వాంతర్యామి, జగద్రక్షకుడు లాంటి అర్థాలు చెప్పి, కొన్ని శతాబ్దాలుగా జనాన్ని నమ్మిస్తూ వస్తున్నారు. కనపడని 'దేవుణ్ణి' బ్రాహ్మణాచార్యులు భగవాన్ అంటే, ఒకప్పుడు ఈ నేల మీద జీవించిన ఒక మహా మానవుణ్ణి బౌద్ధులు భగవాన్ – పరిపూర్ణతను సాధించిన వాడా అని గౌరవించుకుంటున్నారు. ఆ తేడాను మనం గమనించాలి.

వ్యాసకర్త కేంద్ర సాహిత్య అకాడెమీ పురస్కార గ్రహీత, జీవశాస్త్రవేత్త

జాతి పునర్నిర్మాణమే ధ్యేయం

సాధారణ విద్యార్థులను రాజకీయాలకు అతీతంగా దేశభక్తులుగా తీర్చిదిద్దుతూ, మన దేశాన్ని ప్రపంచంలో గౌరవప్రద స్థానంలో నిలబెట్టడమే లక్ష్యంగా పని చేస్తోంది 'ఏబీవీపీ'. స్వాతంత్ర్యం వచ్చాక దేశ యువతలో బానిసత్వాన్ని తొలగించి, వారిని చైతన్య పరిచేందుకు 1949 జూలై 9న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఏర్పాటైంది. విద్యార్థుల్లో జాతీయ భావాలను పెంచుతూ జాతి పునర్నిర్మాణమే లక్ష్యంగా ఏబీవీపీ పనిచేస్తోంది. వ్యక్తి నిర్మాణం ద్వారానే జాతి పునర్నిర్మాణం సాధ్యమనే సిద్ధాంతాన్ని నమ్ముతోంది.

దేశ రాజధాని ఢిల్లీలో ప్రారంభమైన ఏబీవీపీ– నేడు కశ్మీర్ నుండి కన్యాకుమారి, అటక్ నుండి కటక్ వరకు విస్తరించింది. 35 లక్షల మంది సభ్యులతో ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంస్థగా విరాజిల్లుతోంది. మారుమూల గ్రామాల నుంచి మహానగరాల వరకు విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా ముందుండి పోరాడుతోంది. దేశాన్ని విచ్ఛిన్నం చేసే సంఘటన ఎక్కడ జరిగినా అనుక్షణం స్పందిస్తోంది.

కాలేజీ క్యాంపస్‌లలో 'భారత్ మాతా కీ జై', 'వందేమాతరం' అని నినదిస్తే చంపేస్తామని బెదిరించే కాలమొకటి నడిచింది. కాకతీయ యూనివర్సిటీలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అప్పటి వీసీ జాతీయ జెండాను ఎగురవేస్తుంటే, ఇది బూటకపు స్వాతంత్ర్యమని రాడికల్స్ నల్ల జెండాను ఎగురవేస్తున్న సమయంలో ఏబీవీపీ కార్యకర్త జగన్మోహన్‌జీ ఒక్కడే రాడికల్స్‌ను ఎదిరించి జాతీయ జెండాను ఎగురవేశాడు. దీంతో వాళ్లు ఆయనను కిరాతకంగా హతమార్చారు. ఇదే మాదిరిగా ఓయూలో మేరెడ్డి చంద్రన్న, నల్గొండ జిల్లాలో ఏచూరి శ్రీనన్న, జగిత్యాలలో రామన్న, గోపన్న ఇలా తెలంగాణ ప్రాంతంలో 40 మందికి పైగా ఏబీవీపీ కార్యకర్తలు బలయ్యారు.

ఇంజనీరింగ్ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేలా 'సృజన'; మెడికల్ విద్యార్థుల కోసం 'మెడివిజన్'; మన దేశంలో చదువుతున్న విదేశీ విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేసేలా 'వోసీ', ఈశాన్య రాష్ట్రాల విద్యార్థుల కోసం 'సెయిల్'; గిరిజన విద్యార్థుల కోసం 'వనవాసి'; పర్యావరణ పరిరక్షణ కోసం 'స్టూడెంట్ ఫర్ డెవలప్‌మెంట్'; విద్యార్థుల్లో సేవా భావం పెంచేందుకు 'స్టూడెంట్ ఫర్ సేవ'; విద్యార్థి కళాకారులను ప్రోత్సహించేందుకు 'కళామంచ్'; ఐఐటీ, నిట్ స్థాయి విద్యార్థుల కోసం 'థింక్ ఇండియా'; క్రీడలపై ఆసక్తి గల విద్యార్థుల కోసం ఖేల్... ఇలా అనేక రకాల కార్యక్రమాలతో విద్యార్థులకు నాయకత్వం వహిస్తూ, దేశ వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఏబీవీపీ కృషి చేస్తోంది.

– సభావట్ కళ్యాణ్, ఏబీవీపీ తెలంగాణ నాయకులు
(నేడు ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం)

క్లుప్తంగా...

ప్రతీ వర్గాన్ని ప్రేమించిన వైఎస్

త్వరలో పాదయాత్ర: షర్మిల


వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించి అభివాదం చేస్తున్న షర్మిల

సాక్షి ప్రతినిధి, ఖమ్మం/సాక్షి, హైదరాబాద్/వేంపల్లె: కుల మతాల కతీతంగా ప్రతీ వర్గాన్ని ప్రేమించిన మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కొనియాడారు. అందుకే ప్రతీవర్గం ఆయనను గుండెల్లో పెట్టుకుందని పేర్కొన్నారు. వైఎస్ జయంతి సందర్భంగా శనివారం ఖమ్మం రూరల్ మండలం కరుణగిరి సమీపాన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహాన్ని షర్మి ల ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ ముఖ్యమంత్రి అంటే ఇలా ఉండాలని వైఎస్ పాలన గుర్తు చేస్తుందని తెలిపారు. తెలంగాణలో 3,800 కిలోమీటర్ల పాదయాత్ర చేసిన తాను.. త్వర లోనే పాలేరు నియోజకవర్గంలో 4 వేల కిలోమీటర్లు పూర్తి చేసి ముగిస్తానని షర్మిల తెలిపారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డిని స్మరించుకుంటూ రాహుల్ గాంధీ చేసిన ట్వీట్‌పై ఆమె ధన్యవాదాలు తెలిపారు. కాగా, వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా షర్మిల తన తల్లి విజయమ్మతో కలసి ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించారు.

బీడీఎల్ సీఎండీగా శ్రీనివాసులుకు అదనపు బాధ్యతలు




సాక్షి, హైదరాబాద్: భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) ఫైనాన్స్ డైరెక్టర్ నూక శ్రీనివా సులు.. సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా శనివారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఆయన 27 ఏళ్లుగా బీడీఎల్‌లో కీలక బాధ్య తలు నిర్వర్తిస్తున్నారు. హైదరాబాద్‌లోని ఉ స్మానియా యూనివర్సిటీలో బ్యాచిలర్ ఇన్ కా మర్స్, ఎంబీఏ ఫైనాన్స్ చేసిన శ్రీనివాసులు బీడీఎల్‌లో ఫైనాన్స్, హ్యూమన్ రిసోర్సెస్ విధులను పర్యవేక్షించారు. సంస్థ విధాన రూపకల్పన, సంస్థాగత వృద్ధిలో కీలక పాత్ర పోషించారు.

ప్రతి కొనుగోలుపై జీఆర్టీ బహుమతులు

సాక్షి, హైదరాబాద్: ఆషాఢం సందర్భంగా జీఆర్టీ జ్యువెలర్స్ షోరూమ్స్‌లో విని యోగదారులు చేసే ప్రతి కొనుగోలుకు ప్రత్యేక బహుమతులు అందిస్తోంది. కొనుగోలు ఎంత పెద్దదైతే.. బహుమతి కూడా అంత పెద్దది ఉంటుంది. ఈ బహుమతులకు తోడు.. పాత బంగారు నగలు మార్చుకున్నప్పుడు వినియోగదారులు గ్రాముకు రూ.50 అదనంగా పొందవచ్చని.. ఈ ఆఫర్ ఆషాఢమంతా ఉంటుందని జీఆర్టీ జ్యువెలర్స్ ఎండీ 'ఆనంద్' అనంత పద్మనాభన్ తెలిపారు.

ధరణిలో పేరు నమోదు కాక.. భూమి దక్కదనే భయంతో..

మెదక్ జిల్లాలో గిరిజన రైతు ఆత్మహత్య


లచ్యా

రామాయంపేట(మెదక్): గతంలో కొనుగోలు చేసుకున్న భూమి తనకు దక్కదేమోననే బెంగతో ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్‌ఐ రంజిత్ కథనం ప్రకారం మండలంలోని కిషన్ తండాకు చెందిన కేతావత్ లచ్యా (78) అదే తండాకు చెందిన ఓ వ్యక్తి నుంచి గతంలో 20 గుంటల భూమిని కొనుగోలు చేశాడు. ధరణిలో పేరు నమోదు కాకపోవడం, భూమి అమ్మిన వ్యక్తి పట్టించుకోకపోవడంతో సమస్య పరిష్కారం కాలేదు. దీనితో లచ్యా ఈ నెల 6న క్రిమిసంహారక మందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విషాహారంతో 60 వీధి కుక్కల్ని చంపేశారు



వలిగొండ (భువనగిరి జిల్లా): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మత్స్యగిరి గుట్టలో కొంతమంది వ్యక్తులు విషాహారం పెట్టి 60 వీధికుక్కల్ని చంపేశారు. గత కొద్ది రోజులుగా వీధి కుక్కలు పలు పశువులు, గొర్రెల్ని కరిచి చంపుతుండటంతో వాటి బెడదను తట్టుకోలేకే ఈ పనిచేసినట్లు వారు చెబుతున్నారు. కాగా, చంపేసిన కుక్కల్ని ట్రాక్టర్‌లో తీసుకెళ్లి గ్రామ శివారులో పాతిపెట్టారు.

'వాన్‌పిక్' ఆస్తుల అటాచ్‌మెంట్ చెల్లదు

వెంటనే ఆ 11,804.78 ఎకరాలను రిలీజ్ చేయండి



- ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు హైకోర్టు ఉత్తర్వులు
- వాన్‌పిక్ సంస్థకు ఉన్నత న్యాయస్థానం నుంచి భారీ ఊరట
- 2014, 2017లో 13,221 ఎకరాలను అటాచ్ చేసిన ఈడీ
- డైరెక్టరేట్ చర్యను సమర్థించిన పీఎంఎల్‌ఏ అప్పిలేట్ ట్రిబ్యునల్
- ట్రిబ్యునల్ తీర్పును హైకోర్టులో సవాల్ చేసిన వాన్‌పిక్
- గత సెప్టెంబర్‌లో 1,416 ఎకరాల రిలీజ్‌కు ఆదేశాలు
- తాజాగా.. మిగతా 11,804.78 ఎకరాల విడుదలకు లైన్ క్లియర్
- కీలక తీర్పు వెలువరించిన తెలంగాణ హైకోర్టు సీజే ధర్మాసనం

సాక్షి, హైదరాబాద్: ప్రకాశం, గుంటూరు జిల్లాల్లోని వాడరేవు–నిజాంపట్నం పోర్ట్స్ అండ్ ఇండస్ట్రియల్ కారిడార్ ప్రాజెక్టు (వాన్‌పిక్) కోసం సేకరించిన 11,804.78 ఎకరాల అసైన్డ్ భూమిని అటాచ్‌మెంట్ నుంచి వెంటనే విడుదల చేయాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. ఆ జప్తు చెల్లదని సీజే ధర్మాసనం కీలక తీర్పునిచ్చింది. అంతేకాక.. 11,804.78 ఎకరాల భూమిని జప్తుచేస్తూ ఈడీ జారీచేసిన ఉత్తర్వులను, వాటిని అడ్జ్యుడికేటింగ్ అథారిటీ సమర్థించడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. అలాగే, వాన్‌పిక్ భూముల జప్తును కొనసాగిస్తూ, భూముల విడుదల కోసం మనీలాండరింగ్ నిరోధక ప్రత్యేక న్యాయస్థానాన్ని ఆశ్రయించాలంటూ వాన్‌పిక్‌కు అప్పిలేట్ ట్రిబ్యునల్ సూచించడం కూడా సరికాదంది. ఒకవైపు ఆస్తుల జప్తు చట్టవిరుద్ధమని చెబుతూనే విడుదలకు కింది కోర్టును ఆశ్రయించమని ట్రిబ్యునల్ ఎలా సూచిస్తుందని ప్రశ్నించింది. ఈ మేరకు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డిల ధర్మాసనం తీర్పునిచ్చింది.

కేసు నేపథ్యం ఇదీ..

'వాన్‌పిక్' ఏర్పాటు నిమిత్తం దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం ప్రకాశం–గుంటూరు జిల్లాల పరిధిలో 13,221.69 ఎకరాల భూములను కేటాయించింది. వాన్‌పిక్ ప్రాజెక్టు విషయంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) దేశాల్లో ఒకటైన రస్ అల్ ఖైమాతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ప్రాజెక్టు అమలుకు వ్యాపారవేత్త నిమ్మగడ్డ ప్రసాద్‌కు చెందిన వాన్‌పిక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, వాన్‌పిక్ పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ)గా ఏర్పాటయ్యాయి. అయితే, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కంపెనీల్లో పెట్టుబడులు పెట్టినందుకుగాను క్విడ్ ప్రో కోలో భాగంగా నిమ్మగడ్డ ప్రసాద్‌కు చెందిన కంపెనీలకు ఈ కేటాయింపులు జరిగాయంటూ సీబీఐ ఆరోపించింది. సీబీఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ కేసు నమోదు చేసింది. ఆ తరువాత వాన్‌పిక్‌కు భూకేటాయింపులపై సీబీఐ ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ చార్జిషీట్ ఆధారంగా వాన్‌పిక్‌కు చెందిన 1,416.91 ఎకరాల భూమిని 2014లో జప్తుచేస్తూ ఈడీ తాత్కాలిక ఉత్తర్వులు జారీచేసింది. దీనిపై వాన్‌పిక్ పోర్ట్స్, వాన్‌పిక్ ప్రాజెక్ట్స్.. అప్పిలేట్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించాయి. దీనిపై విచారణ పెండింగ్‌లో ఉండగానే మరో 11,804.78 ఎకరాల అసైన్డ్ భూమిని 2017లో జప్తుచేస్తూ ఈడీ తాత్కాలిక ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఉత్తర్వులతో 13,221.69 ఎకరాలను పూర్తిగా జప్తుచేసింది. ఈ ఉత్తర్వులను అడ్జ్యుడికేటింగ్ అథారిటీ సమర్థించింది.

క్విడ్ ప్రో కో అన్నదే లేదు..

ఈ జప్తుపై కూడా 'వాన్‌పిక్' కంపెనీలు అప్పిలేట్ ట్రిబ్యునల్ ముందు అప్పీళ్లు దాఖలు చేశాయి. ఈ రెండు జప్తులపై విచారణ జరిపిన ట్రిబ్యునల్ 2019, జూలైలో తీర్పు వెలువరించింది. తాత్కాలిక జప్తు సమయంలో ఇది నేరపూరిత సొమ్ము అని దర్యాప్తు సంస్థ విశ్వాసంలోకి తీసుకోవడానికిగాను సంబంధించి కారణాలను వివరించాల్సి ఉందని.. కానీ, ఎలాంటి కారణాలు లేకపోయినా అడ్జ్యుడికేటింగ్ అథారిటీ జప్తును సమర్థించడం సరికాదని పేర్కొంది. ఎలాంటి క్విడ్ ప్రోకో లేదని, జప్తువల్ల ఎలాంటి ప్రయోజనంలేదని, కోర్టులో కేసు విచారణ పూర్తిచేయడానికి ఏళ్లు పడుతుందని, అంతవరకు ప్రజాప్రయోజనాలకు చెందిన ఆస్తుల జప్తు సరికాదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇలా ఈడీ, అడ్జ్యుడికేటింగ్ అథారిటీ జారీచేసిన జప్తు ఉత్తర్వులను తప్పుబట్టడమే కాకుండా వాటిని రద్దుచేసింది. అయితే, భూముల జప్తును మాత్రం కొనసాగిస్తూ వాటి విడుదల కోసం ప్రత్యేక కోర్టును ఆశ్రయించాలని ట్రిబ్యునల్ సూచించింది.

హైకోర్టును ఆశ్రయించిన వాన్‌పిక్..

భూమి విడుదలకు సంబంధించి అప్పిలేట్ ట్రిబ్యునల్ ఉత్తర్వులను సవాల్ చేస్తూ వాన్‌పిక్ పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, వాన్‌పిక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైకోర్టులో వేర్వేరుగా మూడు అప్పీళ్లు దాఖలు చేశాయి. వీటిపై సీజే జస్టిస్ ఉజ్జల్ భూయాన్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. వాన్‌పిక్ తరఫున సీనియర్ న్యాయవాది అతుల్ నంద, ఈడీ తరఫున అనిల్ ప్రసాద్ తివారీ వాదనలు వినిపించారు. వాదనలు విన్న ధర్మాసనం.. 561 ఎకరాలు, 855 ఎకరాల జప్తు విషయంలోని రెండు అప్పీళ్లకు సంబంధించి గత సెప్టెంబర్‌లో తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. వెంటనే 1,416.91 ఎకరాలను విడుదల చేయాలని ఆదేశించింది. అయితే, 11,804.78 ఎకరాల జప్తునకు సంబంధించి మాత్రం కొంత అస్పష్టత ఉండటంతో దీనిపై విచారణను కొనసాగించి.. శుక్రవారం తీర్పునిచ్చింది. నిబంధనలను పాటించకుండా ఈడీ జప్తు చేసిందని హైకోర్టు ధర్మాసనం స్పష్టంచేసింది. ఈడీ చర్యను సమర్థిస్తూ చట్ట విరుద్ధంగా అడ్జ్యుడికేటింగ్ అథారిటీ ఉత్తర్వులు ఇచ్చిందంటూనే ఆ చట్ట ఉల్లంఘనను కొనసాగించాలంటూ అప్పీలేట్ ట్రిబ్యునల్ చెప్పడం సరికాదని సీజే ధర్మాసనం వ్యాఖ్యానించింది. చట్టవిరుద్ధమని తేలినప్పుడు ఆస్తులను విడుదల చేయాలని చెప్పే తన అధికారాన్ని ట్రిబ్యునల్ వినియోగించుకోకుండా కింది కోర్టుకు వెళ్లమనడం ఎంతమాత్రం సరికాదంది. 11,804.78 ఎకరాల అసైన్డ్ భూములను వెంటనే విడుదల చేయాలని ఈడీ ఆదేశిస్తూ తీర్పు వెలువరించింది.

అక్కడ డ్రైవింగ్ లైసెన్స్‌లు ఫ్రీ.. ఫ్రీ

- యువ ఓటర్లకు పార్టీల బంపర్ ఆఫర్
- ప్రత్యేక కౌంటర్లు తెరిచిన బీఆర్ఎస్, బీజేపీ నేతలు
- కొత్తగా ఓటుహక్కు నమోదు చేసుకున్న యువతకు గాలం


దుబ్బాక నియోజకవర్గంలో డ్రైవింగ్ లైసెన్స్‌ల కోసం దరఖాస్తు చేసుకుంటున్న యువకులు

సాక్షి ప్రతినిధి, సంగారెడ్డి: ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో యువ తను ప్రసన్నం చేసుకునేందుకు ప్రధాన పార్టీల నేతలు ఇప్పటి నుంచే ప్రయత్నాలు ప్రారంభించారు. సాధారణంగా ఎన్నికల వేళ జాబ్ మేళాలు నిర్వహించే నేతలు ఈసారి కొత్తగా యువ ఓటర్లకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పిస్తు న్నారు. ఇందుకోసం ఆయా నియోజక వర్గాల్లో ఏకంగా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్‌ల కోసం మీసేవ సెంటర్లకు వెళ్లి, నిర్ణీత రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తులను పరిశీలించి ఆయా ప్రాంతాల్లోని ఎంవీ ఇన్‌స్పెక్టర్లు లెర్నింగ్ లైసెన్సులు జారీ చేస్తారు. లెర్నింగ్ డ్రైవింగ్ లైసెన్స్ జారీ కోసం చెల్లించాల్సిన రుసుము రూ.300 కూడా నాయకులే చెల్లిస్తున్నారు. ఇప్పటికే సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాల్లో అధికార బీఆర్ఎస్ పార్టీ నేతలు ఈ కౌంటర్లను ఏర్పాటు చేయగా, దుబ్బాకలో బీజేపీ, బీఆర్ఎస్ నేతలు వీటిని తెరిచారు. అలాగే మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో కూడా నేతలు ఈ కౌంటర్లను తెరిచేందుకు సిద్ధమయ్యారు.

మా వద్దనే దరఖాస్తు చేసుకోండంటూ ప్రకటనలు

కొత్తగా డ్రైవింగ్ లైసెన్స్‌ల కోసం తమ కౌంటర్లలో దరఖాస్తు చేసుకోవాలని ఆయా పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు ప్రకటనలు చేస్తున్నారు. మరో వైపు ఆయా మండలాల్లో ఉన్న ద్వితీయ శ్రేణి నాయ కుల ద్వారా కూడా గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. లెర్నింగ్ లైసెన్స్ పొందాక, ఆరు నెలల తర్వాత రెగ్యులర్ డ్రైవింగ్ లైసెన్స్‌లు తీసుకునేందుకు వీలుంటుంది. ముందు లెర్నింగ్ లైసెన్స్‌లు ఇప్పిస్తున్న నేతలు, మరో ఆరునెలల్లో పూర్తి స్థాయి డ్రైవింగ్ లైసెన్స్‌లు కూడా ఇప్పిస్తామని భరోసా ఇస్తున్నారు.

యువ ఓటర్లే ఎక్కువ..

లెర్నింగ్ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలంటే కనీసం 18 ఏళ్లు నిండాలి. అలాగే 18 ఏళ్లు నిండిన వారికే ఓటరుగా నమోదు చేసుకునేందుకు వీలుంటుంది. దీంతో నేతలు ఏర్పాటు చేసిన ఈ కౌంటర్లలో యువ ఓటర్లే అధికంగా ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌ల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇలా ఒక్క దుబ్బాకలోనే బీఆర్ఎస్, బీజేపీ ఏర్పాటు చేసిన కౌంటర్లలో వేలల్లో దరఖాస్తులు వచ్చినట్టు సమాచారం.

సిర్పూర్ నుంచి పోటీ చేస్తా


మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్

కాగజ్‌నగర్‌రూరల్ (కుమురంభీం జిల్లా): ప్రజల ఆశీర్వాదంతోనే సిర్పూర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ ప్రకటించారు. కుమురంభీం జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని బీఎస్పీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల కోరిక మేరకు తాను సిర్పూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని వెల్లడించారు. ఈ నియోజకవర్గంలో కొందరు కాంట్రాక్టర్లు, కబ్జాదారులు గూండాగిరీ చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే అనుచరులు రాజ్యాంగేతరశక్తిగా ఎదిగి అధికారులపై దాడులు చేస్తున్నారని, ఈ ప్రాంతంలోని నోటిఫైడ్ భూములు, ప్రభుత్వ భూములు ఆక్రమిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సిర్పూర్ ప్రాంతంలోని మాలి కులస్తులను ఎస్సీ జాబితాలో కలుపుతామని హామీనిచ్చి మోసం చేసిందని గుర్తు చేశారు. బీఎస్పీ గెలిచిన వెంటనే సిర్పూర్ నియోజకవర్గాన్ని అత్యుత్తమంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. అనంతరం పట్టణంలోని పలు వీధుల్లో ప్రవీణ్‌కుమార్ పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి సిడాం గణపతి, నియోజకవర్గ అధ్యక్షుడు రాంప్రసాద్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ అర్షద్ హుస్సేన్ పాల్గొన్నారు.

ఉమ్మడి ఏపీ అభివృద్ధిపై చెరగని సంతకం వైఎస్సార్

- సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా చూసిన మహానేత
- వైఎస్సార్ 74వ జయంతి వేడుకల్లో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క


గాంధీ భవన్‌లో వైఎస్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పొన్నాల, కేవీపీ, భట్టి, అంజన్‌కుమార్, మల్లు రవి తదితరులు

సాక్షి, హైదరాబాద్, బంజారాహిల్స్, సాక్షి ప్రతినిధి, ఖమ్మం: మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి 74వ జయంతిని శనివారం వాడవాడలా నిర్వహించారు. కాంగ్రెస్ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, కోటిరెడ్డి వినయ్‌రెడ్డి తదితరులు ఉదయం బంజారాహిల్స్ సిటీ సెంటర్, పంజాగుట్ట సర్కిల్‌లలో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీభవన్, సీఎల్పీ కార్యాలయంలో వైఎస్సార్ ఫొటోకు పూలమాల వేసి ఆయన రాష్ట్రానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు పేదలకు ఆర్థిక సాయం అందించారు. అనంతరం భట్టి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి తన రెండు కళ్లుగా భావించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ముందుకు నడిపించిన గొప్ప దార్శనికుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ అని కొనియాడారు. ఉమ్మడి ఏపీ అభివృద్ధిపై చెరగని సంతకం వైఎస్సార్ అని వ్యాఖ్యానించారు. సమాజంలో అసమానతలు తొలగించాలని, పుట్టిన ప్రతిబిడ్డ చదవాలని ఆకాంక్షించిన నాయకుడు వైఎస్సార్ అని గుర్తు చేశారు. రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలనే వైఎస్సార్ చివరి కోరికను నిజం చేయడానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంకుశితదీక్షతో పనిచేయాలని భట్టి పిలుపునిచ్చారు.

వైఎస్ పాలన రావాలి: పొంగులేటి

అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెడ్లలా ముందుకు తీసుకెళ్లిన ఘనత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డికే దక్కుతుందని కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లావ్యాప్తంగా పలు చోట్ల వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించడంతో పాటు వైరా తదితర ప్రాంతాల్లో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణలో మళ్లీ వైఎస్ తరహా పాలన రావాలన్నారు.

వైఎస్సార్‌కు ఖర్గే, రాహుల్ నివాళి

సాక్షి, న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా ఆయనకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాళులర్పించారు. 'వైఎస్సార్ తన చివరి శ్వాస వరకు ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేశారు. ప్రజలంటే ఎనలేని ప్రేమ, దయగల నాయకుడు వైఎస్సార్. ప్రజా జీవితానికి, కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన కృషి ఎన్నటికీ మరువలేనిది'అని ట్వీట్ చేశారు. కాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ వైఎస్సార్‌కు నివాళులు అర్పించారు. ప్రజల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దార్శనికత కలిగిన నాయకుడు వైఎస్సార్‌ను ఎల్లప్పుడూ స్మరించుకోవాలని రాహుల్‌గాంధీ ట్వీట్ చేశారు.

శంకర్‌నాయక్ మాకొద్దు.. మళ్లీ గెలిస్తే మానుకోటను బిహార్ చేస్తాడు

- సొంత పార్టీ నాయకుల సంచలన ఆరోపణలు
- మామిడి తోటలో బీఆర్ఎస్ నేతల భేటీ
- కొత్త అభ్యర్థికి టికెట్ ఇవ్వాలని తీర్మానం

సాక్షి, మహబూబాబాద్: ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను రెండు సార్లు గెలిపిస్తే కార్యకర్తలను అణగతొక్కారు. భూ కబ్జాలు, రక్తపాతాలు సృష్టించారు. ఇటువంటి నేర చరిత్ర ఉన్న శంకర్ నాయక్‌కు ప్రజలు ఓటు వేసే పరిస్థితి లేదు. ఎమ్మెల్యే శంకర్ నాయక్ వద్దు.... కొత్త అభ్యర్థికి టికెట్ ఇవ్వాలి' అంటూ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు వర్గీయులు, మానుకోట బీఆర్ఎస్ నాయకులు తీర్మానం చేసి అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. శనివారం మహబూబాబాద్ జిల్లా ముడుపుగల్లు గ్రామ సమీపంలోని ఓ మామిడి తోటలో ముగ్గురు మహబూబాబాద్ మున్సిపల్ కౌన్సిలర్లు, ఒక కో–ఆప్షన్ సభ్యుడు, కేసముద్రం సర్పంచ్‌తో పాటు మహబూబాబాద్, నెల్లికుదురు, కేసముద్రం, గూడూరు మండలాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మార్కెట్ కమిటీ సభ్యులు సమావేశమయ్యారు.

బినామీలకే పెద్దపీట వేశారు..

మహబూబాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ బానోత్ హరిసింగ్ మాట్లాడుతూ.. నేర చరిత్ర ఉన్న శంకర్‌నాయక్‌కు కాకుండా కొత్తవారికి టికెట్ ఇవ్వాలని అధిష్టానాన్ని కోరారు. మరోసారి శంకర్‌నాయక్‌ను గెలిపిస్తే బిహార్‌ను తలపించేలా మానుకోటలో అరాచకాలు సృష్టిస్తారని ఎడ్ల రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. మానుకోటలో అభ్యర్థిని మార్చి కొత్తవారికి టికెట్ ఇస్తే కానీ బీఆర్ఎస్ మళ్లీ గెలవదని నాయకులు రవీంద్రాచారి, ఎడ్లవేణు, కన్నా, జెర్రిపోతులు వెంకన్న, నిమ్మలశ్రీనివాస్ పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అనుచరులు జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, ఎంపీపీలు.. కేసముద్రంలో సమావేశమై ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు సరికావని, ఎమ్మెల్యేను విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

దళితబంధుపై ముందుకు ఎలా?

మార్గదర్శకాలున్నా లబ్ధిదారుల ఎంపికపై అస్పష్టత

- దరఖాస్తు స్వీకరణ ప్రస్తావన లేకుండానే ఎంపిక చేయాలని కలెక్టర్లకు ఉత్తర్వులు
- మరింత స్పష్టత కోసం వేచిచూసే ధోరణిలో జిల్లా కలెక్టర్లు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో రెండో విడత దళితబంధు పథకం అమలుకు అడుగులు ముందుకు పడడం లేదు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 1100 మంది లబ్ధిదారుల ఎంపికకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు జారీ చేయడంతో పాటు లబ్ధిదారుల ఎంపిక బాధ్యతలను కలెక్టర్లకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అర్హుల ఎంపిక, ఆర్థిక సాయం పంపిణీ, యూనిట్ల స్థాపన తదితర అంశాలకు సంబంధించి వివరణాత్మకంగా ఆదేశాలను జీవో ఎంఎస్.8లో స్పష్టం చేసింది. ఈ మేరకు గత నెల 24న ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతవరకు బాగానే ఉన్నా... క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు సంబంధించి స్పష్టత కొరవడడంతో ఈ పథకం ముందుకు సాగలేదు.

ఎంపికపై అయోమయం...

రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ద్వారా జిల్లా కలెక్టర్లకు సమాచారం అందినప్పటికీ ఎక్కడా ఈ పథకం కింద లబ్ధిదారుల ఎంపికను మాత్రం ప్రారంభించలేదు. అందుకు ప్రధాన కారణం ఉత్తర్వుల్లో ఎంపిక ప్రక్రియపట్ల స్పష్టత లేకపోవడమే. సాధారణంగా ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయి నుంచి దరఖాస్తులు స్వీకరించడం ఆనవాయితీ. కానీ దళితబంధు పథకం కింద లబ్ధిదారుల ఎంపిక కోసం ఇప్పటివరకు రాష్ట్రంలో ఎక్కడా దరఖాస్తు తీసుకోలేదు. ఈ పథకాన్ని తొలుత అమలు చేసిన హుజూరాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో నూరుశాతం దళిత కుటుంబాలకు అమలు చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో ఆ నియోజకవర్గం పరిధిలోని దళిత కుటుంబాలన్నింటినీ గుర్తించి పరిగణనలోకి తీసుకున్న అధికారులు వారి అర్హతలను గుర్తించి లబ్ధి చేకూర్చారు. ఆ తర్వాత నాలుగు మండలాలు, అ తర్వాత అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు వంద యూనిట్లు చొప్పున స్థానిక ఎమ్మెల్యే సిఫార్సుతో ఎంపిక పూర్తి చేసి నిధులు విడుదల చేశారు. లబ్ధిదారుల ఎంపికలో ఎమ్మెల్యే జోక్యంపై హైకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో 2022–23 సంవత్సరంలో ఈ పథకం కింద నిధులు కేటాయించినప్పటికీ ఎంపిక ప్రక్రియ నిలిచిపోయింది. ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చిన తర్వాతే ముందుకు కదలాలని అధికారులు భావించారు.

ఇంకొంత కాలం వేచిచూసే పరిస్థితే

తాజాగా జీవో ఎంఎస్.8 జారీ చేసినప్పటికీ లబ్ధిదారుల ఎంపిక ఎక్కడా ప్రారంభం కాలేదు. ఈ ఉత్తర్వుల ప్రకారం స్థానిక ప్రజాప్రతినిధి సహకారంతో లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం సూచనలు చేసింది. కానీ దరఖాస్తు స్వీకరణ, పరిశీలనకు సంబంధించి ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. దీంతో కలెక్టర్లు సైతం ముందడుగు వేయడం లేదు. క్షేత్రస్థాయిలో స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి ప్రతిపాదనలు వచ్చిన తర్వాత వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే దిశలో అధికారులు సైతం వేచిచూస్తున్నారు. ఈ నేపథ్యంలో దళితబంధు పథకం అమలు పట్ల ఆశావహులు మరికొంత కాలం వేచి చూడాల్సిందే.

క్లుప్తంగా...

6 టన్నుల ఐరన్ బ్రిడ్జి అలా మాయమైంది!

ముంబై: ముంబై శివారు మలాడ్(పశ్చిమ)లో 6 వేల కిలోల బరువైన ఇనుప వంతెనను మాయం చేసిన ఘటనలో పోలీసులు నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. భారీ విద్యుత్ కేబుళ్లను అటూఇటూ జరిపేందుకు అదానీ ఎలక్ట్రిసిటీ సంస్థ 90 అడుగుల పొడవైన ఇనుప వంతెనను ఏర్పాటు చేసింది. అక్కడే శాశ్వత వంతెనను నిర్మించడంతో ఇనుప బ్రిడ్జిని గత కొన్ని నెలల క్రితం మరో ప్రాంతంలోని మురుగు కాల్వపైకి తరలించారు. ఈ వంతెన కనిపించకుండా పోయిందంటూ అదానీ సంస్థ జూన్ 26న బంగుర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. జూన్ 6వ తేదీ నుంచే ఆ బ్రిడ్జి మాయమైనట్లు పోలీసుల విచారణలో తేలింది. ఆ ప్రాంతంలో సీసీటీ కెమెరాలు లేవు. సమీప ప్రాంతాల్లోని నిఘా కెమెరాల ఫుటేజీని పరిశీలించగా జూన్ 11వ తేదీన వంతెన వైపుగా ఒక భారీ లారీ వచ్చిన విషయం రికార్డయింది. ఆ లారీ రిజిస్ట్రేషన్ నంబర్ ఆధారంగా కూపీ లాగారు. అందులోనే గ్యాస్ కటింగ్ యంత్రాలను తీసుకువచ్చి 6 టన్నుల ఇనుప వంతెనను కట్ చేసి ఎత్తుకుపోయినట్లు గుర్తించారు. ఆ బ్రిడ్జిని నిర్మించిన కాంట్రాక్టు సంస్థ ఉద్యోగే సూత్రధారి అని తేలడంతో అతడిని, సహకరించిన మరో ముగ్గురిని గత వారం అదుపులోకి తీసుకున్నారు. ఎత్తుకుపోయిన ఇనుప సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

అమర్‌నాథ్ యాత్రకు బ్రేక్

జమ్మూ: అమర్‌నాథ్ యాత్ర వరుసగా రెండో రోజు శనివారం కూడా నిలిచిపోయింది. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు కొండ చరియలు విరిగిపడుతూ ఉండడంతో అధికారులు యాత్రను నిలిపివేశారు. యాత్రకు వెళ్లే మార్గం మధ్యలో వేలాది మంది భక్తులు చిక్కుకుపోయారు. భక్తులెవరూ ఆందోళనకు గురి కావొద్దని అధికారులు అనుక్షణం పరిస్థితుల్ని పర్యవేక్షిస్తున్నారని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ చెప్పారు. అధికారులు ఇచ్చిన ఆదేశాలను భక్తులందరూ తూచ తప్పకుండా పాటించాలని విజ్ఞప్తి చేశారు. జమ్మూ కశ్మీర్‌లో రెండు మూడు రోజులుగా భారీగా వర్షాలు కురుస్తున్నాయి. అమర్‌నాథ్ ఆలయం ఉన్న ప్రాంతంలో విపరీతంగా మంచుకురుస్తోంది. ''అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే రెండు మార్గాలైన పాహల్గామ్, బాల్టాల్ మార్గాల్లో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో యాత్రను నిలిపివేస్తున్నాం'అని ఒక అధికారి వెల్లడించారు. బేస్ క్యాంప్ అయిన భగవతి నగర్ నుంచి శనివారం కొత్త బ్యాచ్ ఎవరినీ అనుమతించలేదు. జులై 1న ప్రారంభమైన ఈ యాత్ర ఆగస్టు 31తో ముగుస్తుంది. 80 వేల మందికి పైగా భక్తులు ఈ ఏడాది యాత్రకు డబ్బులు చెల్లించారు.

ఎన్నికల్లో రక్తచరిత్ర..

పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల వేళ హింస రాజుకోవడం కొత్త కాదు. కాల్పులు, బాంబుల మోత, గృహదహనాలు, రాళ్లు విసురుకోవడాలు, బ్యాలెట్ బాక్స్‌లకు నిప్పు పెట్టడం వంటి ఘటనలు సర్వసాధారణం. రాజకీయ పార్టీల మధ్య యుద్ధ వాతావరణంలో ఎన్నికలు జరగడం ఒక రివాజుగా మారింది. ఏ ఎన్నికలైనా, ఎవరు అధికారంలో ఉన్నా ఒక రక్తచరిత్రను తలపిస్తూ ఉంటాయి.



ఎందుకీ హింస?

కుల, మతపరమైన హింస దేశంలో మిగిలిన ప్రాంతాల్లో కనిపిస్తే రాజకీయ పార్టీల వారీగా ప్రజల్లో ఇక్కడ విభజన ఎక్కువ. ఎన్నికల వేళ ఈ విభేదాలు మరింత ముదిరి హింసకు దారి తీస్తున్నాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం నేతృత్వంలో ఎన్నికలు జరగడం, ఎన్నికల సంఘం అధికార పార్టీ చెప్పు చేతుల్లో ఉండడం ఎన్నికల హింసకు ఒక కారణమేనని రాజకీయ విశ్లేషకుడు స్నిగ్ధేందు భట్టాచార్య వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు చాలా ఎక్కువని, అందుకే ఎన్నికల సమయంలో హింస రాజుకుంటోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటీవల కాలంలో బీజేపీ బెంగాల్‌లో క్రియాశీలంగా వ్యవహరిస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో 77 సీట్లు గెలుచుకొని బలమైన ప్రతిపక్షంగా నిలిచింది. రాజకీయ కక్షసాధింపులే కేంద్రంగా ఉన్న బెంగాల్‌లో మైనార్టీ బుజ్జగింపు చర్యలు, మతపరమైన రాజకీయాలు తోడు కావడంతో హింస ప్రజ్వరిల్లింది. టీఎంసీ కార్యకర్త హత్యకి ప్రతీకారంగా 2021 మార్చిలో బీర్‌భూమ్ జిల్లాలో ఘర్షణలు చెలరేగాయి. ఈ ఘటనలో 10 మంది ప్రాణాలు కోల్పోయారు.

లోక్‌సభ ఎన్నికలకి లిట్మస్ టెస్ట్

వచ్చే ఏడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు ఈ పంచాయతీ ఎన్నికలు అన్ని పార్టీలకు విషమ పరీక్షే. కాంగ్రెస్, లెఫ్ట్‌లతో చేతులు కలిపిన టీఎంసీ ఒకవైపు, బీజేపీ మరోవైపు రెండు శిబిరాలుగా మారిపోవడంతో ఘర్షణలు మరింతగా పెరుగుతున్నాయి. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాని మోదీ విస్తృతంగా ప్రచారం చేసినప్పటికీ టీఎంసీ అత్యధిక మెజార్టీతో గెలుపొందింది. అప్పట్నుంచి టీఎంసీ, బీజేపీ మధ్య రాజకీయ పోరు పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపై ఆరోపణలు ఎక్కువయ్యాయి. ఎస్ఎస్‌సీ, బొగ్గు స్మగ్లింగ్ కేసుల్లో టీఎంసీ నేతలు అరెస్ట్ అయ్యారు. ముఖ్యమంత్రి మమత మేనల్లుడు అభిషేక్ బెనర్జీపై సీబీఐ గురి పెట్టింది. ఇలాంటి పరిస్థితుల్లో పంచాయతీ ఎన్నికల్లో అమీతుమీకి ఇరుపక్షాలు సిద్ధపడడం హింసను పెంచుతోంది.

➤ పశ్చిమ బెంగాల్ పంచాయతీ ఎన్నికల్లో పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు ఉన్నప్పటికీ మళ్లీ రక్తమోడింది. కేంద్ర బలగాలు రంగంలోకి దింపాలని సుప్రీం కోర్టు తీర్పు చెప్పిన నేపథ్యంలో రాష్ట్రంలోని 61,636 పోలింగ్ స్టేషన్లలో భారీగా భద్రతా ఏర్పాట్లు, ముందస్తు అరెస్టులు, ఆయుధాల స్వాధీనం వంటి చర్యలు చేపట్టినా ఫలితం లేకుండా పోయింది. కాంగ్రెస్, ఆ తర్వాత లెఫ్ట్, ఇప్పుడు టీఎంసీ.. అధికారంలో ఉన్న పార్టీ ఏదైనా బుల్లెట్ పేలకుండా బ్యాలెట్ ప్రక్రియ పూర్తి కావడం లేదు. పంచాయతీల్లో రాజకీయ నాయకులు తమ ధనబలం, కండబలంతో ఎన్నికలు గెలుస్తూ వస్తున్నారే తప్ప ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. సుదీర్ఘంగా మూడు దశాబ్దాల పాటు సీపీఐ(ఎం) రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడే ఎన్నికల హింస తారాస్థాయికి చేరుకుంది.

భద్రత ఇలా..

కేంద్ర బలగాలు 822 కంపెనీలు	రాష్ట్ర పోలీసులు 70,000
ముందస్తు అరెస్టులు 11,051 మంది..	నాన్‌బెయిలబుల్ వారెంట్లు 8,449 మందిపై
ఆయుధాలు స్వాధీనం 20,770	పేలుడు పదార్థాలు 700

ధనబలం..

➤ ఇటీవల పంచాయతీలకు నిధుల కేటాయింపు గణనీయంగా పెరగడం హింసకు ఒక కారణంగా మారింది. ఒక జిల్లా కౌన్సిల్ ఐదేళ్లలో రూ.500 కోట్లు ఖర్చు పెట్టొచ్చు. ఒక గ్రామ పంచాయతీ రూ.5–15 కోట్లు ఖర్చు పెట్టుకునే వీలుంది. ప్రతీ ఏడాది గ్రామీణాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.4 వేల కోట్లు కేటాయిస్తుంది. అందుకే పంచాయతీ ఎన్నికల్లో గెలుపు కోసం ఎంతటి మూల్యాన్ని చెల్లించడానికైనా అన్ని రాజకీయ పార్టీలు సిద్ధంగా ఉన్నాయి.

➤ గత నెల జూన్ 8 – 27 మధ్య బెంగాల్‌లో జరిగిన ఘర్షణల్లో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. 337 మందికి గాయాలయ్యాయి.

➤ 2019 లోక్‌సభ ఎన్నికల తర్వాత బీజేపీ, టీఎంసీ కార్యకర్తల మధ్య జరిగిన ఘర్షణల్లో 47 మంది ప్రాణాలు కోల్పోయారు. దక్షిణ బెంగాల్‌లోనే 38 వరకు మరణించారు.

➤ 2018లో పశ్చిమ బెంగాల్‌లో రాజకీయ హత్యలు 13 వరకు జరిగాయి. అదే ఏడాది జరిగిన పంచాయతీ ఎన్నికల సందర్భంగా చెలరేగిన హింసాకాండలో 30 మంది మరణిస్తే, 12 మంది పోలింగ్ రోజునే ప్రాణాలు కోల్పోయారు.

63,229 గ్రామ పంచాయతీల సంఖ్య
పంచాయతీ సమితి 9,730
928 జిల్లా పరిషత్‌లు

➤ 2011లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు మిద్నాపూర్‌లో జరిగిన ఘర్షణల్లో 14 మంది మరణించారు.

➤ లెఫ్ట్ అధికారంలో ఉన్న సమయంలో 2003లో 70 మంది 2008లో 36 మంది మరణించారు.

- సాక్షి, నేషనల్ డెస్క్

బెంగాల్ పంచాయతీ హింసాత్మకం

- ఘర్షణల్లో 16 మంది మృతి
- వారిలో 8 మంది టీఎంసీ కార్యకర్తలే
- కేంద్ర బలగాలు ఏం చేస్తున్నాయని నిలదీసిన తృణమూల్ కాంగ్రెస్
- రాష్ట్రపతి పాలనకు బీజేపీ డిమాండ్



బ్యాలెట్‌బాక్స్‌కు నిప్పు పెట్టిన దృశ్యం

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ పంచాయతీ ఎన్నికలు రక్తసిక్తమయ్యాయి. తుపాకీ పేలుళ్లు, బాంబుల మోతలు, పేలుడు పదార్థాల విస్ఫోటనాలతో శనివారం రాష్ట్రం దద్దరిల్లింది. ఈ హింసాత్మక ఘటనల్లో 16 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఎనిమిది మంది టీఎంసీ కార్యకర్తలు. బీజేపీ, సీపీఐ(ఎం), కాంగ్రెస్, ఐఎస్ఎఫ్ పార్టీలకు చెందిన వారు మరణించారు. కొన్ని చోట్ల బ్యాలెట్ బాక్స్‌లు ఎత్తుకొని పోవడం, వాటికి నిప్పు పెట్టడం వంటి ఘటనలు కూడా జరిగాయి. ముర్షీదాబాద్, నాడియా, కూచ్ బెహార్, జిల్లాలతో పాటు దక్షిణ 24 పరగణాలోని భాంగార్, నందిగ్రామ్‌లు ఘర్షణలు చోటు చేసుకున్నాయి. గవర్నర్ ఆనంద బోస్ ఉత్తర 24 పరగణా జిల్లాలో స్వయంగా కొన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. అక్కడ పరిస్థితుల్ని పర్యవేక్షించారు. మృతి చెందిన వారిలో బీజేపీకి పోలింగ్ ఏజెంట్ మధాబ్ బిశ్వాస్ కూచ్‌బెహార్ జిల్లాలో జరిగిన ఘర్షణలో మరణించారు. ఉత్తర దింజాపూర్‌లోని గోల్‌పోఖార్‌లో టీఎంసీ, కాంగ్రెస్ మధ్య ఘర్షణల్లో టీఎంసీ పంచాయతీ అధ్యక్షురాలి భర్తను హత్య చేశారు. ముర్షీదాబాద్‌లో శుక్రవారం అర్ధరాత్రి చెలరేగిన హింసలో టీఎంసీ కార్యకర్త బాబర్ అలీ, ఖర్గామ్ ప్రాంతంలో టీఎంసీ కార్యకర్త సబీరుద్దీన్, కూచ్ బెహార్ జిల్లా తుఫాన్‌గంజ్‌లో బూతు కమిటీ సభ్యుడు గణేశ్ సర్కార్ మరణించినట్టుగా అధికారులు వెల్లడించారు. వీరందరిపైనే బీజేపీ కార్యకర్తలే దాడులు చేసి చంపేశారని టీఎంసీ ఆరోపించింది. మూడంచెలున్న పంచాయతీల్లో 73,887 సీట్లకు ఎన్నికలు జరిగాయి. 2 లక్షల మంది అభ్యర్థులు పోటీ పడ్డారు.

పార్టీల పరస్పర ఆరోపణలు

ఎన్నికల్లో హింసకు మీరు కారణమంటే మీరేనని బీజేపీ, టీఎంసీలు ఒకరినొకరు నిందించుకున్నాయి. ఈ స్థాయిలో హింస చెలరేగితే కేంద్ర బలగాలు ఏం చేస్తున్నాయని టీఎంసీ మంత్రి శశిపంజా ప్రశ్నించారు. కేంద్ర బలగాలు ఎందుకు మోహరించాయని, టీఎంసీ కార్యకర్తల్ని హత్య చేస్తూ ఉంటే ఆ బలగాలు ఏం చేస్తున్నాయని నిలదీశారు. మరోవైపు రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష బీజేపీ నేత సువేందు అధికారి రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రపతి పాలనలో ఎన్నికలు స్వేచ్ఛగా జరుగుతాయని అన్నారు. ఈ ఘర్షణలకు టీఎంసీ కారణమంటూ బీజేపీ చేసిన ఆరోపణల్ని తోసిపుచ్చారు. హింసకు తామే కారణమైతే అంత మంది టీఎంసీ కార్యకర్తలు ఎందుకు చనిపోతారని ప్రశ్నించారు. పశ్చిమ బెంగాల్‌లో బాంబుల సంస్కృతి భారత ప్రజాస్వామ్యానికి మాయని మచ్చలా మారిందని, అంతర్జాతీయంగా దేశం పరువు పోతోందని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ ఆందోళన వ్యక్తం చేశారు. హత్యలు చేయడం ద్వారా అధికారంలోకి రావచ్చని మమత భావిస్తున్నారని ఆరోపించారు. హత్యల కారణంగా ఎన్నికల్ని రద్దు చేయాలని విజ్ఞప్తి చేస్తూ హైకోర్టులో కాంగ్రెస్ నాయకుడు కౌస్తవ్ బగ్చి ఒక పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలంటూ కలకత్తా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కోరారు.

స్నేక్ ఐల్యాండ్ విముక్తి కీలక పరిణామం

కీవ్: రష్యా–ఉక్రెయిన్ యుద్ధం 500వ రోజుకు చేరుకున్న వేళ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ శనివారం స్నేక్ ఐల్యాండ్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన స్నేక్ ఐల్యాండ్ విముక్తికి పోరాడిన ఉక్రెయిన్ సైనికులను సన్మానించారు. రష్యాతో జరుగుతున్న యుద్ధంలో స్నేక్ ఐల్యాండ్ విముక్తి కీలక పరిణామమన్నారు. ఆక్రమణకు గురైన ప్రతి అంగుళాన్ని తిరిగి స్వాధీనం చేసుకుంటామనేందుకు ఈ ఘటనే ప్రబల తార్కాణమని వీడియో విడుదల చేశారు. ఈ వీడియో ఏరోజు రికార్డయిందో తెలియలేదు. జెలెన్‌స్కీ శనివారం తుర్కియేలో ఉన్నారు. గత ఏడాది ఫిబ్రవరి 24వ తేదీన రష్యా బలగాలు ఈ ఐల్యాండ్‌ను ఆక్రమించుకోగా ఉక్రెయిన్ జూన్ 30న తిరిగి స్వాధీనం చేసుకుంది. కాగా, లీమాన్ పట్టణంలో శనివారం రష్యా రాకెట్ దాడిలో ఎనిమిది మంది మరణించారని ఉక్రెయిన్ తెలిపింది.



హరియాణాలోని మదినా గ్రామ పంట పొలంలో నాట్లు వేస్తున్న కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ. శనివారం ఉదయం దాదాపు రెండున్నర గంటలపాటు రైతులతోనే గడిపారు. వ్యవసాయ కూలీలతో కలిసి భోజనం చేశారు. వారి సమస్యలు అడిగి తెల్సుకున్నారు.

మిలీనియల్స్ అబద్ధాల్లో మొనగాళ్లు

ప్లే స్టార్ సర్వేలో ఆసక్తికర విషయాలు వెల్లడి

న్యూయార్క్: అబద్ధాలు ఎవరు చెబుతారు? ఎందుకు చెబుతారు? అనే విషయాలపై జరిగిన ఓ సర్వేలో పలు ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. మిగతా వారితో పోలిస్తే మిలీనియల్స్ ఎక్కువ అబద్ధాలు చెబుతారట..! అదేవిధంగా, మహిళల కంటే పురుషులే ఎక్కువగా అబద్ధాలు చెబుతారట! ఆఫీసులో అవమానాల నుంచి తప్పించుకునేందుకు బాస్‌కు అబద్ధాలు చెబుతామంటూ ఎక్కువ మంది సమాధానమివ్వడం విశేషం. ఆన్‌లైన్ కేసినో 'ప్లే స్టార్'జరిపిన ఓ సర్వేలో ఇవి వెల్లడయ్యాయి. అమెరికాలోని కొలరాడో, ఇలినాయీ, న్యూజెర్సీ, న్యూయార్క్, పెన్సిల్వేనియా, టెన్నెసీ, విస్కాన్సిన్ రాష్ట్రాలకు చెందిన కొందరిపై ప్లేస్టార్ సర్వే చేపట్టింది. వీరిలో సగం మహిళలు కాగా, మిగతా సగం పురుషులు. పలు వయస్సుల వారు వివిధ సందర్భాల్లో ఎలా అబద్ధాలు చెబుతారో నమోదు చేసింది. ఈ విషయంలో 1981–1996 సంవత్సరాల మధ్య పుట్టిన మిలీనియల్స్ మొదటి స్థానంలో నిలిచారు. ఈ వయస్సు వారిలో 13 శాతం మంది రోజులో ఒక్కసారైనా అబద్ధం చెబుతామంటూ ఒప్పుకున్నారు. అదే బేబీ బూమర్స్..1946–1964 సంవత్సరాల మధ్య పుట్టిన వారిలో ఇది రెండు శాతమే ఉంది. ఈ విషయంలో 1997–2021ల మధ్య జన్మించిన జనరేషన్ జెడ్, 1965–1980 మధ్య పుట్టిన జనరేషన్ ఎక్స్ వారి ప్రవర్తన ఒకే విధంగా ఉండటం గమనార్హం. ఈ రెండు గ్రూపుల వారిలో కేవలం 5 శాతం మంది రోజూ కనీసం ఒక్కసారి అబద్ధమాడుతామని చెప్పారు.

పురుషులు అబద్ధాల్లో ముందు

మహిళలతో పోలిస్తే సోషల్ మీడియాలో పురుషులు 10% ఎక్కువగా అబద్ధాలు చెబుతుంటారని సర్వే గుర్తించింది. రోజులో ఒక్క సారైనా అబద్ధం చెబుతామని మహిళల్లో 23 శాతం మంది ఒప్పుకోగా, అదే పురుషుల్లో ఇది 26 శాతంగా ఉండటం విశేషం. ఎదుటి వాళ్లు చెప్పేది అబద్ధమా కాదా అనే విషయాన్ని 97% మంది వరకు గుర్తించలేకపోతున్నారని కూడా సర్వే గుర్తించింది. అదేవిధంగా, చెప్పిన ప్రతి అబద్ధమూ హానికరం కాదన్న విషయం సర్వేలో వెల్లడైంది. అవమానకర పరిస్థితుల నుంచి తప్పించుకునేందుకంటూ 58 శాతం మంది, గోప్యతను కాపాడుకునేందుకు 42% మంది, ఇతరులకు ఇబ్బంది రాకూడదని 42% మంది అబద్ధమాడుతామని చెప్పడం విశేషం.



ఎందుకు అబద్ధం?

సర్వేలో పాల్గొన్న మిలీనియల్స్‌లో మూడో వంతు మంది ఈ ఏడాదిలో రెజ్యూమెలో వివరాలను తారుమారు చేసినట్టుగా అంగీకరించారు. పని చేసే ప్రాంతంలో అవమానకర పరిస్థితుల నుంచి తప్పించుకునేందుకు బాస్‌కు అబద్ధాలు చెబుతామంటూ మిలీనియల్స్‌లో ప్రతి అయిదుగురిలో ఇద్దరు అంగీకరించారు. ఇంకా సోషల్ మీడియాలో కూడా. ఎదుటి వారి దృష్టిలో పడేందుకు అబద్ధాలు చెబుతామంటూ మిలీనియల్స్‌లో 23 శాతం మంది, జెడ్ జనరేషన్‌లో 21 శాతం మంది అంగీకరించారని ప్లే స్టార్ సర్వేలో తేలింది. మిలీనియల్స్‌లో మెజారిటీ మంది దృష్టంతా డబ్బు, కీర్తి ప్రతిష్టల సంపాదనపైనే ఉంటుందని 2012లో పర్సనాలిటీ అండ్ సోషల్ సైకాలజీ జర్నల్‌లో ప్రచురించిన అధ్యయనం కూడా చెప్పిందని ప్లే స్టార్ గుర్తు చేసింది. అయితే ఇందుకు విరుద్ధంగా, సర్వేలో పాల్గొన్న 79 శాతం మంది ఆన్‌లైన్‌లో ఎన్నడూ మోసం చేయలేదని చెప్పుకున్నారని సర్వే తెలిపింది. మిగతా జనరేషన్స్ వాళ్లు మాత్రం నిజాయతీయే ఉత్తమమని భావిస్తున్నారు. సోషల్ మీడియాలో ఈ ఏడాది పూర్తి స్థాయిలో నిజాయతీగా ఉంటామంటూ జనరేషన్ ఎక్స్‌కు చెందిన ప్రతి 10 మందిలో 9 మంది, బేబీ బూమర్స్ జనరేషన్‌కు చెందిన ప్రతి అయిదుగురిలో నలుగురు సమాధానమిచ్చారు.

ఏసీ రైళ్లలో తగ్గనున్న చార్జీలు


న్యూఢిల్లీ: వందేభారత్ ఎక్స్‌ప్రెస్ సహా 50 శాతం కంటే తక్కువ ఆక్యుపెన్సీ ఉండే అన్ని రైళ్లలో ఏసీ చైర్ కార్, ఎగ్జిక్యూటివ్ క్లాస్‌ల చార్జీలను 25 శాతం మేర తగ్గించనున్నట్లు రైల్వే బోర్డు శనివారం తెలిపింది. అనుభూతి, విస్టాడోమ్ కోచ్‌లు సహా ఏసీ సౌకర్యం ఉండే అన్ని రైళ్లకు ఇది వర్తిస్తుందని వివరించింది. ఇతర వాహన ప్రయాణ చార్జీలను బట్టి కూడా రాయితీని నిర్ణయిస్తామని పేర్కొంది. వనరులను గరిష్ట స్థాయిలో వినియోగించుకునేందుకు వీలుగా ఏసీ కోచ్‌ల్లో ప్రయాణాలపై డిస్కౌంట్ పథకాలను ప్రకటించే అధికారాన్ని జోనల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్లకు అప్పగించాలని రైల్వేశాఖ నిర్ణయించిందని కూడా వివరించింది. 'ప్రాథమిక ఛార్జీపై గరిష్ఠంగా 25 శాతం వరకు రాయితీ ఉంటుంది. రిజర్వేషన్ ఛార్జ్, సూపర్ ఫాస్ట్ సర్‌చార్జ్, జీఎస్‌టీ మొదలైన తదితర ఛార్జీలు అదనం. ఆక్యుపెన్సీ ఆధారంగా ఏదైనా లేదా అన్ని తరగతులలో డిస్కౌంట్ అందించవచ్చు'అని రైల్వే బోర్డు పేర్కొంది. 'గత 30 రోజుల్లో 50 శాతం కంటే తక్కువ ఆక్యుపెన్సీ ఉన్న కొన్ని సెక్షన్లలోని రైళ్లలో విభాగాల వారీగా రాయితీ ఉంటుంది. డిస్కౌంట్ పథకం తక్షణం అమల్లోకి వస్తుంది. ఇప్పటికే బుక్ చేసుకున్న ప్రయాణికులకు ఛార్జీల వాపస్ ఉండదు'అని రైల్వే బోర్డు స్పష్టం చేసింది. ఆక్యుపెన్సీ తక్కువగా ఉండే, కొన్ని తరగతులకు ఫ్లెక్సీ ఫేర్ అమల్లో ఉన్న కొన్ని రైళ్లకు ఈ రాయితీ పథకం వర్తించదు. పండగలు, సెలవు రోజుల్లో ప్రత్యేకంగా నడిపే రైళ్లల్లో రాయితీ ఉండదు. రాయితీ స్కీమ్ వందేభారత్ రైళ్లకు కూడా వర్తిస్తుందని రైల్వే అధికారి ఒకరు తెలిపారు.

మణిపూర్‌లో మళ్లీ హింస

ఇంఫాల్: మణిపూర్‌లో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. 150–200 మంది ఉన్న అల్లరి మూక కంగ్లా ఫోర్ట్ సమీపంలో మహాబలి రోడ్డుపై పార్క్ చేసి ఉన్న వాహనాలకు శనివారం నిప్పు పెట్టారు. పోలీసుల ఆయుధాలను తీసుకువెళ్లాలని ప్రయత్నించారు. అల్లరిమూకను అదుపు చేయడానికి పోలీసులు జరిపిన కాల్పుల్లో పలువురు గాయపడ్డారు. ఆ తర్వాత ఆర్మీ రంగంలోకి దిగి అల్లరి మూకల్ని చెదరగొట్టింది. పలు జిల్లాల్లో అల్లరిమూకలకి, భద్రతా బలగాలకి మధ్య ఎదురు కాల్పులు జరిగినట్టు వార్తలు వస్తున్నాయి. గత రెండు రోజుల్లో బిష్ణుపూర్ జిల్లాలో జరిగిన జాతుల మధ్య ఘర్షణల్లో ఒక టీనేజర్, ఒక పోలీసు కమెండో సహా నలుగురు మృతి చెందారు. మెయిటీ వర్గం తమకు ఎస్టీ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ ప్రదర్శన నిర్వహించిన దగ్గర్నుంచి మణిపూర్‌లో హింస భగ్గుమంటోంది.

ప్రజాసేవకు వయస్సుతో సంబంధమేంటి?

రిటైరవ్వాలన్న అజిత్ సలహాపై శరద్ పవార్ వ్యాఖ్య



ముంబై: క్రియాశీలక రాజకీయాల నుంచి రిటైరవ్వాలంటూ అన్న కొడుకు అజిత్ పవార్ ఇచ్చిన సలహాను ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్ కొట్టి పారేశారు. పార్టీ శ్రేణులు తన నాయకత్వం కోరుతున్నంత కాలం రాజకీయాల్లో కొనసాగుతానన్నారు. 83ఏళ్ల శరద్ ఇక రిటైరయ్యే సమయం వచ్చిందంటూ అజిత్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించగా..'ప్రధాని అయినప్పుడు మొరార్జీ దేశాయ్ వయసెంతో తెలుసా? నేను ప్రధాని కావాలని గానీ, మంత్రినవ్వాలని గానీ లేదు. ప్రజలకు సేవ చేయాలనే కోరుకుంటున్నా. నన్ను రిటైర్ అవ్వమని చెప్పడానికి వాళ్లెవరు? నేను ఇంకా పని చేయగలను' అని అన్నారు. 'నేను అలసి పోలేదు, రిటైర్ కాలేదు'అన్న మాజీ ప్రధాని వాజ్‌పేయి మాటలను ఆయన గుర్తు చేశారు. ఈ మేరకు ఇండియా టుడే మరాఠీ డిజిటల్ న్యూస్ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. సొంత కొడుకు కాదు కాబట్టే శరద్ పవార్ తనను పట్టించుకోలేదన్న అజిత్ వ్యాఖ్యలకు ఆయన స్పందిస్తూ.. 'కుటుంబ వ్యవహారాలు మాట్లాడదలుచుకోలేదు. ఎన్సీపీకి మంత్రివర్గంలో ఎప్పుడు అవకాశం లభించినా అజిత్‌కే అవకాశం ఇచ్చానన్నారు. అజిత్‌ను మంత్రిగా, డిప్యూటీ సీఎంగా చేశానన్నారు.

అబద్ధాల బజార్‌లో దోపిడీ దుకాణం

కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు



బికనేర్: అవినీతి, అక్రమాలకు మరో రూపమే కాంగ్రెస్ పార్టీ అంటూ ప్రధాని నరేంద్ర మోదీ మరోమారు ఆ పార్టీపై నిప్పులు చెరిగారు. అబద్ధాల బజార్‌లో దోపిడీ దుకాణమే కాంగ్రెస్ అన్నారు. ప్రజాగ్రహంతో రాజస్తాన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెదిగిపోవడం ఖాయమని చెప్పారు. విద్వేష బజార్‌లో ప్రేమ దుకాణం అంటూ కాంగ్రెస్ నేత రాహుల్ చేసే వ్యాఖ్యలపై ఆయన ఈ సెటైర్ వేశారు. శనివారం ప్రధాని బికనేర్ జిల్లా నౌరంగ్‌దేశార్‌లో జరిగిన ర్యాలీలో మాట్లాడారు. అవినీతి, నేరాలు, బుజ్జగింపు రాజకీయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మారుపేరుగా మారిందని ఆరోపించారు. 'మహిళలపై నేరాల్లో, అత్యాచార ఘటనల్లో రాజస్తాన్ అగ్రస్థానంలో నిలిచింది. ఇక్కడ రక్షకులే వేటగాళ్లుగా మారారు. హత్యలు, అత్యాచార నిందితులను రక్షించుకోవడంలో మొత్తం ప్రభుత్వం నిమగ్నమై ఉంది'అని ప్రధాని విమర్శించారు. 'కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే, దేశాన్ని గుల్ల చేస్తుంది. అధికారం నుంచి దిగిపోతే విమర్శలతో దేశం ప్రతిష్టను మంటగలుపుతుంది. బీజేపీ కార్యకర్తలు దేశం కోసం సర్వస్వం త్యాగం చేస్తే కాంగ్రెస్ నేతలు విదేశాలకు వెళ్లి దేశం పరువు తీస్తారు' అని ఆరోపించారు. 'రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు అంతా సిద్ధమైంది. ఇప్పటికే కొందరు మంత్రులు, శాసనసభ్యులు ప్రభుత్వ బంగళాలను ఖాళీ చేసి సొంతిళ్లకు మకాం మార్చినట్లు నాకు సమాచారమొచ్చింది. రాబోయే ఎన్నికల్లో ఓటమిపై కాంగ్రెస్ నేతలకు మాత్రమే నమ్మకం కుదిరింది' అని ఎద్దేవా చేశారు.

టేకాఫ్ కష్టమని దింపారు

మాడ్రిడ్: టేకాఫ్ తీసుకోవడానికి వీల్లేనంత ఎక్కువ బరువుందని 19 మంది ప్రయాణికులను విమానం నుంచి దించేశారు..! ఈ ఘటన స్పెయిన్‌లో చోటుచేసుకుంది. స్పెయిన్‌లోని లాంజారోట్ నుంచి యూకేలోని లివర్‌పూల్‌కు ఈజీ జెట్‌కు చెందిన విమానం బుధవారం రాత్రి 9.45కు బయలుదేరాల్సి ఉంది. విమానంలో బరువు ఎక్కువగా ఉండటానికి తోడుగా రన్‌వే పొడవు తక్కువగా ఉండటం, అననుకూల వాతావరణ పరిస్థితులతో టేకాఫ్ కష్టంగా ఉందంటూ పైలట్ ప్రకటించారు. టేకాఫ్ తీసుకోవడం ప్రమాదకరమంటూ వారికి తెలిపారు. దీనికి ఏకైక పరిష్కారం బరువు కొద్దిగా తగ్గడమేనని వివరించారు. సుమారు 20 మంది ప్రయాణికులు స్వచ్ఛందంగా దిగిపోతే వారికి బహుమానంగా 500 పౌండ్లు ఇస్తామని ప్రకటించారు. తర్వాత విమానంలో పంపిస్తామని సర్దిచెప్పి 19 మంది ప్రయాణికులను విమాన సిబ్బంది కిందికి దింపారు. దీంతో, రెండు గంటల ఆలస్యంగా విమానం బయలుదేరింది.

మధ్యప్రదేశ్‌లో మరో వికృత చేష్ట

ఓ వ్యక్తితో బలవంతంగా కాళ్లు నాకిస్తున్న వీడియో వైరల్



గ్వాలియర్: మధ్యప్రదేశ్‌లో మరో వికృత చేష్ట వెలుగుచూసింది. సిద్ధి జిల్లాలో ఓ వ్యక్తిపై మరో వ్యక్తి మూత్ర విసర్జన చేసిన ఘటనను మరవకమునుపే ఈ ఘటన బయటకు వచ్చింది. కదులుతున్న వాహనంలో ఒక వ్యక్తితో ఇద్దరు వ్యక్తులు బలవంతంగా అరికాళ్లు నాకించారు. వ్యక్తిగత వైరం నేపథ్యంలో జరిగిన తాజా ఘటనపై పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో శుక్రవారం నుంచి సోషల్ మీడియాలో వైరలవుతోంది. కదులుతున్న వాహనంలో గోలూ గుర్జర్ అనే వ్యక్తి మరో వ్యక్తిని పదేపదే కొట్టడం, దూషిస్తూ అతడితో బలవంతంగా అరికాళ్లు నాకించడం ఉన్నాయి. అతడు చెప్పినట్లుగానే గోలూ గుర్జర్‌ను బాధితుడు పొగిడాడు. మరో వీడియో క్లిప్‌లో గోలూ గుర్జర్ చెప్పుతో బాధితుడి మొహంపై కొడుతున్నట్లుగా ఉంది. ఈ ఘటనకు సంబంధించి బాధితుడి కుటుంబం ఫిర్యాదు మేరకు గోలూ గుర్జర్, సుదీప్ గుర్జర్ అనే వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులు, బాధితుడు దబ్రా పట్టణానికి చెందిన వారేనని పోలీసులు తెలిపారు. బాధితుడు మొహ్సిన్ ఖాన్ మే 21వ తేదీన గోలూ గుర్జర్‌ను కొట్టాడని గ్వాలియర్ పోలీసుఅధికారి రాజేశ్ చందేల్ చెప్పారు. దాడిపై గోలూ దబ్రా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడన్నారు. కక్షగట్టిన గోలూ గుర్జర్ తన వారితో కలిసి జూన్ 30న ఖాన్‌ను నిర్బంధించి, దాడికి దిగినట్లు చెప్పారు.

ఇరు'సేన'లకూ నోటీసులు

- వారంలోగా బదులివ్వాలి: స్పీకర్
- నోటీసులందుకున్న 40 మంది షిండే వర్గం, 14 మంది ఉద్ధవ్ వర్గం ఎమ్మెల్యేలు

ముంబై: అనర్హత పిటిషన్ల వ్యవహారంలో శివసేన షిండే వర్గానికి చెందిన 40 మంది, యూబీటీ వర్గానికి చెందిన 14 మంది ఎమ్మెల్యేలకు నోటీసులిచ్చినట్టు మహారాష్ట్ర స్పీకర్ రాహుల్ నర్వేకర్ శనివారం వెల్లడించారు. వారిపై దాఖలైన అనర్హత పిటిషన్లకు ఏడు రోజుల్లోగా బదులివ్వాల్సిందిగా కోరినట్టు వివరించారు. వీరిలో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, యూబీటీ వర్గం నాయకుడు ఉద్ధవ్ ఠాక్రే తదితరులున్నారు. గతేడాది శివసేనలో చీలిక అనంతరం ఎమ్మెల్యేగా ఎన్నికైన ఎంబీటీ వర్గానికి చెందిన రుతుజా లాట్కేకు నోటీసులు ఇవ్వలేదు. శివసేన నియమావళి తాలూకు ప్రతిని కేంద్ర ఎన్నికల సంఘం నుంచి అందుకున్నట్టు, షిండేతో పాటు 16 మంది ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా దాఖలైన అనర్హత పిటిషన్లపై విచారణ త్వరలో మొదలవుతుందని స్పీకర్ శుక్రవారం వెల్లడించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. అయితే తమకింకా ఎలాంటి నోటీసులూ రాలేదని సేన ఎమ్మెల్యే, అధికార ప్రతినిధి సంజయ్ షిర్సత్ తెలిపారు. షిండే వర్గంపై తాము దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై వేగవంతంగా విచారణ జరిపేలా స్పీకర్‌ను నిర్దేశాలు జారీ చేయాలంటూ కొద్ది రోజుల క్రితం సేన (యూబీటీ) వర్గం సుప్రీంకోర్టును ఆశ్రయించడం తెలిసిందే. 'గత రెండు నెలలుగా ఈ విషయంలో స్పీకర్ ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదు. అందుకే సుప్రీంకోర్టు తలుపు తట్టాల్సి వచ్చింది' అని యూబీటీ నేత అర్వింద్ సావంత్ చెప్పారు.

సాక్షి
హైదరాబాద్
ఆదివారం । 9 । జులై । 2023

ప్రధానికి స్వాగతం.. వీడ్కోలు



వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా శనివారం హకీంపేట విమానాశ్రయంలో ప్రధాని నరేంద్ర మోదీకి సీఎస్ శాంతికుమారి, డీజీపీ అంజనీకుమార్, సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర, మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్ తదితరులు ఘనంగా స్వాగతం, వీడ్కోలు పలికారు.

– సాక్షి, మేడ్చల్ జిల్లా

న్యూస్‌రీల్

నేడు లష్కర్ బోనాలు



ముస్తాబైన అమ్మవారి దేవాలయం

రాంగోపాల్‌పేట్: సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి బోనాల జాతరకు సర్వం సిద్ధమైంది. ఆషాఢమాస జాతరలో భాగంగా ఆదివారం బోనాలు, సోమవారం రంగం కార్యక్రమం జరగనున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జీహెచ్ఎంసీ, విద్యుత్, జలమండలి, ఆర్అండ్‌బీ తదితర శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టాయి. ఈ సందర్భంగా మహంకాళి దేవాలయాన్ని విద్యుద్దీపాలు, పూలు, పండ్లతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఉదయం 3.30 గంటలకు అమ్మవారికి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కుటుంబ సమేతంగా తొలిపూజ, హారతిలో పాల్గొంటారు.

నేడు బ్రాహ్మణుల బ్రహ్మ గర్జన

నాగోలు: బ్రాహ్మణుల బ్రహ్మగర్జన నేడు సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం గ్రౌండ్స్ నిర్వహిస్తున్నట్లు బ్రహ్మ గర్జన చైర్మన్ వెన్నంపల్లి జగన్మోహన్‌శర్మ, వైస్ చైర్మన్ తులసి శ్రీనివాస్ తెలిపారు. శనివారం కొత్తపేటలో ఏర్పాటు చేసి సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి బ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనం ప్రారంభమవుతుందని తెలిపారు. బహిరంగసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వివిధ పార్టీ నాయకులు, సంఘ ప్రముఖులు ఇతర నాయకులు విచ్చేస్తున్నారని తెలిపారు. బ్రాహ్మణులంతా అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

శేఖర్ అవార్డుకు కార్టూనిస్ట్ శంకర్ ఎంపిక

లక్డీకాపూల్: కార్టూనిస్ట్ శేఖర్ మెమోరియల్ అవార్డుకు కార్టూనిస్ట్ పామర్తి శంకర్ ఎంపికయ్యారు. ఈ అవార్డు కింద రూ.10 వేలు నగదు, షీల్డ్ బహూకరించనున్నారు. ఈ నెల16న సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో శంకర్‌కు అవార్డును ప్రదానం చేయనున్నట్లు శేఖర్ మిత్రులు, కుటుంబసభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

గిరిజన గురుకులాల్లో ఇంటర్ స్పాట్ అడ్మిషన్లు

మేడిపల్లి: రంగారెడ్డి, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల పరిధిలోని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల్లో ఇంటర్ మొదటి సంవత్సరం (2023–24)లో మిగిలిన సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు స్వీకరించనున్నట్లు రీజినల్ కోఆర్డినేటర్ కల్యాణి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10న బాలికల కోసం రీజినల్ కోఆర్డినేటర్ కార్యాలయం రాజేంద్రనగర్, 11న కొత్తూరు బాలుర కళాశాల నాదర్‌గుల్ వద్ద ఉదయం 11 గంటల లోపు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

జోహార్.. వైఎస్సార్



సంక్షేమ పథకాల సారథి, పేదల పాలిట పెన్నిధి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని శనివారం నగరంలోని పంజగుట్ట జంక్షన్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత అంజన్‌కుమార్ యాదవ్, ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్లీపరే.. సో బెటర్

- లగ్జరీ బస్సుల్లో సీటర్ కంటే స్లీపర్‌కే ప్రయాణికుల మొగ్గు
- అభిబస్ సర్వేలో వెల్లడి

సాక్షి, సిటీబ్యూరో: దూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు సీటర్ బస్సుల కంటే స్లీపర్ బస్సుల వైపే మొగ్గు చూపుతున్నారు. 500 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ఉండి, కనీసం అయిదారు గంటలకు పైగా ప్రయాణం చేయాల్సివచ్చినప్పుడు చాలా మంది సూపర్ లగ్జరీ బస్సుల్లో స్లీపర్‌నే ఎంపిక చేసుకుంటున్నట్లు అభిబస్ నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. గత వేసవిలో వివిధ నగరాల మధ్య సుమారు 3600 మంది ప్రయాణికులతో అభిబస్ సర్వేను చేపట్టింది. వారిలో 66 శాతం మంది స్లీపర్ సదుపాయం ఉన్న బస్సుల్లోనే ప్రయాణం చేసినట్లు వెల్లడించింది. మరోవైపు ప్రతి ఏడుగురు ప్రయాణికుల్లో ఒకరు బస్సు ప్రయాణం చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. భారీగా పెరిగిన విమాన చార్జీలు, రైళ్లల్లో బెర్తులు లభించకపోవడం, వందల సంఖ్యలో వెయిటింగ్ లిస్టు తదితర కారణాలతో బస్సు ప్రయాణాలకు డిమాండ్ పెరిగింది. విమాన చార్జీల దృష్ట్యా 28 శాతం మంది, రైళ్లలో నిర్ధారిత (కన్‌ఫర్మ్) టికెట్లు లభించకపోవడం వల్ల 39 శాతం మంది ప్రయాణికులు బస్సుల వైపు మళ్లుతున్నారు. దీంతో వారు సీటర్ కంటే స్లీపర్ బస్సుల్లోనే ప్రయాణం చేస్తున్నారు. బెంగళూరు–చెన్నై, హైదరాబాద్‌- చెన్నై, హైదరాబాద్- బెంగళూరు, హైదరాబాద్- వైజాగ్ వంటి దూరప్రాంతాలకు రాకపోకలు సాగించే వారు స్లీపర్‌లలో ప్రయాణం చేస్తున్నారు.

కోవిడ్‌తో డిమాండ్ పెరిగింది : రోహిత్‌శర్మ, సీవోవో, అభిబస్

కోవిడ్ మహమ్మరి ప్రజల జీవనశైలిలో అనేక మార్పులను తెచ్చింది. చాలామంది ప్రయాణికులు సౌకర్యవంతమైన ప్రయాణాన్నే ఇష్టపడుతున్నారు. 15 నుంచి 21 ఏళ్ల వయసు యువత 20 శాతం మంది సీటర్ బస్సులను ఇష్టపడుతుండగా, 30 నుంచి 45 ఏళ్ల వయసున్న ప్రయాణికులు 71 శాతం వరకు స్లీపర్ సదుపాయాన్ని కోరుకుంటున్నారని సర్వేలో తేలింది.

ట్రాఫిక్ పోలీసులపై మందుబాబుల దాడి

బంజారాహిల్స్: డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులపై మందుబాబులు దుర్భాషలాడటమే కాకుండా దాడికి పాల్పడిన ఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. బంజారాహిల్స్ ట్రాఫిక్ విభాగంలో పనిచేస్తున్న సీఐ కె.రామిరెడ్డి, కానిస్టేబుళ్లు రాజేష్, సోహన్‌లాల్, హోంగార్డు నితీష్ శనివారం తెల్లవారుజామున ఒంటిగంటకు బంజారాహిల్స్ రోడ్ నెం 2లోని పార్క్ హయత్ హోటల్ ముందు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. అదే సమయంలో టీఎస్ 08 జీసీ 0909 క్రెటా కారులో వచ్చిన డ్రైవర్‌కు బ్రీత్ ఎనలైజర్ టెస్ట్ చేసేందుకు పోలీసులు ప్రయత్నించగా.. డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తి అభ్యంతరం వ్యక్తం చేస్తూ దుర్భాషలాడాడు. కారులో ఉన్న మిగతా ముగ్గురూ కిందకు దిగి పోలీసులను దూషించడంతో పాటు దాడికి పాల్పడ్డారు. డీడీ టెస్ట్‌కు నిరాకరించారు. మద్యం మత్తులో ఉన్న వీరు తమ విధులకు ఆటంకం కలిగించారని చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో సీఐ రామిరెడ్డి పేర్కొన్నారు. పోలీసుల దర్యాప్తులో కారు డ్రైవ్ చేస్తున్న వ్యక్తి రామంతపూర్‌నకు చెందిన రంగనాథ్‌రెడ్డి, అంబర్‌పేటకు చెందిన గౌతంరెడ్డిలుగా గుర్తించారు. వీరిపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కొత్త కమిషనర్‌కు పరీక్షా సమయం

ఓవైపు ప్రజా సమస్యలు.. మరోవైపు ప్రాజెక్టుల పనులు

- వీటిని తీర్చేదెట్లా.. వాటికినిధులెలా?
- ఎన్నికల నిర్వహణా కష్టమే



సాక్షి, సిటీబ్యూరో: అసలే ఎన్నికల సమయం. ఓవైపు విద్యుద్దీపాలు వెలగక నగరంలో అంధకారం. ఎన్నాళ్లయినా, ఎన్నేళ్లయినా, ఎన్ని కోట్లు వెచ్చిస్తున్నా తీరని చెత్త సమస్యలు. దోమల సంగీతాలు. ఇవి ప్రజల నుంచి నేరుగా అందుతున్న ఫిర్యాదులు. మరోవైపు వేలకోట్లతో చేపట్టిన వివిధ ప్రాజెక్టుల పనులకు ఖజానాలో నిధుల్లేవు. సిబ్బంది జీతాల చెల్లింపులకే నెలనెలా తిప్పలు తప్పడం లేదు. వివిధ ప్రాజెక్టుల పనుల కోసం ఇప్పటికే అప్పులు భారీగా పెరిగిపోవడంతో వాటి వడ్డీలకే ఏటా దాదాపు రూ.400 కోట్లు చెల్లించాల్సి వస్తోంది. ఇక ఈ ఆర్థిక సంవత్సరం ప్రభుత్వ లక్ష్యాలకనుగుణంగా చేయాల్సిన పనులకూ వేల కోట్లు కావాలి. వాటికి ప్రభుత్వం నుంచి నిధులందితే తప్ప చేపట్టే పరిస్థితి లేదు. ఆదాయ వనరులూ పెద్దగా కనిపించడం లేదు. బల్దియాలో ప్రధాన ఆదాయ వనరు ఆస్తిపన్ను. ఎర్లీబర్డ్ ద్వారా రాయితీని వినియోగించుకొని, అధికారుల ఒత్తిళ్లతో ఇప్పటికే చాలామంది చెల్లించడంతో సింహభాగం ఇప్పటికే వసూలయ్యాయి. మిగతా వారు ఆర్థిక సంవత్సరం చివరలో చెల్లించేందుకే మొగ్గు చూపుతారు. కొత్తగా ఏర్పాటైన వార్డు ఆఫీసులకు ఫిర్యాదుల తాకిడి పెరగనుంది. వాటిని సత్వరం పరిష్కరించాల్సిందిగా మంత్రి కేటీఆర్‌నుంచి ఆదేశాలున్నాయి. ఈ నేపథ్యంలో కొత్త కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన రోనాల్డ్‌రాస్‌కు ఇది పరీక్షా సమయమేనని చెప్పక తప్పదు.

నిర్వహణ పనుల బకాయిలు రూ.900 కోట్లు..

ఇంజినీరింగ్ నిర్వహణ పనులు సకాలంలో చేయకపోతే ప్రజల నుంచి విమర్శలు తప్పవు. ఇప్పటికే నిర్వహణ పనులు చేసిన కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బకాయిలు రూ.900 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఇతరత్రా పనుల బకాయిలు మరో రూ. 600 కోట్లు ఉన్నట్లు సమాచారం. దీంతో డీసిల్టింగ్, సీసీరోడ్లు, నాలాల మరమ్మతుల వంటి పనులు కుంటుపడ్డాయి.

ప్రాజెక్టు పనులకూ నిధులు కావాలి..

వివిధ ప్రాజెక్టుల కింద చేయాల్సిన పనులకూ భారీ నిధులు కావాల్సి ఉంది. ఎస్సార్‌డీపీ మొదటిదశలోని 13 పనులు పూర్తి చేసేందుకు రూ.3512 కోట్లు ఖర్చు కానుంది. సీఆర్ఎంపీ కింద 811 కి.మీ. మేర మొదటి దశ పనులకు అంచనా వ్యయం దాదాపు రూ.1800 కోట్లు కాగా, ఇప్పటి వరకు దాదాపు రూ.1100 కోట్లు ఖర్చు చేశారు. రెండో దశలో చేపట్టాల్సిన 722 కి.మీ. పనులకు దాదాపు మరోరూ. 900 కోట్లు ఖర్చు కానుంది. ఎస్ఎన్‌డీపీ పనుల అంచనా వ్యయం దాదాపు రూ.985 కోట్లు కాగా, రూ.650 కోట్లు బ్యాంకు రుణంగా తీసుకున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం మరో రూ.227 కోట్ల వ్యయమయ్యే 18 పనులు చేపట్టాలనేది లక్ష్యం. ఈ నేపథ్యంలో ఓవైపు ప్రజా సమస్యల పరిష్కారం, ప్రాజెక్టుల పనులు పూర్తి చేయడం ఈజీ కాదు.

ఎన్నికల నిర్వహణ కష్టమే..

జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఉన్న వారే హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారిగా వ్యవహరించడం ఆనవాయితీ. ఎన్నికల నిర్వహణకు వేల మంది సిబ్బందిని సమకూర్చుకోవడం, ఓటర్ల జాబితాలు సవ్యంగా ఉండేలా, అవకతవకలకు తావులేకుండా ఎన్నికలను నిర్వహించడం కూడా కష్టమేననే అభిప్రాయాలున్నాయి.

ప్రభుత్వ భవనాల ఆస్తిపన్ను రికార్డుల్లోనే..

జీహెచ్ఎంసీకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ భవనాలకు సంబంధించిన ఆస్తిపన్ను రూ.5931 కోట్లు రావాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5560 కోట్లు, కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.371 కోట్లు రావాల్సి ఉంది. ఇవి రికార్డుల్లోనే తప్ప ఏళ్ల తరబడి వసూలు కావడం లేదు.

అలలపై సమరాంగణం

- జాతీయ స్థాయి పోటీలకు వేదికైన హుస్సేన్‌సాగర్
- గవర్నర్ చేతుల మీదుగా ట్రోఫీల ప్రదానం నేడు



సాక్షి, సిటీబ్యూరో: నగరంలోని హుస్సేన్‌సాగర్ ఈఎంఈ సెయిలింగ్ క్లబ్ వేదికగా వారం రోజులుగా కొనసాగిన ప్రతిష్టాత్మక 'హైదరాబాద్ సెయిలింగ్ వీక్' పోటీలు శనివారం ముగిశాయి. ఈఎంఈ సెయిలింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యాటింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, లేసర్ క్లాస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో నిర్వహించిన పోటీల్లో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల క్లబ్‌ల నుంచి దాదాపు వంద మంది సెయిలర్స్ పాల్గొన్నారు. చివరి రోజు శనివారం 10, 11, 12వ రేసులను పూర్తి చేశారు. లేజర్‌స్టాండర్డ్, లేజర్ రేడియల్, లేజర్ 4.7 విభాగాల్లో మొత్తం 12 రేసులను పూర్తి చేశామని ఈఎంఈ సెయిలింగ్ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. విజేతలకు గవర్నర్ ఆదివారం ట్రోఫీలను ప్రదానం చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా అర్జున అవార్డు గ్రహీత, రిటైర్డ్ కెప్టెన్ రాజేష్ చౌదరి మాట్లాడుతూ.. భారీగా వీచిన గాలిలో, తేలికపాటి గాలిలో కూడా నావికులు అద్భుత ప్రదర్శనను కనబరిచారన్నారు. చివరి రోజు 3 విభాగాల్లోన్ని రేసు ల్లో అద్వైత్ మీనన్, కోటేశ్వర్ రావు, కీర్తి తదితర సెయిలర్స్ తమ నైపుణ్యాలను ప్రదర్శించారని పేర్కొన్నారు.

వైఎస్సార్‌కు ఘన నివాళి



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా శనివారం బంజారాహిల్స్‌లోని 'సాక్షి' ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీఈఓ అనురాగ్ అగర్వాల్, డైరెక్టర్లు ఏఎల్ఎన్ రెడ్డి, వైఈపీ రెడ్డి, కేఆర్‌పీ రెడ్డి, జీఎం భాస్కర్‌రెడ్డి తదితరులు.

పిల్లలకు బండిస్తే.. ఇబ్బందే

గత నెలలో 203 మంది మైనర్ డ్రైవర్లపై చార్జీషీట్లు

- జూన్‌లో 2,818 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు
- 400 మంది మందుబాబులకు జైలు శిక్ష
- 44 మంది డ్రైవింగ్ లైసెన్స్‌లు రద్దు

సాక్షి, సిటీబ్యూరో: మద్యం మత్తులో వాహనాలు నడపడం, మైనర్లు డ్రైవింగ్ చేస్తుండటంతో రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే చార్జీషీట్లు దాఖలు చేయడంతో పాటు ఆయా వాహన యజమానులపై కూడా కేసులు నమోదు చేస్తున్నారు. గత నెలలో హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో 203 మంది మైనర్ డ్రైవర్లపై పోలీసులు చార్జీషీట్లు దాఖలు చేశారు. ఇందులో 195 మందికి న్యాయస్థానం సామాజిక సేవ చేయాలని ఆదేశించింది. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న 682 మంది, నంబరు ప్లేట్ సరిగా లేని 60 మంది, 25 మంది అనధికారిక వాహనదారులు, 106 వాహన యజమానులపై కూడా సిటీ పోలీసులు చార్జీషీట్లు దాఖలు చేసి, న్యాయస్థానంలో హాజరుపరిచారు. కోర్టు ఆయా ఉల్లంఘనదారులకు రూ.10,04,700 జరిమానా విధించింది.

2,818 డీడీ కేసులు..

జూన్‌లో సిటీ కమిషనరేట్ పరిధిలో 2,818 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. అంతకుక్రితం నెలలోని డీడీ కేసులతో కలిపి మొత్తం 4,321 డీడీ కేసులలో పోలీసులు చార్జీషీట్లు దాఖలు చేసి, నాంపల్లిలోని 8వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. ఇందులో 400 మంది మందుబాబులకు కోర్టు 1–7 రోజుల వరకు జైలు శిక్ష విధించగా.. మిగిలిన 3,921 మందికి రూ.93,19,500 జరిమానా విధించింది. అలాగే 44 మంది మందుబాబుల డ్రైవింగ్ లైసెన్స్‌లు రద్దు చేసింది.

ఓటరు నమోదులో సమస్యలా?

1950కు ఫోన్ కొట్టండి

- నివాసిత సంఘాల ప్రతినిధులు నమోదు దరఖాస్తులు తీసుకోవద్దు
- అది ఈఆర్‌ఓల బాధ్యత
- తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్



సాక్షి, సిటీబ్యూరో: ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంతో కీలకమైన ఓటు హక్కును అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ సూచించారు. కొత్త ఓటర్ల నమోదుతో పాటు ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు చేర్పులకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే 1950 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేస్తే తప్పనిసరిగా నిర్ణీత గడువులోపు సమస్యను పరిష్కరిస్తామన్నారు. రానున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని శనివారం గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీసు కమిషనరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో గేటెడ్ కమ్యూనిటీలు, నివాసిత సంక్షేమ సంఘాల (ఆర్‌డబ్ల్యూఏ) ప్రతినిధులతో పాటు జిల్లా ఎన్నికల అధికారులు (డీఈఓ), ఎన్నికల నమోదు అధికారుల (ఈఆర్‌ఓ)లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా పేర్లు నమోదు చేసుకునేలా చొరవ చూపాలని నివాసిత సంఘాల ప్రతినిధులను కోరారు. అయితే ఓటర్ల నమోదు కోసం సంబంధిత అధికారులు నిర్ణీత నమూనా ఫారాలను వారే స్వయంగా స్వీకరిస్తారని, అసోసియేషన్ల ప్రతినిధులు కొత్త ఓటర్ల నుంచి దరఖాస్తులు స్వీకరించకూడదని సూచించారు. ఓటర్లు ఎంతో సులభంగా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానం ద్వారా ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకునే వెసులుబాటు ఉందని తెలిపారు. కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితాలో ఏవైనా తప్పిదాలు ఉంటే వాటిని సరి చేసుకోవడం, చిరునామా మార్పు, పోలింగ్ శాతాన్ని పెంచాల్సిన ఆవశ్యకత తదితర అంశాలపై డీఈఓ, ఈఆర్‌ఓలకు అవగాహన కల్పించారు. సమావేశంలో అదనపు సీఈఓ లోకేష్ కుమార్, సంయుక్త సీఈఓ సర్ఫరాజ్ అహ్మద్, సైబరాబాద్ పోలీసు కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, అదనపు కమిషనర్ అవినాష్ మహంతి, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్ రోస్, రంగారెడ్డి కలెక్టర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.



Education

■ Free Handwriting Workshop for 8th, 9th and 10th Students Send <Name and Class> to Ph: 9248481331 [HA-14696]

■ One Sitting Pass Guaranty Join Direct 10th SSC Regular Private Inter One Sitting MBPC, MPC, BPC, MEC & CEC Brilliant College BHEL X Roads Chandanagar Ligampally. Ph: 9491677226 [H-780938]

HOME TUTION

■ NEET Physics Coaching by well Experienced Lecturer from A.P. Cell: 9866324681, P.Hanumantha Rao (P.H.R) [T-774100]

MUSIC & DANCE

■ Piano, Singing, Guitar, Violin, Flute, Harmonium, Keyflute, Keyboard, Veena, Sitar, Drums Kit, Saxophone. Ph: 9246341990 (WhatsApp) [H-780892]

Real Estate

■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, JKC రోడ్, భవాని & శక్తినగర్, మధురానగర్, అంజలి, కల్పతరువు, సొసైటీ, భావ్యం, జనచైతన్య & అన్ని వెంచర్లలో ప్లాట్లు అమ్మదలచిన వారు 9948779855 [G-6949]

■ Suchitra Circle Kompally Gated Community 2 & 3 BHK for Sale Ready to Move. No GST. Rate @ 4299per Sft. Ph: 9000091355 [HA-8582]

COMMERCIAL

■ Space Available for Coffee Shop/ Shawarma/ Chat/ ICE Cream/ Breakfast at Running Restaurant @ Yapral. Ph: 8801044455. [H-781650]

■ Good Business Spot: Ramnagar to Musheerabad Road, Zamisthanpur, Commercial bit. 20x15=300sft. 2 Shutters for Lease. Ph: 9000750141 [HA-11287]

FLAT FOR SALE

■ Each Floor Single Flat 2087sft. 3 BHK Ready for Moving only four flats unit in 300 Sq.yds Near Kamineni Hospital, Himapuri Colony, Road No. 1, L.B. Nagar. Ph: 9390089910, 9390289910. [HA-94131]

■ Medipally Flat for sale.925sft East face corner Flat fully ventilation.10years old. 400 meters from warangal national highway. Price:35Lakhs. Negotiable Ph:6304934235 [HA-10907]

■ Mallapur Near Nacharam, Habsiguda, 3BHK Premium Flats for Re Sale, Gated Community, Club House, Ready to Occupy Brand New. Ph : 9502429292 [H-780835]

■ For Sale Premium 3BHK & 2BHK Flat at Gachibowli, 2BHK Flat at Sainikpuri Villas at Narapally, Loan Facility. Available. Ph:6301919106. [HA-11276]

■ 2BHK Flat for sale in Sri Nagar Colony near Indian Oil Petrol Pump 1397 Sft. 1.05 Cr. North Facing 2nd Floor, Ph: 9030009059, 9030195000. [H-780935]

■ Filmnagar: 3 BHK (1500Sft.) Flat For Sale in Sai Castle, 1st Floor with all Amenities. Prime Area. Rs. 90Lakhs. Ph: 9885517755 [H-780929]

■ Gandimaisamma Near Ayodhya X Road, New Apartments 3 BHK Super Deluxe Flat 4th Floor 1690 Sft. Good Vastu, Ready to Occupy in Green Villa, V. Ramulu. Ph: 8143435105, 9849591439. [H-780924]

HOUSE FOR SALE

■ వనస్థలిపురం FCI కాలనిలో నార్త్ / వెస్ట్ 270 గజాలు, న్యూ డూప్లెక్స్ హౌస్, G+2, 4800Sft. అమ్మకానికి కలదు. సంప్ర: 9849688626 [HA-1686]

■ బడంగ్‌పేట Bachpan స్కూల్ దగ్గర 200 గు, W/F కొత్త ఇల్లు అమ్మకమునకు కలదు. Ground Flr. 2BHK, 1st Floor 3BHK Rs:1.5cr Ph: 9441300240 [H-788924]

■ 120 Sq.Yds House Near Gurdwara Vanasthalipuram rest Coming 18000/- for Sale Cont: 9849018097 [H-780839]

■ 3 Indp. New Houses 133 Sq.yds E/F, Telephone Colony, Meerpet, Near TKR College, Ph: 8977253063 [H-780939]

■ 2BHK Flats & Indp. Houses & plots for Sale HMDA Main Road 1/2 KM Isnapur, Balaji Hills. Ph: 9849049842, 7673912669 [H-780937]

■ 95Sq. Yards Blue Sheet Roof House 1Km From ORR, IDA Bollaram Colony, CC Road. Contact : 9885266661 [HA-94139]

■ Independent houses for sale 136sq yards, ground floor with car parking, near Badangpet, Meerpet, opp to MVSR College road, offer price: 70 lakhs only, Call: 8790665271 [H-189357]

PLOT FOR SALE

KALYANIPURI, UPPAL
WEST FACE, 50 FEET ROAD, FACING, 413 SY. YARDS FULL LRS PAID DIRECT PURCHASERS CONTACT ONLY. SEMI COMMERCIAL
9948969668
9346663988

■ Near Bandlaguda, Keesara Mandal, 161 Sq. Yards, East Face Independent House for Sale. Ph: 9866999905, 8367444644. [H-780930]

■ Munaganoor, Hayath Nagar, 404 Sq.Yds P.No. 63 & 64, Sy. No. 64 Indep. House 196Sq.Yds. P.No. 68, Plot For Sale. 100% Vaastu. Contact: 9010219658, 7901091081. [H-781242]

LAND FOR SALE

■ రీ-సేల్ ప్లాట్స్ - భూములు కొనబడును. @మహేశ్వరం - మన్‌సాన్‌పల్లి - నాగారం -దుబ్బచర్ల - తుక్కుగూడ - తుమ్ములూర్ - కందుకూర్-శ్రీశైలం-హైవే ఫోన్ : 9866521191 [H-788717]

■ తిరుపతి జిల్లా ఓజిలి మండలం ఆర్మేనుపాడు గ్రామంలో 133 ఎకరముల పండ్లతోట అమ్మకమునకు కలదు. సంప్ర: 9440183778 [H-780899]

■ 15ఎకరాల ప్రైమ్‌ల్యాండ్ వరంగల్ హైవే, ఆలేరు దగ్గర జీడికల్ వద్ద 15mi డ్రైవ్ టు కొలనుపాక టెంపుల్, క్లియర్ టైటిల్, స్పాట్ రిజిస్ట్రేషన్ Genuine Buyers Only. Ph: 9393309801, 7993881194 [H-780720]

■ Jodimetla, Pocharam, Warangal High way 2nd bit 1500 Sq. Yds East Face, Suitable School, Hospital @ 55k per Sq.yd. Full LRS Paid. Loan Facility. Contact: 9391005628 [H-780722]

LEASE/RENT

■ Near to Warangal H/way 14000sft Newly Constructed in 4000sqyds function Hall for Lease @Hanmapur Jagdevpur Main Road Bhongir with New Genset furniture Cutlery sets Cont: 9985670600 [H-796916]

PLOT FOR SALE

■ గజం కేవలం 2500/- మాత్రమే మీ పెట్టుబడి పదింతలు అయ్యే అద్భుత అవకాశం. సాగర్‌హైవే ఇబ్రహీంపట్నం వద్ద అన్ని డెవలప్‌మెంట్స్‌తో ప్లాట్లు అమ్మకానికి కలవు. Ph: 8919577389 [HA-9968]

■ ECIL చౌరస్తాలాగా కాబోతున్న ECIL నెమలి చౌరస్తాలో 120గు॥లు G+1 బిల్డింగ్ పర్మిషన్ కే॥6 లక్షలకే రిజి॥తో 40/30 రోడ్లు, 24గం॥ సెక్యూరిటీ. Ph: 6309771255 [H-781649]

■ Bhongiri Hiway కి అతి దగ్గరలో Open Plots గజం: 4999/- Spot బుకింగ్ 1gm గోల్డ్ ఫ్రీ 1/4th పేమెంట్ 10000, రిజిస్ట్రేషన్‌కు 10000 డిస్కౌంట్. ఫోన్ : 9912182727 [H-189264]

■ 2500 గజం ధర కు ప్లాట్ రామోజీ ఫిల్మ్‌సిటీ చౌటుప్పల్, RRR & Outer రైల్, మీరు ఇల్లు కట్టుటకు పర్మిషన్ తో *స్పా.రి., నో. బ్రో. ఫోన్: 9392229278 [H-781395]

■ 4 లక్షల కు ప్లాట్ రామోజీ ఫిల్మ్‌సిటీ చౌటుప్పల్, RRR & Outer రైల్, మీరు ఇల్లు కట్టుటకు పర్మిషన్ తో *స్పా.రి., నో. బ్రో. ఫోన్ : 7729919106 [H-781396]

■ సాగర్‌హైవే ఆదిబట్ల & మంగళ్‌పల్లిలో విల్లా ప్లాట్స్, HMDA న్యూ లేఅవుట్స్ Near TCS, TAS, FOXCONN ఈస్ట్ & కార్నర్ ప్లాట్లు కలవు. Ph: 7680025725 [H-781239]

■ 2500/- గజం ధర 4లక్షల కు ప్లాట్ రామోజీ ఫిల్మ్‌సిటీ చౌటుప్పల్ సమీపంలో RRR & Outer రైల్, ప్రక్కనే గేటెడ్ ఫార్మ్ హౌస్ ప్లాట్స్ నాలా కన్వర్షన్ మీరు ఇల్లు కట్టుటకు పర్మిషన్ తో విలేజ్ పక్కనే. *స్పా.రి. *డైరెక్ట్ కంపెనీ - కస్టమర్స్ Sale నో. బ్రో. ఫోన్ : 6281541619 [H-781397]

■ VJA, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. గన్నవరం, బందరు రోడ్డు, కంచికచర్ల దగ్గర శ్రీగంధం మొక్కలతో ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/-, నుండి 17,500. సంప్ర : ✆ 77939 47790 [B-87]

■ MAGNETS-1, 134 Sq Yds West Side Plot No.29/2&30/1, Block-D. Annaram Village & GP, Farooq Nagar (MDL) Shadnagar, RRD. Ph: 9032858433 [HA-13623]

■ Plots 115yd(3), 85yds (1) East Face Gandham Guda, Hydershakote, Surrounded Houses, Near Global Discovery School. Ph: 7569943007 [H-781529]

■ Kompally County-III, Fully Developed Villas & Open Plots Approved by HMDA Ready for sale, Ph: 8886518833, 8374674689 [H-780936]

■ Hyd Near Anthaipally (4Km from Keesara ORR), E/F, 200Sq.Yards (30x60) Plot beside BITS Pilani, Janachaitanya Sai Divya Layout. Ph: 9701546337 [H-780922]

■ Gandimaisamma Near Ayodhya X Road, Plot No. 1, E/F, 185 Sq. Yds in Green Villa, Bhuvana Infra Developers. V. Ramulu Ph: 8143435105, 9849591439 [H-780923]

■ 165 Sq. Yds East Face Koukur Near Alwal Plot For Sale, 35,000 Per Sq. Yd. Contact: 9908833477, 9963124333 [H-780931]

■ 100 Yds Plot N/Face Vidya Maruti Nagar Chinna Cherlapally @ 42,000 For Sale Call: 9246573766, 6305744592 [H-796910]

■ Manikonda Panchvati Colony East/South Corner 300 Sq. Yds. Plot for Sale Contact 9am to 10 pm. Ph: 9246546336. [HA-4247]

TO-LET

■ హైదరాబాద్, కూకట్‌పల్లి ఏరియాలో ప్రముఖ జ్యూయలీ షోరూం ప్రారంభించేందుకు 5000Sft గల బిల్డింగ్ అండర్ గ్రౌండ్ సెల్లార్ పార్కింగ్, గ్రౌండ్ ఫ్లోర్, 1stఫ్లోర్ అద్దెకు కావలెను. 9490010684, 9493924146 [G-788973]

■ School Building for Rent @Karmanghat. Swimming Pool, Cricket Ground, Badminton, Dance Studio Also Available to Use. Ph: 6301366527 [HA-29820]

■ Rooms. Available for Coaching Center/Tutions @Vanasthalipuram Main Road Phone: 9494800160 [WB-15737]

VILLAS FOR SALE

■ New-age design premium villas for sale in Raviryala for just Rs.1.80 Crores. Contact: +91 7353585358 Sark Projects [HA-94093]

Services

■ Soochi Fintech Private Limited, Consult for Finance (From Pvt./ Nationalised Banks & in stitutions), Chits (1 Lakh to 2 Crore), Fixed Income plans (Monthly/Maturity), Insurance (Life, Health& General) & Abroad Education. Ph:040-24440129, 7337440129, Mail ID: gns.sharma@soochi.in [H-781447]

BEAUTY CARE

■ గోట్ మిల్క్, డి టాన్ సోప్, వైటనింగ్ సోప్, గ్లానిక్ వైట్, ఫరెవర్ బ్యూటీ క్రీం, వాటర్ హెయిర్ ఆయిల్, ప్రీల ఛాతిఫిట్ ఆయిల్స్ కొరకు సంప్ర: 6281503527 [H-781518]

BUSINESS SERVICE

■ మీ బంగారం మణప్పురం, ముత్తూట్ మరియు ఏ ఇతర ఫైనాన్స్ లో ఉన్నా మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. ఫోన్ : 8886456484. [H-189261]

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-788716]

BUSINESS OFFER

■ డిగ్రీలు, అనుభవంతో పనిలేదు ఫ్రీ/వు ఎవరైనా కార్పొరేట్ సంస్థలో బిజినెస్ మేనేజర్ గా పార్ట్ / ఫుల్ టైం పని చేస్తూ 20వేల నుండి లక్ష వరకు సంపాదించండి. ఫోన్ : 9989747897 [H-189213]

■ GET Monthly Fixed Income మీ అకౌంట్‌లో పెట్టుబడి పెట్టుకొని ప్రతి నెలా క్యాష్ 5 Digits సంపాదించుకునే అద్భుత అవకాశం More Details Contact: 7337416456 [H-189210]

■ Home, Mortgage, Business, MSME Loans, OD/CC Limits from Nationalised Banks and NBFC/ MNC, Ph: 6303717362 [HA-11277]

■ Investors Wanted: Business Opportunity, Wanted Investors for New Technology Business Monthly returns 200% & More Safe and Secure Long Time Business, Good Investment Contact: Genuine Investors. Ph : 6303485202. [H-781523]

CHITS & DEPOSITS

■ కపిల్ చిట్‌ఫండ్స్‌లో 5లక్షలు, 10, 15, 25, 50 లక్షలు మరియు 1Cr చిట్స్ కలవు Deposits కూడా కలవు కా॥వారు T.S.Rao ను సం॥గలరు. Ph: 7013808479, 8179948281 [HA-1337]

INSURANCE

■ కోటి రూ॥లు మొత్తం మెచ్యూరిటీ కొరకు, కోటి రూ॥ల తక్షణమే ఇన్సూరెన్స్ కొరకు ప్రతిరోజు 300/- రూ॥లు చొప్పున పొదుపు చేయండి. పెన్షన్స్, పిల్లల మనీబ్యాక్ LIC పాలసీల కొరకు, కరోనా రక్షక్ హెల్త్ పాలసీ కొరకు, శ్రీరామ్ చిట్స్ & డిపాజిట్ కొరకు సంప్ర: 9246351657. WWW.LICSAMRAT.COM [HA-11271]

INVESTMENTS

■ Buy Commercial Property @ 36L & Get Life Time Monthly 42K with 5% Increase in Every 5Yrs. Ph: 7799195959. [H-189214]

INTERIORS

■ Experience Modern, Comfortable, Stylish Interiors For your Villa / Flat, with ontime Delivery and impeccable Finishing. Contact: 9392654401 [H-780928]

SHOP FOR SALE

■ సికింద్రాబాద్ తాజ్ మహల్ హోటల్ ప్రక్కన న్యూ బిజినెస్ ఏరియా ప్యాట్నీ బజార్‌లో 170 చ॥ అడుగుల షాపులు అమ్మకం లేదా రెంట్ కు కలవు. మొబైల్ షాప్/ టీఅడ్డా/ స్విగ్గీ/ క్లౌడ్ కిచెన్/ ఆఫీసులకు అనుకూలం. ఫోన్:8885870000, 9849123696. [HA-11282]

PAYING GUEST

■ సరోజిని అమ్మపేయింగ్ గెస్ట్స్ నిలయం అన్ని వసతులతో సౌకర్యవంతమైన హోం, భోజనం, వసతి కలదు. L.B. నగర్, చింతల్ కుంట, Nr. రాఘవేంద్ర హోటల్. ఫోన్ : 7989377042 [H-189217]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, Sreedevi Katam, R/o. H.No. 7-1-35/A, F.No.602, viswa swapnika apts, Dharamkaran Road, Ameerpet, Hyderabad -500018, TS Changed my name as SRIDEVI GOUREDDY W/o. Ashok Kumar Reddy Goureddy. [H-780900]

■ I, Mohammed Jaffar, S/o. Mohammed sardar Resident of H.No. 5-5-78 NIRD Road Ambedkar nagar, Rajendra Nagar, T.S. Hyd-500030. Changed my name from Jafer Mohammed to Mohammed Jaffar vide affidavit 30AA701994, Date 27-05-2023 before Hyd. Court, hence forth I Shall be known as Mohammed Jaffar for all purposes. [H-189551]

■ I, Rahul Saluja S/o. Deewan Chand R/o. Ameenpur, Sangareddy have Changed my name from Rahul to Rahul Saluja for all future purposes. [WB-14944]

OLD AGE HOME

■ వృద్ధులకు, బెడ్‌పేషెంట్స్‌కు, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24గం॥ వైద్య, భోజనం వసతి ఉప్పల్, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036. [H-781644]

■ 17,500 లకే కేర్ టేకర్స్ M/F, పంపబడును, 9 వేలకే మా హోమ్ లో వృద్ధులను జాయిన్ చేసుకొని సేవ చేయబడును. సహాయ వృద్ధాశ్రమం & హోమ్ కేర్. మియాపూర్. ఫోన్ : 9666028128 [H-780933]

■ శ్రీహర్ష ఓల్డేజ్‌హోమ్, YSR సర్కిల్, IRR, విజయవాడ, మీపెద్దలను ప్రేమాభిమానాలతో చూసుకొనుటకు మా హోమ్‌లో చేర్పించండి, మీరు నిశ్చింతగా ఉండండి. Ph: 7093911010/ 9573000987/ 8897730222 [H-780886]

■ ఈశ్వర్ హోమ్‌కేర్ సర్వీసెస్, 24గం॥ వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను, ఇంటి/వంట పనికి కేర్‌టేకర్స్ మీఇంటికి పంపబడును. ఫోన్ : 8374551099, 8977641099 [H-781238]

TOURS & TRAVELS

■ అమర్‌నాథ్ యాత్ర తేది 18 జూలై 13 రోజులు, 21 యాత్రలు, భోజనం, వసతి కొన్ని సీట్లు మాత్రమే ఉన్నాయి. 35,000 3rd AC రైల్, ఫోన్ : 8309068853 [H-780932]

■ చార్‌ధామ్ 15/9, రామేశ్వరం-కాశీ-రామేశ్వరం 24/9, కాశి యాత్ర 2/10, రామేశ్వరం 15/10 @ మహాదేవ టూర్స్. Ph: 9908844377 [HA-1336]

■ 29/7 రామేశ్వరం, శ్రీరంగం, 22 యా॥ 19/8 కర్ణాటక యాత్ర, 9/9న 4 జ్యోతిర్లింగాలు, షిర్డి 7రో॥, 9/10 కాశీలో 9ని, 15/11 అష్టజ్యోతిర్లింగాలు, పంచద్వార కలు, సంప్ర. భాస్కర రావు. ఫోన్:9848486847. [H-781645]

■ గోవా, కర్ణాటక, గోకర్ణ శృంగేరి, ధర్మస్థలి+ 20 క్షేత్రాలు 10రోజులు జూలై 13న, షిర్డీ+ మహారాష్ట్ర 5జ్యోతిర్లింగాలు 8రోజులు జూలై 25న, రామేశ్వరం, అరుణాచలగిరి ప్రదక్షిణ+ 30 క్షేత్రాలు 10 రోజులు ఆగస్టు 6న లక్ష్మీటూర్స్.ఫోన్: 9866246466. [HA-14683]

■ August 2 Amarnath 10 Days 12 Places Aug 27 Nepal Sept.3 Chardaam 15 Days 12 Places Sept.25 Rameshwaram 10 Days 12Places Food+ Accom. Maatours. 9493652100, 6300577431. [H-189259]

YOGA TRAINING

■ Himalaya Power Yoga. Hyd; U.S.A. Free online yoga. Mor: 4.30 to 8.30., A.Noon : 10 to 12, Evening : 3.30 to 8.30 : ✆ 94411 19909 [B-1322]

Wanted

■ అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కా॥ కాశిమండిర్, మణికొండ, L.B. నగర్, షాద్‌నగర్, బహదూర్‌పల్లి, 10k-14k వాచ్‌మెన్ షాద్‌నగర్, ఉప్పల్, ఆ॥ బాయ్స్-జూబ్లీ చెక్‌పోస్ట్ - 15k. ఫోన్ : 9505087933 [HA-11288]

■ కావలెను. టోలిచౌకి వద్ద వాటర్ ప్లాంట్ కోసం తక్షణమే పురుష/ఆడ సహాయకులు అవసరం. కాల్ : 9704148270, 9000466300 [HA-11289]

■ స్కూల్ బస్ నడుపుటకు అనుభవం గల డ్రైవరు- ఆయా జంట కావలెను. గది ఇవ్వబడును. రూ. 17,000+9000/- పిల్లర్ నెం. 179, అత్తాపూర్. ఫోన్ : 7207888182 [HA-11280]

■ న్యూ రియల్ ఎస్టేట్ సంస్థకు మార్కెటింగ్ డైరెక్టర్స్ (10) కావలెను. జీతం: 35k+టెలికాలర్స్ (20) & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (20) కావలెను. జీతం: 12 to 18k + కమీషన్. అమీర్‌పేట. ఫోన్ : 8121661899 [H-780721]

■ సనాతన ధర్మం గోపూజ గోరక్ష ప్రచారక్ గా లేదా సహాయకునిగా లేదా టీమ్ లీడర్ గా జీతం లేదా కమీషన్ 1000రూ. ల నుండి 30000 రూ. లవరకు పొందగోరు వివరాలకు సంప్ర: 9502907465. [H-780724]

■ ప్రగతి నగర్ ఏరియాలో ఇంట్లో పనిచేయ దానికి పని మనిషి కావలెను. Time: 10am to 3pm. ఫోన్: 8008186187, 8008422044, 9849062723 JNTU, Pragathi Nagar. [H-781399]

■ చింతల్ లోని అపార్ట్‌మెంట్స్ లో పని చేయుటకు వాచ్‌మెన్ లేదా ఆయాలు కావలెను. రూమ్+జీతం: 8000 ఇవ్వబడును. ఫోన్ : 9985187777 [H-780836]

■ సిటింగ్ జాబ్స్-టెలికాలర్స్ యాంకర్స్, రిసెప్షనిస్ట్, వీడియో ఎడిటింగ్, రిపోర్టర్లు, డ్రైవర్లు, వంట మనిషి, కుక్, ఆయాలు, హెల్పర్లు, సూ॥వైజర్స్, 10-డిగ్రీ, B.Tech, B. Pharma, PG జీ: 10-20K + ఫ్రీ హాస్టల్. 9505261777 [H-189218]

■ అమీర్‌పేట్‌లో సెక్యూరిటీ సూ॥వైజర్స్ కా॥ 12గం॥ డ్యూటీ. జీ: 15వేలు, బేగంపేట, అమీర్‌పేట్‌లో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12గం॥ డ్యూటీ, జీ: 13 వేలు. 7032086797, 9949830907 [H-780837]

■ ప్రముఖ బట్టల షాపులో పనిచేయుటకు టైలర్స్, అనుభవంగల సూపర్‌వైజర్స్ Only లేడీస్ కావలెను. మంచిజీతం. భాగ్యలక్ష్మి కాలనీ కమాన్, కుత్బుల్లాపూర్. ఫోన్: 9989861959 [H-189304]

■ సికింద్రాబాద్ (తాడుబండ్)లో గల మా కంపెనీలో పనిచేయుటకు అనుభవం గల సెక్యూరిటీ గార్డులు కావలెను. జీతం: 8 గం॥ 18000/- సంప్ర: 9701238229 [H-781528]

■ శ్రీ సాయి హోం కేర్ 24/7 మా వద్ద వుండి మంచంమీద ఉన్న వృద్ధులకు సేవ చేయటానికి, పిల్లలను చూడటానికి పని వారు కావలెను. ఫోన్ : 9533909627, 9494071023 [H-780918]

■ గుర్రంగూడలోని ఫార్మసీలో పని చేయుటకు Min. 2 Yrs Exp. గల Asst. ఫార్మాసిస్టు Qly: Any డిగ్రీ & హెల్పర్స్ Qly: 10th/ ఇంటర్ కావలెను. Ph: 9912013021 [HA-13624]

■ అర్జెంట్ సమోసా సేల్స్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. టూవీలర్ (బైక్) ఉండవలెను. Ph: 7674990470 [H-781646]

■ ఆలేరు టౌన్ దగ్గర్లో DTCP లేఅవుట్, EMI Avl, Sunday లాంచింగ్, మార్కెటింగ్ టీం M/F కావలెను. జీతం : 20k to 30k. Ph: 8688691972 [H-788815]

■ అన్నపూర్ణ హోమ్‌కేర్ పెద్దవారికి సేవ చేయుటకు, పేషెంట్ కేర్, కేర్ టేకర్స్, ఆయాలు, స్త్రీ/పురుషులు కావలెను. జీతం : 16000/- 30000/- రూమ్ + భోజన సౌకర్యం కలదు. ఫోన్ : 9390427694 [H-788814]

■ బేబీకేర్, ఇంటి, వంట, పేషెంట్స్ చూసుకోవడానికి కేర్ టేకర్స్, ఇంటికి పంపబడును. 20-50y స్త్రీ/పు, 24/7 మా వద్దనే ఉండి లాంగ్ టైమ్ డైపర్ వర్కర్స్ కావలెను. జీ: 16-20K. 6309807798, 9121099519 [H-788712]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీవార్డెన్స్, ఆయాలు, భార్యభర్తలు, డ్రైవర్స్ కావలెను. Ph: 9391036931, 9246585901 [HA-11279]

■ ఖైరతాబాద్‌లో: PVC పైప్స్ డీలర్‌కు మార్కెటింగ్ చేయుటకు ఉద్యోగస్తులు కావలెను. Age: 22-42y, Bike నడుపటం వచ్చి ఉండాలి, లైసెన్స్ తప్పనిసరి Ph: 8977873716 [H-781525]

■ అర్జెంటుగా హైదరాబాద్ పరిసర ప్రాంతాలు యాదాద్రి, తెల్లాపూర్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. జీతం+రూమ్+ Food + ESI+ PF. ఫోన్ : 8639110999, 9398915299 [H-189262]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్సను చూసుకొనుటకు వర్కర్స్ /నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ:18K. Ph: 9640258899, 9640468899 [H-189303]

■ జీవితాంతం ఎక్కువ సంపాదన ఏ పెట్టుబడి లేకుండా కావాలంటే LIC ఏజెంట్‌గా చేరండి. 10th పాస్ అయి ఆడ/మగ పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు సంప్ర: 9246351657 [HA-11272]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-788702]

■ Hydలో 24 గం॥ ఇంట్లోనే ఉంటూ వంట, ఇంటిపని, బేబీ కేర్, పేషెంట్ కేర్ చేయుటకు స్త్రీలు కావలెను. వ॥ 18 to 45. జీతం : 15000-25000, భోజన వసతి ఫ్రీ ✆ 73864 44217, 96661 28467 [B-786379]

■ దిల్‌షుక్‌నగర్ పరిసరాల లో నివసించు కార్పెంటర్స్, (మాడ్యులర్) అల్యూమినియం ఫ్యాబ్రికేటర్స్, ఎలక్ట్రీషియన్స్, పెయింటర్లు, టైల్స్‌లేయర్లు, హెల్పర్లు కావలెను. ఫోన్ : 9000779933 [HA-2761]

■ వంటవారు కావలెను: హైదరాబాద్ ఇంటి నందు రోజు వారి సాధారణ శాకాహార/ మాంసాహార వంట శుభ్రత తో వంటగది పూర్తి బాధ్యత వహించగలిగిన ఏ బాదరబందీ లేని ఆడ, మగ కావలెను, వయస్సు 25-40సం॥ జీతం: 30,000/-, ఇతర సౌకర్యాలు పొందవచ్చు - (షరతులు వర్తిస్తాయి). సంప్ర: 8985678833. [H-781531]

■ డ్రైవర్ కావలెను: జూబ్లీహిల్స్ ఇంటి నందు పనిచేయుటకు అనుభవం గల బ్యాచిలర్ డ్రైవర్ కావలెను. జీతం: 18-20 వేలు భోజనం వసతి ఇవ్వబడును ఇతర సౌకర్యాలు పొందవచ్చు - (షరతులు వర్తిస్తాయి). సంప్ర: 8985678833. [H-781530]

■ హైదరాబాద్‌లో ఎల్.బి.నగర్, కూకట్‌పల్లిలో SBS మాడ్యులర్ కిచెన్, కబోర్డ్స్ నందు వర్క్ చేయుటకు 2 వీలర్ కలిగిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 9949445899 [G-321]

■ Wanted a Lorry Mechanic Leyland, min 15 yrs exp, work Place Shadnagar. Salary 25k. Ph: 9160248461, 9963834061 [H-189265]

■ Wanted Lady Councellor and Inch argers Age 20 to 25 Yrs. Only Salary 12k to 15k Qualification Degree & Office Boy Salary 10k. Ph: 6302967347 [H-189216]

■ Required Liaison and Receptionist with 5 year of Experience: Work place: Hyderabad Qualification: Any Degree, Company: PVC Projects, Office No. 040-23338080, 040-23348080, Email: adm.vineela@gmail.com [H-781532]

■ Need M/F Fluent in English as full time Sp Eng. Trainer for Schools. Any Degree or Experience is fine. Free training. Salary Rs. 20K to 30K. Ph: 8919641609. [H-788923]

■ VISA Consultation Overseas Blue & White Collar Jobs All Profiles Lucrative Salary Highpay. Interviews Vizag 9th to 11th July&Hyd. 13th&14th July. Ph: 9717618737 [HA-3289]

■ Wanted Supervisors for Civil works. Salary. 20,000. Contact: 8790508663 [HA-03476]

■ Wanted Sr. Accountant, Account Asst. & Cashier with Good Exp. Having Tally Marami Software Knowledge for a Reputed Real Estate Company, Habsiguda. Ph: 9177851551. [HA-11281]

■ Wanted Urgently security Supervisor and security guard for kukatpally & Amenpur (BHEL) Rooms Free Ph:9100051844, 9100051847 / 48 [H-781394]

■ Wanted Experienced Hydraulic Engineers ITI, Diploma or Ex-Servi cemen Apply hosetech99@gmail.com Call: 7032269549 [H-796914]

■ Wanted Tellecallers and Marketing executives Female (Two Wheeler Must) attractive Salary. Kshetra Academy. Contact: 7997516969. [HA-10943]

■ Required Experienced Male Receptionist, Graphic Designer, Supervisor, House Keeping Boy, DCM/CAR Driver, Loading Boys, Cont: 9100222333 / 23215566 [H-781526]

■ Wanted Marketing incharges, Marketing Vice Principals, class incharges Qualification : Any Degree. Salary 12,000/- to 30,000/- Experienced persons preferable. Age: 25-45, Job Location: Dilsukhnagar, Hyd. Master Minds College. Contact: 8978180857, 9100069434 [G-4438]

FACULTY TEACHERS

■ Telugu, Hindi, Maths, Primary Teachers & Lady Clerks Wanted @ S R Nagar. Ph: 9052755338. [H-780838]

■ Wanted Trained Per-Primary Teachers & Qualified IIT Physics & Chemistry Teachers for High School, Contact Immediately Navajyothi High School, Chintal. Ph : 9440052600. [H-780934]

■ Wanted Higher Telugu, Hindi, Science & PET Teachers for Anjani School, Narapally Ph: 9347521899, 8019601899 [H-781349]

■ Wanted Social (E/M) Hindi (FL/SL) in Kishore Kunj H.S. Jaiswal Garden, Amberpet. for interview come to School. Ph: 27404149 [HA-11284]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

విశ్రాంత డీజీపీకి బెదిరింపులు

బంజారాహిల్స్: విశ్రాంత డీజీపీ ఇంటి పిల్లర్‌ను పగులకొట్టేందుకు ప్రయత్నించడమే కాకుండా బెదిరింపులకు పాల్పడ్డ రియల్టర్‌పై జూబ్లీహిల్స్ పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. విశ్రాంత డీజీపీ కె.జయచంద్ర జూబ్లీహిల్స్ ప్రశాసననగర్‌లో నివాసముంటున్నారు. ఆయన ఇంటి పక్కనే ఉండే శ్రీరాంరెడ్డి రియల్టర్. రెండు నెలలుగా శ్రీరాంరెడ్డి తాను ఉంటున్న ఇంటి కూల్చివేత పనులు మొదలు పెట్టాడు. బుల్‌డోజర్‌లు పెట్టి బండరాళ్లు పగులకొడుతూ..పెద్ద పెద్ద శబ్దాలు చేస్తూ పనులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జయచంద్ర ఇంటికి వెళ్లే మంచినీటి పైప్‌లైన్‌ను ధ్వంసం చేశారు. ఈ నెల 5న జయచంద్ర తన స్నేహితుడు బలవర్ధనతో కలిసి ఇంట్లో కూర్చోగా ఒక్కసారిగా పెద్ద శబ్దం వచ్చింది. హఠాత్తు పరిణామంతో ఆయన షాక్‌కు గురయ్యారు. తేరుకొని చూడగా శబ్దం శ్రీరాంరెడ్డి స్థలంలో నుంచి వచ్చిందని తేలింది. దీంతో జయచంద్ర నిలదీశాడు. దీనిపై శ్రీరాంరెడ్డి నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తూ...'నా ఇష్టం వచ్చినట్టు చేసుకుంటాను ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో' అంటూ బెదిరింపు ధోరణిలో సమాధానం ఇచ్చాడు. అంతే కాకుండా జయచంద్ర ఇంటి ప్రధాన పిల్లర్‌ను కూడా పగులకొట్టే ప్రయత్నం చేశాడు. విశ్రాంత అధికారి ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు శ్రీరాంరెడ్డిపై 336 ఐపీసీ కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

10న జేఎన్‌జే సొసైటీ స్థలాలపై రౌండ్ టేబుల్ సమావేశం

సాక్షి, సిటీబ్యూరో: జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టుల మ్యూచువల్లి ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌజింగ్ సొసైటీ (జేఎన్‌జేఎంఏసీహెచ్ఎస్)ఇళ్ల స్థలాలకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ నెల 10న రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సొసైటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఉదయం 11 గంటల నుండి జరిగే సమావేశానికి వివిధ మీడియా సంస్థల సంపాదకులు, ప్రముఖులు హాజరవుతారని పేర్కొన్నారు. 'జేఎన్‌జే మాక్ సొసైటీ స్థలాలు-సుప్రీంకోర్టు తీర్పు అమలు' అనే అంశంపై చర్చ ఉంటుందని తెలిపారు.

టీటీడీ ఆధ్వర్యంలో స్టోరీ టెల్లింగ్ పోటీలు

బంజారాహిల్స్: తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో కథ చెబుతారా..? ఊ కొడతాం అనే శీర్షికతో స్టోరీ టెల్లింగ్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో 5-10 ఏళ్లలోపు విద్యార్థులు జూనియర్స్ గ్రూప్‌గాను, 10-15 సంవత్సరాల్లోపు విద్యార్థినీ, విద్యార్థులు సీనియర్స్ గ్రూప్‌గాను ఈ కథల పోటీల్లో పాల్గొంటారు. ప్రతి విద్యార్థినీ, విద్యార్థికి 3 నుంచి 5 నిమిషాల సమయం కేటాయిస్తారు. నగరానికి సంబంధించి పోటీలు ఈ నెల 20వ తేదీన ఉదయం 10 గంటలనుంచి హిమాయత్‌నగర్ టీటీడీ కళ్యాణ మండపం బాలాజీ భవన్‌లో నిర్వహిస్తారని విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని టీటీడీ సహాయ కార్యనిర్వహణాధికారి చతుర్వేదుల సత్యనారాయణ, ప్రోగ్రామ్ అసిస్టెంట్ గూడూరు హరినాథ్ సూచించారు. ఈ నెల 15వ తేదీన రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ జెడ్పీ హైస్కూల్‌లో, 22వ తేదీన ఖుత్బుల్లాపూర్ సుమ విద్యానికేతన్ స్కూల్‌లోను పోటీలు ఉంటాయన్నారు. అలాగే తాండూరు గురుదేవ్ గురుకుల్ హైస్కూల్‌లో కూడా పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. రెండు గ్రూపులలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఉంటాయని ప్రథమ బహుమతి కింద రూ. 1000 , ద్వితీయ బహుమతి కింద రూ. 750, మూడో బహుమతి కింద రూ. 500 ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్: 90308 50336 నెంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

క్లుప్తంగా...

నిమ్స్ డాక్టర్‌కు అరుదైన పురస్కారం

లక్డీకాపూల్: నిమ్స్ మూత్రపిండాల(నెఫ్రాలజీ) విభాగం అధిపతి ప్రొఫెసర్ స్వర్ణలతకు అరుదైన పురస్కారం లభించింది. బెస్ట్ హార్డ్ వర్కింగ్ ఉమెన్ విభాగంలో ఆమెకు ఈ పురస్కారం లభించింది. ఇటీవల నగరంలో జరిగిన ఇండి గ్లోబల్ హెల్త్ కేర్ సమ్మిట్ ఈ వేదికపై పంజాబ్ ప్రభుత్వ వైద్యారోగ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ కార్తీక్ ఈ అరుదైన అవార్డును అందజేశారు. ఇండి గ్లోబల్ సంస్థ సీఈవో సుధీర్ గౌతమ్, నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప, ముఖ్యమంత్రి కార్యాలయ ఓఎస్డీ డాక్టర్ గంగాధర్, జమ్ము కశ్మీర్ డిజిటల్ మిషన్ డైరెక్టర్ షఫ్కత్ ఖాన్, వరల్డ్ బ్యాంక్ ఎకనమిక్ అడ్వైజర్ డాక్టర్ సుధా చంద్రశేకర్ తదితరులు పాల్గొన్నారు.

దీన్‌దయాల్‌నగర్‌లో రూ. 13.50 లక్షలతో సీసీ రోడ్డు



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే దానం

ఫిలింనగర్: జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్‌లోని దీన్ దయాల్ నగర్‌లో రూ. 13.50 లక్షల వ్యయంతో 100 మీటర్ల మేర నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు పనులను శనివారం ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్థానిక కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే బస్తీలో పర్యటించి స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఫిలింనగర్ 18 బస్తీల్లో కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేశామని తెలిపారు.

మాజీ మంత్రి కిషన్‌రావుకు సతీవియోగం



రాజేశ్వరి (ఫైల్)

బంజారాహిల్స్: మాజీ మంత్రి మేచినేని కిషన్‌రావు సతీమణి మేచినేని రాజేశ్వరి(78) బంజారాహిల్స్ రోడ్ నెం.12లోని స్వగృహంలో కన్నుమూశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేచినేని శ్రీనివాసరావుకు ఆమె మాతృమూర్తి. రాజేశ్వరి మరణవార్త విన్న బీజేపీ శ్రేణులు, కిషన్‌రావు సన్నిహితులు పెద్ద సంఖ్యలో ఆయన నివాసానికి విచ్చేసి నివాళులు అర్పించారు. ఆమె అంత్యక్రియలు ఆదివారం ఉదయం జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

మగువల మదిదోచే చేనేత వస్త్రాలు



చీరలను ఆసక్తిగా తిలకిస్తున్న నటి సుజాత

శ్రీనగర్‌కాలనీ: ఇండియన్ సిల్క్ గ్యాలరీలోని చీరలు అమితంగా ఆకట్టుకుంటున్నాయని, ఫ్యాషన్ ప్రియులకు, ముఖ్యంగా మగువలకు ఇక్కడి ప్రత్యేకమైన చీరలు ఆకర్షిస్తాయని బలగం సినిమా ఫేం నటి కె.సుజాత అన్నారు. శ్రీనగర్‌కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వస్త్ర ప్రదర్శన శనివారం ప్రారంభమైంది. ప్రదర్శనలోని పలు నగరాలకు చెందిన చీరలను ఆమె సందర్శించారు. శ్రావణమాస వెడ్డింగ్ స్పెషల్‌గా ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశామని, చేనేతకారుల ఉత్పత్తులు నేరుగా ఇక్కడ ప్రదర్శిస్తారని నిర్వాహకులు వినయ్ తెలిపారు. ఈ ప్రదర్శన ఈ నెల 16వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు.

విభజన హామీలు అమలు చేయాలని ప్రదర్శన

హిమాయత్‌నగర్: రాష్ట్ర విభజన హామీలు అమలు చేయకుండా తెలంగాణలో ప్రధాని పర్యటించడం సిగ్గుచేటు అని రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పశ్య పద్మ, ఎం.బాల్‌మల్లేష్ విమర్శించారు. శనివారం హిమాయత్‌నగర్ మఖ్దూం భవన్ నుంచి హిమాయత్‌నగర్ వైజంక్షన్ వరకు సీపీఐ, ప్రజా సంఘాలు, బీకేఎంయూ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, ఏఐటీయూసీ, డీహెచ్‌పీఎస్, ఏఐఎస్‌ఎఫ్, ఏఐవైఎఫ్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ, తెలంగాణ ప్రజానాట్య మండలి, ఐఏఎల్, తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య, తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం, తెలంగాణ రాష్ట్ర బీసీ హక్కుల సాధన సమితి ఇతర ప్రజా సంఘాలు ప్రదర్శన నిర్వహించారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు, ఐఏఎల్ జాతీయ కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర చేతి వత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టి.వెంకట్‌రాములు, బీకేఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు కె.కాంతయ్య, తెలంగాణ రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

106 ఆలయాలు.. రూ. 3.76 కోట్లు



చెక్కులను పంపిణీ చేస్తున్న ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం

- బోనాల నిర్వహణకు నిధుల మంజూరు
- సర్వాంగ సుందరంగా ఆలయాలు
- నిర్వాహకులకు చెక్కుల పంపిణీ
- అన్ని పండగలకు ప్రభుత్వం ప్రాధాన్యం
- ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్

బంజారాహిల్స్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి ఆలయాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయడంతో పాటు ఆలయ పరిసరాల్లో పరిశుభ్రత, మరమ్మతుల కోసం ప్రతి ఏటా ప్రభుత్వం ప్రత్యేక నిధులు బోనాల కోసం కేటాయిస్తూ అమ్మవారి ఆలయాల నిర్వాహకులకు చెక్కుల రూపంలో అందజేస్తున్నది.

- ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధిలోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, వెంకటేశ్వరకాలనీ, సోమాజిగూడ, ఖైరతాబాద్, హిమాయతనగర్ డివిజన్ల పరిధిలో బోనాల జాతర నిర్వహించుకునే 106 అమ్మవారి ఆలయాలకు రూ. 3.76 కోట్లు మంజూరయ్యాయి.
- శనివారం బంజారాహిల్స్ రోడ్ నెం. 10లోని కుమురం భీం భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆలయాల ఉత్సవ కమిటీలకు చెక్కులను పంపిణీ చేశారు.
- తెలంగాణలో ప్రతి పర్వదినాన్ని ప్రభుత్వపరంగా చేయడం ఒక్క బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే సాధ్యమవుతున్నదని ఇలాంటి ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దరఖాస్తు చేసుకొని అర్హత ఉన్న అమ్మవారి ఆలయాలకు ఈ చెక్కులు మంజూరు అయ్యాయని దానం వెల్లడించారు.
- బోనాల పండుగను ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. ఇంకా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు.
- కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు జయరామయ్య, సురేందర్ కుమార్, చంద్రశేఖర్, జితేందర్, కార్పొరేటర్లు కవితారెడ్డి, వెల్దండ వెంకటేష్, సంగీతాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

శాకంబరిగా రాజరాజేశ్వరిదేవి



వివిధ రకాల కూరగాయలతో అలంకరించిన రాజరాజేశ్వరిదేవి

ఫిలింనగర్: ఫిలింనగర్ దైవసన్నిధానం ఆవరణలో ఉన్న శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారి ఆషాఢ మాసం సందర్భంగా శాకంబరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ రకాల కూరగాయలతో అమ్మవారితో పాటు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి విచ్చేశారు.

జోహార్.. వైఎస్సార్

మహానేత వైఎస్సార్‌కు ఘనంగా నివాళి

బంజారాహిల్స్: మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతిని ఖైరతాబాద్ నియోజకవర్గంలో శనివారం వాడవాడలా నిర్వహించారు. బంజారాహిల్స్ రోడ్ నెం. 10లోని సిటీ సెంటర్ చౌరస్తాలో వైఎస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇందిరానగర్‌లో వైఎస్సార్ సీపీ నేత డాక్టర్ ప్రఫుల్‌రెడ్డి మహానేతకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్సులు, ఫీజు రీయింబర్స్‌మెంట్ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలిపిన ఘనత మహానేత వైఎస్సార్‌కే దక్కుతుందన్నారు. డాక్టర్ రాజశేఖర్‌రెడ్డితో తమకున్న సాన్నిహిత్యాన్ని నెమరువేసుకున్నారు.



ఇందిరానగర్‌లో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న డాక్టర్ ప్రఫుల్‌రెడ్డి

స్ఫూర్తిప్రదాత వైఎస్సార్...

లిబర్టీ: జీవితంలో ఎన్నో అవాంతరాలను దీటుగా ఎదుర్కొని తానేంటో రుజువు చేసుకున్న గొప్ప నాయకుడు దివంగత సీఎం డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి అని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు కె.బి.శ్రీధర్ అన్నారు. రాజకీయ రంగంలో ఆటుపోట్లు ఎదుర్కొని నిలబడిన వైఎస్సార్ ఎందరికో స్ఫూర్తి అని గుర్తు చేశారు. లిబర్టీ వద్ద ఉన్న పార్టీ కార్యాలయంలో ఉమ్మడి రాష్ట్ర వైఎస్సార్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో నేతలు వాసుదేవరావు, అరుణరెడ్డి, నాగిళ్ల నవీన్‌కుమార్, నందికొండల రావు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే మాగంటి



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాగంటి

వెంగళరావునగర్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని అన్ని దేవాలయాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పేర్కొన్నారు. త్వరలో జరగనున్న బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాల వద్ద వసతులు, సుందరీకరణకు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని 73 దేవాలయాలకు రూ.29.67 లక్షల నిధులకు సంబంధించిన చెక్కులను జీటీఎస్ ఆలయంలో జరిగిన కార్యక్రమంలో ఆలయాల నిర్వాహకులకు శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దేదీప్య విజయ్, రాజ్‌కుమార్, సి.ఎన్.రెడ్డి, జీటీఎస్ ఆలయ చైర్మన్ చిన్నరమేష్, ఈఓ సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఖైరతాబాద్ అభివృద్ధికి ఎన్ని నిధులైనా కేటాయిస్తాం

ఎమ్మెల్యే దానంకు సీఎం కేసీఆర్ హామీ



సీఎంను కలిసిన ఎమ్మెల్యే దానం

బంజారాహిల్స్: ఖైరతాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు ఎన్ని నిధులు కావాలన్నా విడుదల చేస్తామని త్వరితగతిన అభివృద్ధి పనులు ముందుకు తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి కేసీఆర్ సూచించారు. నియోజకవర్గంలో ఏడు చోట్ల నిర్మించ తలపెట్టిన మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు నిధులు మంజూరుచేయాల్సిందిగా ఎమ్మెల్యే దానం నాగేందర్ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. నిధులకు ఏ మాత్రం వెనుకాడేది లేదని నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఎన్ని నిధులైనా విడుదల చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఖైరతాబాద్ ఐమ్యాక్స్ థియేటర్ ఎదురుగా, సోమాజిగూడ, బీఎస్ మక్తాలో రూ. 2 కోట్ల వ్యయంతో, బంజారాహిల్స్‌రోడ్ నెం. 11 గౌరీ శంకర్ కాలనీలో, రూ. 2 కోట్ల వ్యయంతో బంజారాహిల్స్ రోడ్ నెం. 10 గురుబ్రహ్మనగర్, నూర్‌నగర్, ఇబ్రహీంనగర్‌లలో రూ. 2 కోట్ల వ్యయంతో, పంజగుట్ట ప్రతాప్‌నగర్‌లో రూ. 2 కోట్ల వ్యయంతో, ఫిలింనగర్‌లోని ఏబీఎన్ ఎదురుగా దీన్‌దయాల్ నగర్ బస్తీలో రూ. 2 కోట్ల వ్యయంతో, ఫిలింనగర్‌లోని కొత్త చెరువు పక్కన బీజేఆర్‌నగర్‌లో రూ. 2 కోట్ల అంచనా వ్యయంతో ఈ మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాళ్లు నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరగా వెంటనే స్పందించిన సీఎం నిధులు మంజూరు చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

శివపార్వతి పోరాటపటిమ యువతకు ఆదర్శం

హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న బండారు దత్తాత్రేయ

పంజగుట్ట: మూడున్నర దశాబ్దాలుగా నిస్వార్థంగా కుద్బుల్లాపూర్, జీడిమెట్ల కేంద్రంగా కాలుష్య నివారణ కోసం, వినియోగదారుల సమస్యలపై, మహిళా, సామాజిక సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న శివపార్వతిని నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలని హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జాగృతి సొసైటీ, జాగృతి వినియోగదారుల సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో గత 35 సంవత్సరాలుగా శివపార్వతి చేస్తున్న పోరాటాలపై రూపొందించిన 'రగులుతున్న భూగోళం' పుస్తకాన్ని దత్తాత్రేయ ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్ఏఎల్ మాజీ డైరెక్టర్ ఎస్.మల్లారెడ్డి, రచయిత్రి కె.అనసూయ, వేముల గౌరీశంకర్, భీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోదీ నిరంకుశ విధానాలపై యువత ఉద్యమించాలి

హిమాయత్‌నగర్: ప్రధాని నరేంద్రమోదీ నిరంకుశ విధానాలపై యువత ఐక్యంగా ఉద్యమించాలని, ఉపాధి కల్పించని పాలకులను రానున్న ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సయ్యద్ అజీజ్ పాషా పిలుపునిచ్చారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జాతీయ వర్క్ షాప్ తొలి రోజు ప్రారంభ సెషన్ హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సయ్యద్ అజీజ్ పాషా మాట్లాడుతూ... త్వరలో సార్వత్రిక ఎన్నికలతో పాటు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలూ జరగనున్న నేపథ్యంలో ప్రజలకు ఉపయోగపడని పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి సుఖేందర్ మహేసరి, తిరుమలై రామన్, జాతీయ ఆఫీస్ బేరర్స్ టి.టి. జిస్మాన్, లెనిన్ బాబు, అరుణ్, విక్కీ, హరీష్ బాల, భారతి, రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కె. ధర్మేంద్ర, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ నిర్లకంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్య శిబిరానికి స్పందన

పంజగుట్ట: డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సేవా సంఘం, జై జవాన్ జై కిసాన్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఎర్రగడ్డ ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆస్పత్రి పర్యవేక్షణలో శనివారం ప్రేమ్‌నగర్‌లోని అంబేడ్కర్ భవన్‌లో నిర్వహించిన ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరానికి స్థానికుల నుంచి మంచి స్పందన లభించింది. దీర్ఘకాలిక సమస్యలైన కీళ్లనొప్పులు, జీర్ణ సంబంధిత వ్యాధులు, చర్మ సంబంధ వ్యాధులకు, చిన్నపిల్లల ఆరోగ్య సమస్యలకు వైద్యులు పరిశీలించి మందులు ఉచితంగా అందచేశారు. ప్రతి నెల మూడవ శనివారం ఇక్కడ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని బస్తీ ప్రధాన కార్యదర్శి భగవాన్‌దాస్ అన్నారు. ఇంగ్లిష్ మందులు వాడడంవల్ల పలు ఆరోగ్య సమస్యలు వస్తాయని ఆయుర్వేద మందులు వాడితే ఎలాంటి సమస్యలు రావని ఆయన సూచించారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ పద్మావతి, డాక్టర్ కవిత కుమారి, డాక్టర్ మాధవి, డాక్టర్ శోభారాణి సిబ్బంది పాల్గొన్నారు.

డివైడర్‌ను ఢీకొని పల్టీ కొట్టిన కారు

బంజారాహిల్స్: అదుపుతప్పిన వేగంతో వచ్చిన ఓ కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టి పల్టీలు కొట్టిన ఘటన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. శనివారం ఉదయం టీఎస్ 07 జీఎక్స్ 7989 నెంబర్ కారు నడుపుతున్న వ్యక్తి జూబ్లీహిల్స్ రోడ్ నెం. 45లోని గీతా ఆర్ట్స్ ఎదురుగా అతివేగంతో దూసుకెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. కారు గాల్లోకి పల్టీలు కొట్టి బోర్లా పడింది. అదృష్టవశాత్తు కారు నడుపుతున్న వ్యక్తి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మేకల చోరీలో కేసులో నిందితుల అరెస్టు

ఫిలింనగర్: మాంసం దుకాణంలోని మేకలు, నగదు చోరీకి చేసిన ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలివీ... నాంపల్లికి చెందిన మహ్మద్ అల్తాఫ్ పారామౌంట్ కాలనీలో బిస్మిల్లా చికెన్, మటన్ పేరిట వ్యాపారం నిర్వహిస్తున్నాడు. అతని వద్ద ఆసిఫ్ అనే యువకుడు మూడు నెలల క్రితం పనిలో చేరాడు. ఇదిలా ఉండగా బక్రీద్‌ను పురస్కరించుకొని 23 మేకలను తీసుకువచ్చాడు. వాటిలో ఆరు మేకలను అమ్మేశాడు. ఇంకా 17 మేకలు అలాగే మిగిలి ఉండటంతో వాటిని ఎవరూ దొంగలించకుండా ఉండేందుకు ఆసిఫ్‌ను దుకాణంలోనే పడుకోమనేవాడు. ఈ నెల 6న ఉదయం అల్తాఫ్ షాపుకు వెళ్లేసరికి మేకలు, షాపులో ఉన్న రూ. 19,750 కనిపించలేదు. ఆసిఫ్‌కు ఫోన్ చేయగా పనిచేయలేదు. దీంతో అల్తాఫ్ ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఆసిఫ్ చోరీ చేసినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. పోలీసులు ఆసిఫ్‌తో పాటు అతనికి సహకరించిన ఖురేషిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

హుస్సేన్‌సాగర్ నాలాలో గుర్తుతెలియని మహిళ మృతదేహం



హిమాయత్‌నగర్: గుర్తుతెలియని ఓ మహిళ మృతదేహం హుస్సేన్‌సాగర్ నాలాలో వెలుగుచూసింది. స్థానికుల ఫిర్యాదు మేరకు సెక్రెటరియేట్ (లేక్) పోలీసులు మృతదేహాన్ని శనివారం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. వివరాలివీ... సుమారు 40–45 ఏళ్ల మహిళ శవం హుస్సేన్‌సాగర్‌లో కనిపించింది. మహిళ బ్లూ కలర్ జాకెట్, గ్రీన్ కలర్ చీర ధరించినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి బంధువులు ఎవరైనా ఉంటే సెక్రటరియేట్ పీఎస్‌లో సంప్రదించాలని, ఎస్‌హెచ్‌ఓను ఫోన్: 87126 61598లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

ముక్కులు మూసుకొని వినూత్న తరహాలో ఆందోళన



ముక్కులు మూసుకొని నిరసన తెలుపుతున్న సారథినగర్ కాలనీవాసులు

శ్రీనగర్‌కాలనీ: వ్యర్థాలు దాని నుంచి వెలువడే దుర్గంధంతో సారథినగర్ డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల వారు నరకయాతనకు గురవుతున్నారని, ప్రభుత్వాలు మారినా ఈ సమస్యకు పరిష్కారం దొరకడం లేదని, సారథినగర్ సొసైటీకి అప్పగిస్తే శుభ్రం చేసి పార్క్‌గా చేసుకుంటామని సారథినగర్ కాలనీవాసులు పేర్కొన్నారు.

శనివారం సారథినగర్ డంపింగ్ వద్ద కాలనీ వాసులు ఆందోళన చేపట్టారు. ముక్కు మూసుకొని నిరసన తెలుపుతూ ఇక్కడి నుంచి డంపింగ్, అక్రమ పార్కింగ్‌లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ డంపింగ్ వల్ల స్థానికులు రోగాల బారిన పడుతున్నారని, ప్రభుత్వానికి, అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. సమస్యకు వెంటనే పరిష్కారం దిశగా ప్రజాప్రతినిధులు అడుగులు వేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు వెంకట్రామ్, నేతలు అంబూరి నరేందర్, నర్సింహారెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఓలా క్యాబ్ డ్రైవర్‌పై దాడి

ఎక్కువ మందిని ఎక్కించుకోనందుకు ఆగ్రహం



పోలీస్ స్టేషన్ ముందు ఓలా క్యాబ్ డ్రైవర్లు

బంజారాహిల్స్: పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోనందుకు ఓలా క్యాబ్ డ్రైవర్‌పై దాడి చేసిన ఘటన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకోగా నిందితులపై చర్యలు తీసుకోవాలంటూ తెలంగాణ రవాణా రంగ కార్మికుల సమితి రాష్ట్ర కన్వీనర్ దయానంద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బాధితులు, ఓలా క్యాబ్ డ్రైవర్లతో కలిసి ఆయన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో అధికారులను కలిసిన అనంతరం మాట్లాడుతూ... ఎల్లారెడ్డిగూడకు చెందిన వంశీకృష్ణారెడ్డి ఓలా క్యాబ్ నడిపిస్తుంటాడని యూసుఫ్‌గూడలో బుకింగ్ ఆర్డర్ రాగా అక్కడికి వెళ్లిన ఆయనకు పది మంది కారులో కూర్చుంటామని చెప్పారన్నారు. అయితే తన కారులో ఏడుగురు మాత్రమే పడతారని ఎంత చెప్పినా వినిపించుకోకపోగా దాడి చేశారని ఆరోపించారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బాధితుడికి న్యాయం జరగకపోతే సమస్య ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

వెంగళరావునగర్: ఏపీఐఐసీ–2 11కేవీ ఫీడర్ మదాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో జరుగుతున్న మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పత్రికానగర్‌రోడ్డు నెంబర్–1, 2, 3 ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు బంజారాహిల్స్ సీబీడీ ఏడీఈ శ్రీనివాస్ తెలిపారు. నాక్ 11కేవీ ఫీడర్ మాదాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని మెడికోవర్ ఆసుపత్రి ఏరియా, రోడ్–7 ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి 11 గంటల వరకు, శిల్పారామం 11కేవీ ఫీడర్ మాదాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు శిల్పారామం, జయభేరి ఎన్‌క్లేవ్ ప్రాంతాల్లో, ఏపీఐఐసీ–1.. 11కేవీ ఫీడర్ మాదాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 12 నుంచి ఒంటిగంట వరకు రహేజా మెయిన్‌గేటు ఏరియా, ఏ, సీ గేట్లు ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు. వేదం 11కేవీ ఫీడర్ మాదాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పత్రికానగర్ రోడ్–6, 8, 9 ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేస్తామన్నారు. దుర్గంచెరువు 11కేవీ ఫీడర్ మాదాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని ఓరీస్ బిల్డింగ్ ఏరియా, రహేజా స్కైటవర్ ఏరియాల్లో సాయంత్రం 4 నుంచి 5.30 గంటల వరకు విద్యుత్ ఉండదని వివరించారు.

శివసేనలో చేరిక

హిమాయత్‌నగర్: ప్రముఖ బ్యాడ్మింటన్ ప్లేయర్ పారుపల్లి కశ్యప్ తండ్రి పారుపల్లి ఉదయ్‌శంకర్ శివసేన పార్టీలో చేరారు. శనివారం హిమాయత్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు శివాజీ ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. యువసేన రాష్ట్ర నాయకులు జంపుల సాయి, మునికుమార్, మారుతి విష్ణు, రాహుల్ పాల్గొన్నారు.



శివసేనలో చేరిన ఉదయ్‌శంకర్

హైలైఫ్ బ్రైడ్స్ ఎగ్జిబిషన్



మాదాపూర్: మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో శనివారం హైలైఫ్ బ్రైడ్స్ ఎగ్జిబిషన్‌ను నటి ఉల్కా గుప్తా, శుభశ్రీ రాయగురు, నిర్వాహకుడు డొమినిక్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివాహాది శుభకార్యాలకు ప్రత్యేక డిజైన్‌లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మూడు రోజుల పాటు ఎగ్జిబిషన్ ఉంటుందని తెలిపారు.

గంజాయి @ ఒరిస్సా టూ హైదరాబాద్

- ఒరిస్సాకు చెందిన ఐదుగురు, సిటీకి చెందిన ఇద్దరు విద్యార్థులు అరెస్టు
- 4.1 కేజీల గంజాయి, ఆరు సెల్‌ఫోన్‌ల స్వాధీనం
- టాస్క్‌ఫోర్స్ ఓఎస్డీ రాధాకిషన్‌రావు

హిమాయత్‌నగర్: నిషేధిత గంజాయిని నగరంలో విక్రయిస్తున్న ఐదుగురు అంతర్రాష్ట్ర ముఠాతో పాటు ఇక్కడ కొనగోలు చేస్తూ కస్టమర్లుగా ఉన్న ఇద్దరు విద్యార్థులను నార్త్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ ఓఎస్డీ రాధాకిషన్‌రావు వెల్లడించారు. ఆయన నేతృత్వంలోని నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్, నారాయణగూడ, లాలాగూడ పోలీసులు సంయుక్తంగా శనివారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

- ఒరిస్సా రాష్ట్రంలోని వివిధ గ్రామాలకు చెందిన షేక్ ఆసిఫ్ అలియాస్ రంజాన్, ఆరిఫ్ ఖాన్, మహ్మద్ అబ్దుల్ రహ్మాన్, ముజాహిద్ అలీఖాన్, తౌఫీక్ దివాన్‌లు నగరంలోని కింగ్‌కోఠి, లాలా, రాంనగర్ ప్రాంతాల్లోని పలు హోటల్స్‌లో వంటవారి(కుక్)గా పనిచేస్తూ ఇదే ప్రాంతాల్లో నివాసం ఉంటున్నారు. వీరికి ఇదే రాష్ట్రానికి చెందిన గంజాయి ప్రధాన సప్లైయర్ ఎస్.కె.దన్నాతో సత్సంబంధాలు ఉన్నాయి. దన్నా నారాయణగూడలోని మేల్కొటియా పార్క్ వద్ద ఇంటిని అద్దెకు తీసుకుని ఇక్కడ నుంచే గంజాయి దందాను మొదలుపెట్టాడు. దన్నాకు ఆ ఐదుగురూ పరిచయం కావడంతో వీరిని ఇక్కడ గాంజాయి విక్రేతలుగా పెట్టుకున్నాడు. కొద్దిరోజుల క్రితం షేక్ ఆసిఫ్ ఖాన్, ఆరిఫ్ ఖాన్‌లకు ఒరిస్సాలోని కటక్ రైల్వేస్టేషన్‌లో కలసి ఐదు కేజీల గాంజాయిని అందచేశాడు. ఈ ఇద్దరూ అక్కడ నుంచి ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో నగరానికి చేరుకున్నారు. వీరి నుంచి గంజాయిని న్యూబోయిగూడకు చెందిన ఇద్దరు విద్యార్థులు తీసుకొని విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.



రన్నరప్‌గా శ్రీవల్లి - వైదేహి జోడి

అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) - ప్రొ సర్క్యూట్ 25 వేల డాలర్ల మహిళల టోర్నీలో హైదరాబాద్‌కు చెందిన భమిడిపాటి శ్రీవల్లి రష్మిక జోడి రన్నరప్‌గా నిలిచింది. థాయ్‌లాండ్‌లోని నకోన్ సి తమారట్‌లో శనివారం జరిగిన ఫైనల్లో నాలుగో సీడ్ రష్మిక - వైదేహి చౌదరి (భారత్) జంట 6-7 (6/3), 1-6 స్కోరుతో భారత్‌కే చెందిన రెండో సీడ్ రుతుజ భోసలే (భారత్) - ఎరికా సేమ (జపాన్)చేతిలో ఓటమిపాలైంది. మహిళల సింగిల్స్‌లో హైదరాబాద్‌కే చెందిన సహజ యామలపల్లి ఫైనల్లోకి ప్రవేశించింది. సెమీఫైనల్లో సహజ 6-2, 6-1తో పియాంగ్‌టర్న్ ప్లిప్యూ (థాయ్‌లాండ్)పై విజయం సాధించింది. నేడు జరిగే ఫైనల్లో థాయ్‌లాండ్‌కే చెందిన మనచాయ సవాంగ్‌కేతో సహజ తలపడుతుంది.

సెమీఫైనల్లో సింధు, లక్ష్యసేన్

కెనడా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ



కాల్గరీ: భారత స్టార్ షట్లర్లు పూసర్ల వెంకట సింధు, లక్ష్యసేన్ సత్తా చాటారు. కెనడా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో సెమీఫైనల్లోకి దూసుకెళ్లారు. భారత కాలమానం ప్రకారం శుక్రవారం రాత్రి జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో కామన్వెల్త్ క్రీడల చాంపియన్ సింధు 21-13, 21-7తో ఫంగ్ జియె (చైనా)పై అలవోక విజయం సాధించింది. చైనీస్ ప్రత్యర్థితో నాలుగో సీడ్ సింధుకిదే తొలి విజయం. గతంలో మూడు సార్లు తలపడిన 28 ఏళ్ల భారత స్టార్‌కు ప్రతీ సారి పరాజయమే ఎదురైంది. కానీ ఇప్పుడు మాత్రం ఫంగ్ జియెను వరుస గేముల్లో చిత్తు చేసింది. పురుషుల క్వార్టర్స్‌లో లక్ష్యసేన్ 21-8, 17-21, 21-10తో క్వాలిఫయర్ జులియెన్ కారాగి (జర్మనీ)పై గెలిచాడు. సెమీఫైనల్లో భారత షట్లర్లు ఇద్దరికీ కూడా జపాన్ టాప్ స్టార్లతో గట్టిపోటీ ఎదురుకానుంది. ప్రపంచ 15వ ర్యాంకర్ సింధు టాప్ సీడ్ యామగుచితో తలపడనుండగా... 19వ ర్యాంకర్ లక్ష్యసేన్ నాలుగో సీడ్ కెంట నిషిమొటొను ఎదుర్కోనున్నాడు.

సౌత్‌జోన్ 'దూకుడైన' విజయం

2 వికెట్లతో ఓడిన నార్త్‌జోన్



విజయానంతరం వైశాక్‌తో విహారి

బెంగళూరు: దులీప్ ట్రోఫీ సెమీఫైనల్లో సౌత్‌జోన్ విజయలక్ష్యం 215 పరుగులు...మూడో రోజు 21 పరుగులు చేయగా, చివరి రోజు శనివారం చేతిలో 10 వికెట్లతో మరో 194 పరుగులు సాధించాలి. అయితే రెండు సార్లు మ్యాచ్‌కు వర్షం ఆటంకం కలిగించింది. చివర్లో కూడా వర్షసూచన కనిపించింది. మ్యాచ్ 'డ్రా' అయితే తొలి ఇన్నింగ్స్‌లో 3 పరుగుల ఆధిక్యం సాధించిన నార్త్‌జోన్ ముందంజ వేసేది. కానీ సౌత్ ఆ అవకాశం ఇవ్వలేదు. చివరి రోజు ఓవర్‌కు 6.05 పరుగుల రన్‌రేట్‌తో దూకుడుగా ఆడి ఆటను ముగించింది. చివరి రోజు సౌత్ 36.1 ఓవర్లలో 8 వికెట్లకు 219 పరుగులు చేసి విజయాన్నందుకుంది. మయాంక్ అగర్వాల్ (57 బంతుల్లో 54; 7 ఫోర్లు), కెప్టెన్ హనుమ విహారి (42 బంతుల్లో 43; 8 ఫోర్లు), రికీ భుయ్ (29 బంతుల్లో 34; 3 ఫోర్లు, 1 సిక్స్), తిలక్ వర్మ (19 బంతుల్లో 25; 2 సిక్స్‌లు) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. మయాంక్, విహారి మూడో వికెట్‌కు 47 బంతుల్లోనే 59 పరుగులు జోడించి జట్టును విజయం దిశగా నడిపించారు. విహారి వెనుదిరిగే సమయానికి సౌత్ మరో 74 పరుగులు చేయాలి. ఈ దశలో భుయ్, తిలక్ 33 బంతుల్లోనే 50 పరుగులు జోడించి మళ్లీ గెలుపు బాట వేశారు. సౌత్ విజయానికి చేరువవుతున్న దశలో నార్త్ కెప్టెన్ జయంత్ యాదవ్ బంతి బంతికీ ఫీల్డింగ్‌ను మారుస్తూ సమయం వృథా చేసేందుకు ప్రయత్నించాడు. వెలుతురులేమి, వర్షం కారణంగా ఆట నిలిచిపోవాలని అతను ఆశించాడు. అయితే చివరకు జయంత్ బౌలింగ్‌లోనే భారీ సిక్స్‌తో సాయికిషోర్ (15 నాటౌట్) మ్యాచ్ ముగించాడు.

ఫైనల్లో వెస్ట్‌జోన్...

సెంట్రల్ జోన్, వెస్ట్‌జోన్ మధ్య జరిగిన మరో సెమీస్ 'డ్రా'గా ముగిసింది. దాంతో తొలి ఇన్నింగ్స్‌లో 92 పరుగుల ఆధిక్యం సాధించిన వెస్ట్‌జోన్ ఫైనల్ చేరింది. 390 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన సెంట్రల్ 4 వికెట్లకు 128 పరుగులే చేసింది. రింకూ సింగ్ (30 బంతుల్లో 40; 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) ధాటిగా ఆడాడు.

భారత్ X బంగ్లాదేశ్

నేడు మహిళల తొలి టి20



మిర్పూర్: నాలుగు నెలల విరామం తర్వాత భారత మహిళల క్రికెట్ జట్టు అంతర్జాతీయ మ్యాచ్ బరిలోకి దిగబోతోంది. మూడు టి20లు, మూడు వన్డే మ్యాచ్‌ల పర్యటనలో భాగంగా నేడు ఇరు జట్ల మధ్య తొలి టి20 మ్యాచ్ జరుగుతుంది. బలాబలాలను బట్టి చూస్తే బంగ్లాపై భారత జట్టు అన్ని విధాలా మెరుగ్గా ఉంది. భారత్ కోణంలో చూస్తే పలువురు సీనియర్లు ఈ సిరీస్‌కు దూరమైన నేపథ్యంలో యువ క్రీడాకారిణులపై ఒక అంచనాకు వచ్చేందుకు ఈ సిరీస్ ఉపయోగపడుతుంది. కొత్త వికెట్ కీపర్ ఉమా ఛెత్రి, రాశి కనోజియా, ఆంధ్ర స్పిన్నర్ బారెడ్డి అనూషలపై అందరి దృష్టి నిలిచింది. సీనియర్ స్పిన్నర్లు రాధ యాదవ్, రాజేశ్వర్ గైక్వాడ్ లేకపోవడంతో తన ప్రతిభను ప్రదర్శించేందుకు అనూషకు ఇది మంచి చాన్స్. ప్రధాన పేసర్ రేణుకా సింగ్ ఈ సిరీస్‌లో ఆడటం లేదు. రెండేళ్ల తర్వాత మళ్లీ జట్టులోకి ఎంపికైన పేసర్ మోనికా పటేల్ ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాల్సి ఉంది. భారత మహిళల జట్టు కోచ్‌గా అమోల్ మజుందార్ ఎంపిక దాదాపు ఖాయమైనా...అధికారిక ప్రక్రియ పూర్తి కాకపోవడంతో అతను కోచ్‌గా అందుబాటులో ఉండటం లేదు. దాంతో వరల్డ్ కప్ గెలిచిన భారత అండర్-19 జట్టు, ఇటీవల ఆసియా కప్ గెలిచిన అండర్-23 టీమ్‌లకు కోచ్‌గా వ్యవహరించిన నూషీన్ అల్ ఖదీర్ కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తించనుంది.

ప్రిక్వార్టర్స్‌లో జొకోవిచ్, స్వియాటెక్

- అల్‌కరాజ్, మెద్వెదెవ్ కూడా...
- వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్



జొకోవిచ్

లండన్: టాప్‌స్టార్లు నొవాక్ జొకోవిచ్, ఇగా స్వియాటెక్ వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో ప్రిక్వార్టర్ ఫైనల్లోకి అడుగుపెట్టారు. పురుషుల సింగిల్స్ మూడో రౌండ్లో సెర్బియన్ దిగ్గజం, రెండో సీడ్ జొకోవిచ్ తనదైన శైలిలో స్విట్జర్లాండ్ ఆటగాడు స్టాన్ వావ్రింకాకు ఇంటిదారి చూపాడు. ఇప్పటికే ఈ సీజన్‌లో జరిగిన రెండు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లను చేజిక్కించుకున్న జొకోవిచ్ 6-3, 6-1, 7-6 (7/5)తో వరుస సెట్లలో స్విస్ ఆటగాడిని ఓడించాడు. కేవలం 2 గంటల 7 నిమిషాల్లో మ్యాచ్‌ను ముగించాడు. 11 ఏస్‌లతో రెచ్చిపోయిన జొకో ఒక డబుల్‌ఫాల్ట్ చేశాడు. 26 అనవసర తప్పిదాలు చేసిన సెర్బియన్ 38 విన్నర్లు కొట్టాడు. ప్రపంచ నంబర్‌వన్ అల్‌కరాజ్ (స్పెయిన్) 6-3, 6-7 (6/8), 6-3, 7-5తో నికోలస్ జెర్రి (చిలీ)పై గెలిచేందుకు కష్టపడ్డాడు. రష్యా స్టార్, మూడో సీడ్ మెద్వెదెవ్ 4-6, 6-3, 6-4, 6-4తో మార్టన్ ఫుక్సొవిక్స్ (హంగేరి)పై, ఐదో సీడ్ సిట్సిపాస్ (గ్రీస్) 6-4, 7-6 (7/5), 6-4తో లాస్లో జెర్ (సెర్బియా)పై నెగ్గారు. ఇతర మ్యాచ్‌ల్లో 19వ సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ) 6-4, 5-7, 6-2, 6-2తో యోసుకె వాతనుకి (జపాన్)పై గెలుపొందగా, ఎనిమిదో సీడ్ జన్నిక్ సిన్నెర్ (ఇటలీ) 3-6, 6-2, 6-3, 6-4తో క్వెంటిన్ హేలిస్ (ఫ్రాన్స్)ను ఓడించాడు. మహిళల సింగిల్స్ విభాగంలో ప్రపంచ నంబర్‌వన్, ఫ్రెంచ్ ఓపెన్ చాంపియన్ స్వియాటెక్ (పోలాండ్)తో పాటు ఎలినా స్వితోలినా (ఉక్రెయిన్), బెలిండా బెన్సిక్ (స్విట్జర్లాండ్) ప్రిక్వార్టర్స్ చేరారు. స్వియాటెక్ 6-2, 7-5తో పెట్ర మార్టిచ్ (క్రొయేషియా)ను వరుస సెట్లలో ఓడించగా, స్వితోలినా 7-6 (7/3), 6-2తో మాజీ ఆస్ట్రేలియా చాంప్ సోఫియా కెనిన్ (అమెరికా)ను కంగుతినిపించింది. మారి బౌజ్కొవా (చెక్ రిపబ్లిక్) ఐదో సీడ్ కరోలిన్ గార్సియా (ఫ్రాన్స్)కు షాకిచ్చింది. చెక్ అమ్మాయి 7-6 (7/0), 4-6, 7-5తో సీడెడ్ ప్లేయర్ గార్సియాను మూడో రౌండ్లోనే ఇంటిదారి పట్టించింది. 14వ సీడ్ బెన్సిక్ 6-3, 6-1తో మగ్ద లినెట్ (పోలాండ్)పై సునాయాస విజయంతో ముందంజ వేసింది.

బోపన్న జోడీ శుభారంభం

భారత వెటరన్ స్టార్ రోహన్ బోపన్న పురుషుల డబుల్స్‌లో శుభారంభం చేశాడు. ఆస్ట్రేలియన్ మాథ్యూ ఎబ్డెన్‌తో జోడీకట్టిన బోపన్న ఆరో సీడ్ జంటగా బరిలోకి దిగింది. తొలిరౌండ్లో భారత్-ఆసీస్ జోడీ 6-2, 6-7 (5/7), 7-6 (10/8)తో గులెర్మో డ్యురన్- థామస్ ఎచెవెరీ (అర్జెంటీనా) జంటపై చెమటోడ్చి గెలిచింది.

ఇంగ్లండ్ విజయలక్ష్యం 251

రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 224 ఆలౌట్



హెడ్

లీడ్స్: 'యాషెస్' సిరీస్ మూడో టెస్టు రసవత్తర ముగింపునకు సిద్ధమైంది. 251 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన ఇంగ్లండ్ మ్యాచ్ మూడో రోజు ఆట ముగిసే సమయానికి 5 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 27 పరుగులు చేసింది. డకెట్ (18 నాటౌట్), క్రాలీ (9 నాటౌట్) క్రీజ్‌లో ఉన్నారు. ఆ జట్టు మరో 224 పరుగులు చేయాల్సి ఉంది. లక్ష్యం చిన్నదిగానే కనిపిస్తున్నా పిచ్ బ్యాటింగ్‌కు కష్టంగా మారుతున్న స్థితిలో ఆసీస్ పదునైన బౌలింగ్‌ను ఎదుర్కొని ఇంగ్లండ్ ఎలా ఛేదిస్తుందనేది ఆసక్తికరం. శనివారం వాన టెస్టుకు తీవ్ర అంతరాయం కలిగించింది. వర్షం కారణంగా తొలి సెషన్‌లో ఆట పూర్తిగా తుడిచిపెట్టుకుపోగా... మొత్తం 25.1 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైంది. ఓవర్‌నైట్ స్కోరు 116/4తో ఆట కొనసాగించిన ఆస్ట్రేలియా తమ రెండో ఇన్నింగ్స్‌లో 224 పరుగులకు ఆలౌటైంది. ఇంగ్లండ్ బౌలర్లు చెలరేగిపోవడంతో ఆసీస్‌కు పరుగులు రావడం కష్టంగా మారింది. 20.1 ఓవర్లలోనే ఆ జట్టు మిగిలిన 6 వికెట్లు కోల్పోయింది. అయితే ప్రతికూల పరిస్థితుల్లోనూ ట్రవిస్ హెడ్ (112 బంతుల్లో 77; 7 ఫోర్లు, 3 సిక్స్‌లు) పట్టుదలగా ఆడి అర్ధ సెంచరీ సాధించాడు. అతనికి కొద్ది సేపు మిచెల్ మార్ష్ (28) అండగా నిలిచాడు. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రాడ్, వోక్స్ చెరో 3 వికెట్లు పడగొట్టగా...మొయిన్ అలీ, మార్క్ వుడ్ చెరో 2 వికెట్లు తీశారు.

కార్న్‌వాల్ పునరాగమనం

భారత్‌తో తొలి టెస్టుకు విండీస్ జట్టు ప్రకటన



రొసీయు (డొమినికా): భారత్‌తో జరిగే తొలి టెస్టు కోసం 13 మంది సభ్యుల వెస్టిండీస్ బృందాన్ని ప్రకటించారు. క్రెయిగ్ బ్రాత్‌వైట్ సారథ్యంలో జట్టు బరిలోకి దిగుతుంది. దాదాపు రెండేళ్ల క్రితం చివరిసారిగా టెస్టు మ్యాచ్ ఆడిన ఆల్‌రౌండర్ రకీమ్ కార్న్‌వాల్‌కు మళ్లీ టీమ్‌లో స్థానం లభించింది. భారత్, విండీస్ మధ్య ఈ నెల 12నుంచి తొలి టెస్టు జరుగుతుంది.

వెస్టిండీస్ జట్టు: క్రెయిగ్ బ్రాత్‌వైట్ (కెప్టెన్), బ్లాక్‌వుడ్,, అతనాజే, చందర్‌పాల్, కార్న్‌వాల్, జోషువాడ సిల్వా, షెనాన్ గాబ్రియెల్, జేసన్ హోల్డర్, అల్జారీ జోసెఫ్, కిర్క్ మెకెన్జీ, రేమన్ రీఫర్, కీమర్ రోచ్, జోమెల్ వారికాన్.

'మేజర్ లీగ్'నుంచి తప్పుకున్న రాయుడు



న్యూఢిల్లీ: ఐపీఎల్‌నుంచి రిటైర్మెంట్ ప్రకటించి త్వరలో అమెరికాలో జరిగే మేజర్ లీగ్ క్రికెట్ (ఎంఎల్‌సీ)లో పాల్గొనేందుకు సిద్ధమైన అంబటి రాయుడు తన నిర్ణయాన్ని మార్చుకున్నాడు. అతను ఈ టోర్నీనుంచి తప్పుకున్నాడు. ఐపీఎల్ టీమ్ చెన్నై సూపర్‌కింగ్స్‌కే చెందిన టెక్సాస్ సూపర్ కింగ్స్‌కు రాయుడు ప్రాతినిధ్యం వహించాల్సి ఉంది. 'వ్యక్తిగత కారణాలతో రాయుడు తొలి ఎంఎల్‌సీలో పాల్గొనడం లేదు' అని టెక్సాస్ టీమ్ ప్రతినిధి ప్రకటించారు. అయితే విదేశీ లీగ్‌లలో పాల్గొనే విషయంలో బీసీసీఐ తాజాగా చేసిన ప్రతిపాదన అతను ఆడకపోవడానికి కారణం కావచ్చు. ఐపీఎల్ సహా అన్ని ఫార్మాట్‌లకు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత కూడా కనీసం ఏడాది పాటు 'కూలింగ్ ఆఫ్ పీరియడ్' ముగిసిన తర్వాతే వారిని అనుమతించాలని బోర్డు భావిస్తోంది. అధికారికంగా నిబంధన అమల్లోకి రాకపోయినా ఇదే కారణంతో రాయుడు వెనక్కి తగ్గినట్లు సమాచారం.

చిత్తుగా ఓడిన బంగ్లాదేశ్



గుర్బాజ్

చిట్టోగ్రామ్: అఫ్గనిస్తాన్ మరో అద్భుత ప్రదర్శనతో బంగ్లాదేశ్‌ను వారి సొంతగడ్డపైనే చిత్తు చేసింది. శనివారం జరిగిన రెండో వన్డేలో అఫ్గన్ 142 పరుగుల భారీ తేడాతో బంగ్లాదేశ్‌పై ఘన విజయం సాధించింది. మూడు వన్డేల సిరీస్‌ను 2-0తో సొంతం చేసుకుంది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన అఫ్గనిస్తాన్ 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 331 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' రహ్మనుల్లా గుర్బాజ్ (125 బంతుల్లో 145; 13 ఫోర్లు, 8 సిక్స్‌లు), ఇబ్రహీమ్ జద్రాన్ (119 బంతుల్లో 100; 9 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీలతో చెలరేగారు. వీరిద్దరు తొలి వికెట్‌కు 36.1 ఓవర్లలో 256 పరుగులు జోడించారు. అనంతరం బంగ్లాదేశ్ 43.2 ఓవర్లలో 189 పరుగులకే కుప్పకూలింది. ముష్ఫికర్ రహీమ్ (85 బంతుల్లో 69; 6 ఫోర్లు) మినహా అంతా విఫలమయ్యారు. ఫజల్ హక్ ఫారుఖీ, ముజీబ్ అర్ రహమాన్ చెరో 3 వికెట్లు తీశారు.

సినిమా



● చిరంజీవి



● మోహన్ లాల్

బాగుండునా!



● ధనుష్

హీరో అంటే ఫ్యాన్స్‌కి స్టయిలిష్‌గా కనబడాలి.. హెయిర్ స్టయిల్, డ్రెస్సింగ్, వాకింగ్... ఇలా అన్నీ స్టయిలు స్టయిలులే.. ఇది సూపర్ స్టయిలులే అన్నట్లు ఉండాలి. ఫ్యాన్స్ ఇలానే కోరుకుంటారు. కానీ తమ హీరోని 'గుండు'లో చూడాలనుకోరు. ఒకవేళ గుండులో కనిపించే క్యారెక్టర్ చేస్తున్నారని తెలిస్తే 'బాగుండునా!' అని చర్చించుకుంటారు. చివరికి లుక్ చూశాక ఈ క్యారెక్టర్ చేస్తే 'బాగుండు' అనుకుంటారు. మరి.. గుండులోనూ స్టయిలిష్‌గా కనిపిస్తే ఎందుకు కాదంటారు. ఇక ఈ లుక్‌లో చిరంజీవి, మోహన్‌లాల్, ధనుష్ కనిపించనున్న చిత్రాల గురించి తెలుసుకుందాం.

భోళా శంకర్‌లో...

వెండితెరపై ఇప్పటివరకూ చిరంజీవి గుండుతో కనిపించలేదు.. ఎందుకంటే క్యారెక్టర్ డిమాండ్ చేయలేదు. ఇప్పుడు ఒక క్యారెక్టర్ డిమాండ్ చేసింది.. అంతే.. గుండుతో కనిపించడానికి రెడీ అయ్యారు. ఆ సినిమా 'భోళా శంకర్'. అజిత్ నటించిన తమిళ చిత్రం 'వేదాళం'కి రీమేక్ ఇది. తమిళ వెర్షన్‌లో అజిత్ పూర్తి గుండుతో కనిపించలేదు... అయితే దాదాపు 'హెడ్ షేవ్' చేసుకున్నారు. కానీ చిరంజీవి మాత్రం నున్నటి గుండుతో కనిపించనున్నారు. అయితే జుట్టు తీయించకుండా ప్రోస్థెటిక్ మేకప్‌తో చిరంజీవి గుండు లుక్‌ని మౌల్డ్ చేశారు టెక్నీషియన్స్. ఆ వీడియోను చిరంజీవి షేర్ చేసి, నిపుణుల పని తీరుని మెచ్చుకున్నారు కూడా. ఇక మెహర్ రమేశ్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో చిరంజీవి ఫ్లాష్‌బ్యాక్‌లో గుండుతో కనిపిస్తారట. ఈ చిత్రంలో చిరు సరసన తమన్నా కథానాయికగా, ఆయన చెల్లెలి పాత్రను కీర్తీ సురేష్ చేస్తున్నారు. అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్మెంట్స్, క్రియేటివ్ కమర్షియల్స్ పతాకాలపై రామబ్రహ్మం సుంకర ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆగస్ట్ 11న ఈ చిత్రం విడుదల కానుంది.

నిధిని కాపాడే బర్రోజ్

ఒక నిధిని కాపాడే పని మీద ఉంటాడు బర్రోజ్. వాస్కో డ గామా దాచిన నిధి అది. వాస్కో డ గామా నిజమైన వారసునికి మాత్రమే ఆ సంపద దక్కాలి. వారికి నిధిని అప్పగించే బాధ్యతను తీసుకున్న బర్రోజ్ 400 ఏళ్లుగా ఆ నిధిని కాపాడుకుంటూ వస్తాడు. ఈ కథతో రూపొందుతున్న చిత్రం 'బర్రోజ్'. టైటిల్ రోల్‌లో నటిస్తూ, ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు మోహన్ లాల్. దర్శకుడిగా ఇది ఆయనకు తొలి చిత్రం. గుండు, గుబురు గడ్డంతో మోహన్‌లాల్ గెటప్ ఈ సినిమాలో డిఫరెంట్‌గా ఉంటుంది. బాలల చిత్రంలా రూపొందిస్తున్నారనీ, పెద్దలనూ ఆకట్టుకునే విధంగా ఉంటుందని సమాచారం. భారతీయ తొలి త్రీడీ చిత్రం 'మై డియర్ కుట్టి సైతాన్' దర్శకుడు జీజో పున్నూస్ ఈ త్రీడీ 'బర్రోజ్'కి కథ, స్క్రీన్‌ప్లే అందించారు. ఈ ఏడాది ఓనమ్ సందర్భంగా ఈ చిత్రాన్ని విడుదల చేయాలనుకుంటున్నారు.

యాభైయ్యవ సినిమాలో గుండుతో...

నటుడిగా కెరీర్‌లో 50వ మైల్ స్టోన్ చేరుకున్నారు ధనుష్. ఈ చిత్రంలో హీరోగా నటించడంతో పాటు దర్శకత్వం కూడా వహిస్తున్నారు. అయితే డైరెక్టర్‌గా ఆయనకిది తొలి చిత్రం కాదు. దర్శకుడిగా 'పవర్ పాండీ' (2017) మొదటి చిత్రం. ఆ చిత్రంలో ఓ అతిథి పాత్ర కూడా చేశారు. ఐదేళ్ల తర్వాత ధనుష్ మళ్లీ దర్శకుడిగా మెగాఫోన్ పట్టారు. ఈ చిత్రంలో గుండుతో కనిపించనున్నారట. ఈ సినిమా షూటింగ్ ఇటీవల ఆరంభమైంది. చిత్రీకరణ ఆరంభించక ముందు తిరుమల వెళ్లి ధనుష్ తల నీలాలు సమర్పించుకున్నారు. ఎలానూ ఈ చిత్రంలో గుండుతో కనిపిస్తారు కాబట్టి దైవాన్ని దర్శించుకుని, తల నీలాలు సమర్పించి ఉంటారని కోలీవుడ్ అంటోంది. ఇది గ్యాంగ్‌స్టర్ డ్రామా అట. ధనుష్, విష్ణు విశాల్, ఎస్‌జే సూర్య అన్నదమ్ములుగా కనిపిస్తారని టాక్. ఈ విషయాలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. సన్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

ఆరాధ్య...




● విజయ్ దేవరకొండ, సమంత

విజయ్ దేవరకొండ, సమంత జంటగా నటించిన చిత్రం 'ఖుషి'. శివ నిర్వాణ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ యర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తున్నారు. హిషామ్ అబ్దుల్ వాహబ్ సంగీతం అందించిన ఈ చిత్రంలోని 'ఆరాధ్య..' అంటూ సాగే రెండో పాటను బుధవారం రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటిస్తూ ఓ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ''ఖుషి' నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన 'నా రోజా నువ్వే..' పాట వంద మిలియన్లకు చేరువలో ఉంది. 'ఆరాధ్య..' పాట ప్రోమోను సోమవారం, పాటను బుధవారం విడుదల చేస్తాం'' అని చిత్రయూనిట్ ప్రకటించింది. తెలుగు, తమిళ, మళయాళం, కన్నడ, హిందీ భాషల్లో ఈ సినిమా సెప్టెంబర్ 1న రిలీజ్ కానుంది. ఈ చిత్రానికి కెమెరా: జి. మురళి.

విద్యార్థులందరికీ లిల్లీ చూపించాలనేది లక్ష్యం

- డైరెక్టర్ శివమ్



''తొలి పాన్ ఇండియా బాలల చిత్రం 'లిల్లీ'. ఈ సినిమాకి తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లోనూ మంచి స్పందన వస్తోంది. మా చిత్రాన్ని ఇండియాలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు చూపించాలనేది మా లక్ష్యం'' అని డైరెక్టర్ శివమ్ అన్నారు. బేబీ నేహా, బేబీ ప్రణతి రెడ్డి, మాస్టర్ వేదాంత్ వర్మ తదితరులు నటించిన బాలల చిత్రం 'లిల్లీ'. శివమ్ దర్శకత్వంలో కె. బాబురెడ్డి, సతీష్ కుమార్ .జి నిర్మించిన ఈ సినిమా శుక్రవారం (జూలై 7న) పాన్ ఇండియా స్థాయిలో విడుదలైంది. ఈ సందర్భంగా శివమ్ మాట్లాడుతూ– ''కృష్ణా జిల్లాలోని పెదమద్దాలి నా స్వస్థలం. డైరెక్టర్ కావాలనుకుని 13ఏళ్ల కిందట హైదరాబాద్ వచ్చా. రైటర్‌గా, అసిస్టెంట్ డైరెక్టర్‌గా, యాడ్ ఫిల్మ్ మేకర్‌గా చేశాను. మణిరత్నంగారి 'అంజలి' స్ఫూర్తితో చిన్న పిల్లలతో ఓ సినిమా చేద్దామని 'లిల్లీ' కథ రాశాను. నేనే డైరెక్టర్‌గా, నిర్మాతగా ఈ సినిమాని స్టార్ట్ చేశాను. నా కాన్సెప్ట్, ఔట్‌పుట్ బాబురెడ్డిగారికి నచ్చడంతో 'లిల్లీ'ని తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో చేద్దామన్నారు. ఈ చిత్రంలో నటించిన పిల్లలందరూ కడపకు చెందిన కొత్తవారే. ఈ సినిమాని రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసింది. నేను డైరెక్టర్ అయ్యేందుకు ప్రోత్సహించిన మా నాన్న నాంచారయ్య, అమ్మ వెంకటలక్ష్మి, నా భార్య సుధా శక్తి, ఫ్రెండ్స్‌కి, చాన్స్ ఇచ్చిన బాబురెడ్డిగారికి కృతజ్ఞతలు. గోపురం బ్యానర్‌లోనే నాలుగు సినిమాలు సైన్ చేశాను'' అన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టే కొడుకు కథే యాత్ర 2

- మహీ వి. రాఘవ్



● శివ మేక, మహీ వి. రాఘవ్

''యాత్ర'కి, 'యాత్ర 2'కి కథ పరంగా సంబంధం ఉండదు. ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి జీవితంలోని ఎత్తుపల్లాలనే 'యాత్ర 2'లో చూపిస్తాం'' అన్నారు డైరెక్టర్ మహీ వి. రాఘవ్. ఆయన దర్శకత్వంలో శివ మేక నిర్మించనున్న చిత్రం 'యాత్ర 2'. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి (జూలై 8) సందర్భంగా 'యాత్ర 2' మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భగా మహీ వి. రాఘవ్ మాట్లాడుతూ–''యాత్ర 2'లో 2009 నుంచి 2019 వరకు జగన్‌గారి జీవితాన్ని, ఆయన ఎదుగుదలను పొలిటికల్ డ్రామాగా చూపిస్తాను. తండ్రి ఇచ్చిన మాటను నిలబెట్టే కొడుకు అనే పాయింట్‌తో ఈ సినిమా ఉంటుంది. పొలిటికల్ సినిమాలు చేయడమే రిస్క్. ఇలాంటి సినిమాలు ఎప్పుడు, ఏ టైమ్‌లో రిలీజ్ చేస్తామనేది ముఖ్యం. అందుకే ఎన్నికల టైమ్‌లో 2024 ఫిబ్రవరిలో రిలీజ్ చేయాలనుకుంటున్నాం. ఏపీ ఓటర్లను తక్కువ అంచనా వేయొద్దు. 'యాత్ర 2'తో ఓటర్లు ప్రభావితం అవుతారనుకోవద్దు. మా సినిమా చూసి ఎమోషనల్ అవుతారు. కానీ, వాళ్లకు నచ్చినవాళ్లకు ఓటు వేస్తారు. 'యాత్ర 2'ని వైసీపీ వాళ్ల కోసమే తీస్తున్నామని అనుకున్నా పర్లేదు'' అన్నారు. ''నిజ జీవితంలో ఉండే పాత్రలన్నీ ఈ సినిమాలో ఉంటాయి. 'యాత్ర'ను అందరూ సపోర్ట్ చేశారు.. 'యాత్ర 2' మూవీని కూడా ఆదరించాలి'' అన్నారు శివ మేక.

టీజర్ అద్భుతంగా ఉంది

- మంత్రి టి. హరీష్ రావు



● రాజశేఖర్, అముద శ్రీనివాస్, హరీష్ రావు

అముద శ్రీనివాస్ హీరోగా నటించి, స్వీయ దర్శకత్వంలో రూపొందించిన చిత్రం 'నా.. నీ ప్రేమ కథ'. కారుణ్య చౌదరి కథానాయిక. పోత్నాక్ శ్రవణ్ కుమార్ నిర్మించిన ఈ చిత్రం టీజర్‌ని తెలంగాణ ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టి. హరీష్ రావు ఆవిష్కరించి, మాట్లాడుతూ– ''టీజర్ అద్భుతంగా ఉంది. హీరో, దర్శకుడు అముద శ్రీనివాస్ చక్కని ప్రతిభ కనబరిచారు. టీజర్‌ని చూస్తుంటే సినిమా పెద్ద విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది. ఈ చిత్రంతో పోత్నాక్ శ్రవణ్ కుమార్‌కి మంచి లాభాలు రావాలి. అలాగే హీరో, దర్శకుడు అముద శ్రీనివాస్‌కి మంచి అవకాశాలు రావాలి'' అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: ఎంఎల్‌పి రాజా, కెమెరా: ఎంఎస్ కిరణ్ కుమార్.

రుద్రంగి విజయంతో హ్యాపీ

- అజయ్ సామ్రాట్



● అజయ్ సామ్రాట్, ఆశిష్ గాంధీ, నవీనా

''రుద్రంగి' కోసం ఏడాదిన్నర కష్టపడ్డాం. ఇప్పుడు సినిమాకు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ వస్తుండటం మాకెంతో హ్యాపీగా ఉంది'' అని దర్శకుడు అజయ్ సామ్రాట్ అన్నారు. జగపతిబాబు, మమతా మోహన్‌దాస్, విమలా రామన్, ఆశిష్ గాంధీ, నవీనా రెడ్డి ముఖ్య పాత్రల్లో నటించిన చిత్రం 'రుద్రంగి'. రసమయి బాలకిషన్ నిర్మించిన ఈ సినిమా శుక్రవారం రిలీజైంది. ''థియేటర్‌లోనే చూడాల్సిన సినిమా ఇది. ప్రేక్షకులు మాకు ఇంకా సపోర్ట్ చేస్తారని భావిస్తున్నాం'' అని ఈ సినిమా సక్సెస్ మీట్‌లో ఆశిష్ గాంధీ అన్నారు.

ఛలో తర్వాత రంగబలి

- నాగశౌర్య

''రంగబలి'ని ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తున్నారు. నాకు 'ఛలో' తర్వాత 'రంగబలి' మరో బ్లాక్ బస్టర్ ఇచ్చింది. మంచి కథతో సినిమా తీసిన పవన్‌కి, ఈ జర్నీలో



● నాగశౌర్య, యుక్తి తరేజ, పవన్

సపోర్ట్ చేసిన సుధాకర్‌కి థ్యాంక్స్'' అన్నారు హీరో నాగశౌర్య. పవన్ బాసంశెట్టి దర్శకత్వంలో నాగశౌర్య, యుక్తి తరేజ జంటగా నటించిన చిత్రం 'రంగబలి'. సుధాకర్ చెరుకూరి నిర్మించిన ఈ మూవీ శుక్రవారం (జూలై 7న) విడుదలైంది. ఈ సందర్భంగా శనివారం సక్సెస్ మీట్‌లో పవన్ బాసంశెట్టి మాట్లాడుతూ– ''మా సినిమా కలెక్షన్స్ బాగున్నాయి'' అన్నారు.



● మారుతి, వాసు, సాయి రాజేష్, వంశీ, ఆనంద్

నవ్విస్తుంది.. ఏడిపిస్తుంది

''బేబీ' ట్రైలర్ బాగుంది. జూలై 14న టీమ్ అంతా పండగ చేసుకునేలా సినిమా ఉంటుంది'' అన్నారు డైరెక్టర్ వంశీ పైడిపల్లి. ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'బేబీ'. సాయి రాజేష్ దర్శకత్వంలో ఎస్‌కేఎన్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 14న విడుదల కానుంది. ఈ మూవీ ట్రైలర్‌ను హైదరాబాద్‌లో రిలీజ్ చేశారు. ఈ వేడుకలో ''7/జీ బృందావన కాలనీ' సినిమా ఎలాంటి అనుభూతిని ఇచ్చిందో.. 'బేబీ' అదే ఫీల్ ఇస్తుంది'' అన్నారు నిర్మాత 'బన్నీ' వాసు. ''ఈ సినిమాను ఫ్యామిలీతో చూడొచ్చు'' అన్నారు మారుతి. ''ఈ చిత్రం నిర్మాతకు గౌరవాన్ని తీసుకొస్తుంది'' అన్నారు సాయి రాజేష్. ''బేబీ' ప్రేక్షకులను నవ్విస్తుంది.. ఏడిపిస్తుంది'' అన్నారు ఆనంద్, విరాజ్. ఎస్‌కేఎన్ కూడా పాల్గొన్నారు.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



SC హిందూ మాదిగ/M.Tech, IIT/C. Govt.సెక్షన్ ఇంజినీర్/రైల్వే/80,000/-PM/ 5'11"ఎత్తు/29 సంll అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9963410191 [HA-13622]

ముదిరాజ్/కట్నం ప్రసక్తి లేదు/B.Tech/ SWE/38 Lakhs P.A/5'11"ఎత్తు/28 సంll V.ఫెయిర్ వరునికి వధువు కావలెను. Ph: 9908222406 [HA-13622]

SC హిందూ మాల/M.Tech/Govt. Asst.ఇంజినీర్/జెన్‌కో/14 Lakhs P.A/ 6' ఎత్తు/28 సంll అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8297439565 [HA-13622]

యాదవ/కట్నం ప్రసక్తి లేదు/B.Tech (సివిల్)/ C.Govt.Asst.మేనేజర్ /SBI/ 50,000/-PM/5'8"ఎత్తు/28సంll వరునికి వధువు కావలెను. Ph: 9515755529 [HA-13628]

SC మాల & క్రిస్టియన్/M.Tech (IT)/ Govt.AEE/ట్రాన్స్‌కో/14 Lakhs P.A/ 5'8" ఎత్తు/28 సంll వరునికి వధువు కావలెను. కట్నం ప్రసక్తి లేదు. Ph: 9676995093 [HA-13628]

నాయిబ్రాహ్మణ/B.Tech/C.Govt.Asst. మేనేజర్/ఇండియన్ బ్యాంక్/78000/-PM /5'10"ఎత్తు/28 సంll వరుడికి వధువు కావలెను. Ph: 9515942275 [HA-13628]

క్రిస్టియన్/2వ పెళ్లి/కుల ప్రసక్తి లేదు/ M.Tech/ Govt.ఆఫీసర్/ 90,000-PM/5'9" ఎత్తు/39 సంll పిల్లలు లేని అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8179111869 [HA-13628]

క్రిస్టియన్ మాల/28/5'9"/ B.Tech/ Govt.AEE /ట్రాన్స్‌కో/ 80,000/-PM/ అందమైన వరునికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-13628]

పద్మశాలి/2వ పెళ్లి /57Y / Govt. ఎంప్లాయి/70,000/-PM/సొంత ప్రాపర్టీ గల సెటిల్డ్ వరునికి FC/BC వధువు కావలెను. Ph: 9701605100 [HA-13628]

హిందూ మాల/29/5'8"/M.Tech/C. Govt.Jr.ఇంజినీర్/రైల్వే/80,000/-PM అందమైన వరునికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-13628]

కాపు/57 /B.Sc/ విడోయర్/ప్రభుత్వ ఉద్యోగం/ఇల్లు, ఆస్తి గల వరునికి కుల, మతంతో పనిలేని విడో ఒంటరి వధువు కావలెను. 6304443605 [HA-13626]

కాపు/2వ పెళ్లి/పిల్లలు లేరు/గుడ్ లుకింగ్/30/5'8"/B.Tech/SWE/నెలకు 1 లక్ష/కోట్ల ఆస్తి గల వరునికి వధువు కావలెను. కట్నప్రసక్తి లేదు. 8367619529 [HA-13626]

రెడ్డి/గుడ్ లుకింగ్/29/5'10"/B.Tech/ VIT/M.Tech/NIT/SWE/25 Lakh. PA/కోట్ల ఆస్తి గల వరునికి వధువు కావలెను. కట్నప్రసక్తి లేదు. 8367619529 [HA-13626]

కమ్మ/68yrs/5'8"/విడోవర్ 2L (pm) స్థిరాస్తులు కలిగిన ఒంటరి వ్యక్తికి తగిన వధువు కావలెను. మీకు 3 కోట్ల ఇల్లు నెలకు 2L జీవితకాలం ఇవ్వబడును. విడో, డైవర్సీ, పిల్లలు, కుల, వయో ప్రసక్తి లేదు. సంప్ర: 8374672391 [H-788777]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/ Divorcee/ IIT/ B.Tech/ M.Tech/ Dual degree/India or USA Flexible/ 200K /1992/6'/H1/Visa/Now in Hyd. * Cont:K.C. Reddy-Hyd- Ph: 9849321309

Reddy/USA Doctor V.Handsome Boy/ 1995/5'8"/10Cr. *USA Citizen/ MD/ 1988/6'/ * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/USA Doctor / H1 / Visa / MD/ 1990/5'10"/700K/500Cr *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/Now In Hyd/BE/BITS/MS/ USA/140K/400Cr/One Week Stay in Hyd-1995/6'/ *Cont: K.C. Reddy-Hyd Ph: 9849321309/ 9347807015

Reddy/Rich Family/Business/ B.Tech/ 1990/6'/1000Cr. *1989/5'11"/500Cr. *1994/ 5'11"/250Cr. *1993/5'10"/200Cr * Cont: K.C. Reddy-Ph: 9849321309

Reddy/B.Tech / MS /(SWEDEN)/5L/ M and 3L/M Rental income Very Handsome Boy/1997/5'9"/60Cr. * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/Business / B.Tech /Very Handsome Boy/1997/ 5'11"/ 100Cr/ 4Cr/yr Income-Hyd. * Cont: K.C. Reddy - Hyd. Ph: 9849321309/9347807015

Reddy/Business / Very Handsome Boy/ 1995/5'9"/500Cr/8L/M Rental Income/ BA/Hyd. * Cont : K.C. Reddy-Hyd. Ph:9849321309/9347807015

Reddy/B.Tech / MS/H1 / USA/Handsome Boy/1994/5'11"/100K/150Cr/ Hyd. * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/MBBS/MD/Very Handsome Boy/1995/5'10"/400Cr/Hyd. * Cont : K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/9347807015

వరుడు కావలెను

Reddy/Most Beautiful/Very Young/ Rich. *B.Tech/2001/5'3"/25Cr. *1998/ 5'4"/25Cr. *1999/5'2"/ *Cont: K.C. Reddy -Hyd Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech / Most Beautiful / Hyd/ 1992/ 5'3"/40Cr. *1996/5'7"40Cr. *1998/ 5'5"/100Cr. *1999/5'8"/15Cr. * Cont: K.C. Reddy-Hyd- Ph: 9347807015

Reddy/Divorcee/ Rich Family/ B.Tech/ Most Beautiful. *1991/5'4"/10Cr. *MBBS/ 1994/ 5'5"/50Cr. *B.Tech//1985/5'5"/400Cr. *Cont: K.C.Reddy-Hyd-Ph: 9849321309

Reddy/USA Doctors/MBBS/ MD/ 1992/ 5'7"/50Cr. *1992/5'4"/50Cr. *1990/5'6"/. *1989/5'4" *1992/5'4"/15Cr. *1996/5'2"/20Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/USA Doctor/Needs Doctor (or) Engineer USA/1996/5'8"/40Cr. *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/9347807015

Reddy /Divorcee/B.Tech/ Software Job Hyd/1993/5'4"/ 50L/yr/10Cr/ *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/(NIT)/Most Beautiful/1998/5'3"/Software Job Hyd/ 70L/yr/Rich Family. *Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309

Reddy/IIT/B.Tech/MS/USA/Beautiful/ 1996/5'7"/Rich Family. *IIT/USA/H1/ 1994/5'4"/ * Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/High Class Family/Rich. *B.Tech/ MBA/1995/5'6"/100Cr. &1997/5'4"/150Cr. *1994/5'6"/100Cr. *1994/5'3"/200Cr. * Cont: K.C. Reddy- Hyd- Ph: 9849321309

Reddy/Doctors Hyd/High Class Family/ Rich. *MBBS/ MD/1994/5'6"/ 100Cr. *1998/5'5"/25Cr. *1998/5'7"/ 50Cr. * Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015 [D-920]

శెట్టిబలిజ/28/5'10"/ B.Tech/ SWE/ 1.5L pm/ వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ/ గల వరునికి అందమైన వధువు కావలెను. Ph: 7386715262, 8019230588 (W) [HA-13631]

SC మాల/కట్నం ప్రసక్తిలేదు/ B.Tech / C. Govt. బ్యాంక్ మేనేజర్/SBI/ 80,000/-pm/ 5'10" ఎత్తు/ 29 సంll అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8341650195 [HA-13631]

రెడ్డి: 35yrs / 5'4"MA, B.Ed/Govt జాబ్/ 85K per Month/ కమ్మ/ 40yrs/ M.Tech/ సాఫ్ట్‌వేర్ జాబ్/ 1.3Lakh per Month వెల్ సెటిల్ వరులకు వధువులు కావలెను. Ph: 7995825318 [H-780725]

బ్రాహ్మణ/2వ పెళ్లి / 35yrs / పిల్లలు లేరు/కట్నం ప్రసక్తి లేదు/పురోహిత్ well settled వరుడికి వధువు కావలెను. Ph: 8688860224 [WB-1778348]

మాల : B.Tech. (IIT), MBA (IIM), 5'10 / 27 Y/ Very Fair/ 10 Cr. /1 Lac. సెంట్రల్ గవర్నమెంట్ జాబ్ చేస్తున్న వరుని కొరకు అర్జంట్‌గా సంప్ర. సెల్ : 92484 94810, 81065 01199, [M-264]

36 సంll/బిజినెస్ చేస్తూ ఉన్న 50 to 1Cr ప్రాపర్టీ ఉన్న వరునికి రెండవ/విడో పిల్లలు ఉన్న వారైనా సంllది॥ చౌరీ, కుల ప్రసక్తి లేదు. Ph: 8885582668, 7396730091 [HA-29824]

Reddy, Now Hyd-28/5'10"/B.Tech-MS-USA. *32/5'10"/MBBS Residency USA. *28/5'10"/B.Tech IIT-MS-USA-350K/ Rich. Cont: P.P.Reddy-9391198332. [H-189219]

Reddy, 25/5'4"/M.Com. *22/ 5'4"/B.Com. *26/ 5'4"/B.Tech/ SWE-Hyd. Cont: P.P.Reddy-9391198332. [H-189219]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి BS, 28, 6' 0", SWE, 200 K, Rich, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 6' 0", Developer, 150 k, 4.5 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 31, 5'7", Manager, 120 k, 25 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 10", SWE, 140 K, 9 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి MBBS, MD, 28, 5' 7", Doctor, Hyderabad, Rich Family Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 7", 35 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 26, 5'3", Analyst, 12 LPA, 20 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 26, 5' 5", SWE, 120 K, H1, USA, Fair& Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



www.avinashreddy.com
అవినాష్ రెడ్డి మ్యారేజెస్
(రెడ్డిలకు మాత్రమే)
D.V. Koti Reddy
690, Road No.3, Banjara Hills, (TV 9 : Opp. Colony) Hyderabad
98480 11818, 93933 11818

రెడ్డి BE, MS, 29, 5' 11", SWE, 140 K, 15 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 10", Developer, 86 K, 20 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5'10", Sr Developer, 120 K, 15 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MS, 30, 5' 9",Developer, 130 K, 5 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE (NIT), MS, 26, 5' 3", 20 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 4", SWE, 72 K, 3 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BDS, MDS, 27, 5' 7", Dentist, 2 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 5' 4", Engineer, 200 K, 10 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

Reddy, 2nd Marriage-42/5'9"/ B.Tech-MS-USA Citizen. *32/5'10"/ B.Tech-MS USA. *32/5'9"B.Tech-SWE-Hyd. Cont: P.P.Reddy-9391198332. [H-189219]

★

రెడ్డి/లేట్ మ్యారేజ్/32y/నెలకు లక్ష రూపాయల ఆదాయం సొంత ఇల్లు కోట్ల ప్రాపర్టీ గల హైదరాబాద్ వరుడికి కుల, కట్నం ప్రసక్తి లేని అమ్మాయి కావలెను. డైవర్సీ/విడో అయినా OK. డైరెక్ట్. Ph: 7989079290 [H-781441]

అమ్మాయి కావలెను. 1వ అన్ని కులాల కోమట్ల అబ్బాయి 35, ప్రైవేట్ లెక్చరర్, వ్యవసాయం 23 వేలు, ఆస్తి 46 లక్షలు M.Sc, M.Ed, నల్ల గొండ. 9121325068 [Y-772539]

★★

నో బ్రోకర్స్ : 43 సంll ఆర్థికంగా స్థిరపడి, బిజినెస్ చేస్తున్న, పిల్లలు లేని, BC, డివోర్సీ వరుడికి OC / BC వధువు కావలెను. మీ ఫోటో + బయోడేటా పంపగలరు. డైరెక్ట్ : 9515999969. [A-776735]

వరుడు కావలెను



2వ పెళ్లి/కుల ప్రసక్తి లేదు/35yrs/M.Sc/Govt. ఆఫీసర్ 3 లక్షలు (pm) 20 కోట్ల ఆస్తి గల పిల్లలు లేని తల్లిని అందమైన వెల్ సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను (పిల్లలు ఉన్నా & ఇల్లరికం OK) సంప్ర: 8341454870 [H-788777]

కుల పట్టింపు లేదు/2వ పెళ్లి/ 36yrs/Govt. ఎంప్లాయ్/3,00,000/-(PM) బాగా స్థిరపడి ప్రాపర్టీస్ కలిగిన అందమైన వధువుకు వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా & ఇల్లరికం OK) సంప్రదించండి : 9502046384 [H-788777]

క్రిస్టియన్ మాల/ఏకైక కుమార్తె/B.Tech/ C.Govt.టెక్నీషియన్/ఇస్రో/60,000/-PM/ 5'4"ఎత్తు/25 సంll అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8297439565 [HA-13622]

విశ్వబ్రాహ్మణ/B.Tech/Govt.Sr.Asst/ ఇన్‌కమ్‌టాక్స్ Dept/45,000/-PM/5'4" ఎత్తు/25 సంll అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9963410191 [HA-13622]

కమ్మ/విడో/ 49y/ 5'5"/V.Fair/Govt.Job/ సొంత ఇల్లు & రెంట్స్/20 ఎకరాల మాగాణి/ 2L/PM/ వెల్ సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తి లేదు. Ph : 9492718486 [H-788921]

వైశ్య/60y /విడో/ 5'4"/యూనివర్సిటీలో జాబ్/60K PM/సొంత ఇల్లు ఫైనాన్స్ బిజినెస్/ 1L PM/ఆస్తి, కుల పట్టింపులేని వధువుకు వరుడు కావలెను. Ph: 8885239030 [H-788921]

OC/50y/విడో /Govt.Principal / Own School/Own Super Market/16 Acres Land/18 Lac Income. గల వధువుకి FC/BC వరుడు కావలెను. Ph: 8332853512 [H-788921]

FC/విడో/55y / Central Govt.Job/ 3 Acres Land/1L Income/సొంత ఇల్లు గల వధువుకి FC/BC వరుడు కావలెను. Ph: 6301342958 [H-788921]

SC మాదిగ & క్రిస్టియన్/B.Tech, MBA/ C.Govt.డిప్యూటీ మేనేజర్/SBI/65000/-PM/ 5'5"ఎత్తు/26 సంll అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9676995093 [HA-13628]

SC మాల/ B.Tech / C.Govt.Asst. మేనేజర్/యూనియన్ బ్యాంక్/70,000/-PM/ 5'5"ఎత్తు/26 సంll అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8897389698 [HA-13628]

కాపు/కుల ప్రసక్తి లేదు/55yrs/ ఫ్యామిలీ పెన్షన్/ & సొంత ఇల్లు గల వధువుకు వరుడు కావలెను. Ph: 8179207047 [HA-13628]

దూదేకుల (తెలుగు/ఆంధ్ర)/27/4'8"/ B.Tech/Software Job వధువుకు (పేరెంట్స్ ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్) Hydలో జాబ్ చేస్తూ స్థిరపడిన వరుడు. ఫోటో ప్రొఫైల్ పంపండి. డైరెక్ట్. 7386969035 [HA-13626]

రెడ్డి/2nd మ్యారేజ్/కుల, ఆస్తి ప్రసక్తి లేదు/ వయసు:30, చదువు:డిగ్రీ/సొంత వ్యాపారం కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) Ph: 9515673252 [HA-13626]

రెడ్డి/చాలా అందమైన/ 25 / 5'6"/ B.Tech/SWE/కోట్ల ఆస్తి & గుడ్ ఫ్యామిలీ గల వధువుకి వరుడు కావలెను. 8367619529 [HA-13626]

రజక/చాలా అందమైన/కుల పట్టింపు లేదు/ 33 / 5'3"/ B.Tech/జాబ్/వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ గల వధువుకి వరుడు కావలెను. 8367619529 [HA-13626]

కుల పట్టింపు లేదు/గుడ్ లుకింగ్/2వ పెళ్లి/పిల్లలు లేరు/36/5'3"/ B.Tech/ సాఫ్ట్‌వేర్/కోట్ల ఆస్తి గల వధువుకి వరుడు కావలెను. 8367619529 [HA-13626]

రెడ్డి/35yrs/కుల పట్టింపు లేదు/లేట్ మ్యారేజ్/ ఫెయిర్ /Govt.ఎంప్లాయ్/1.5 లక్ష (pm) వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ & 4 సొంత ఇళ్లలు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర: 8374802603 [H-788777]

కాపు/42yrs/కుల పట్టింపు లేదు/ఫెయిర్/2nd మ్యారేజ్/ విడో/సొంత బిజినెస్ 1 లక్షలు (pm). వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ & 2 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర: 9492081545 [H-788777]

రజక/B.Tech/ C. Govt. ట్యాక్స్ ఆఫీసర్/ ఇన్‌కమ్‌టాక్స్ Dept./ 60,000/-pm/ 5'4" ఎత్తు/ 25 సంll అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-13631]

CNB/కాపు/27/5'6"/B.Tech/ 10 Lakhs P.A/ కోట్ల స్థిరాస్తి కలిగి ఎకరాల వ్యవసాయ భూమి గల అందమైన వధువుకు వెల్‌సెటిల్డ్ వరుడు కావలెను. Ph: 9247217621 [HA-13631]

బ్రాహ్మణ: 26/5'4"/B.Tech/ *28/5'3"/ B.Sc *30/5'4"/MBA/27/5'3"/ ఇంటర్ వధువులకు వరులు కావలెను కట్నాలు ఆశించని/ మధ్యతరగతి/ పురోహితులకు ప్రాధాన్యం. Ph: 7207634758 [H-13631]

కుల ప్రసక్తిలేదు/విడో/55y/ విజయవాడ/ Hydలో Own House (Rents) Lands / Wellsettled ఏ బాదరా బందీలేని, పిల్లలులేని ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను (సపోర్ట్ ఉండును). Ph: 8519803423. [H-781245]

రెడ్డి/విడో/48y/5'5"/PG/ Govt. Emp VRS/ 80K pm/ మార్బుల్ & గ్రానైట్ బిజినెస్/10 ఎ॥ ల్యాండ్/Own House / 3L pm/ కోట్ల ప్రాపర్టీ ఫ్యామిలీ కోల్పోయిన వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను (పిల్లలున్నా Ok). Ph: 9160725801 [H-781245]

బ్రాహ్మణ/విడో/49y/5'4"/PG/ Govt. Emp VRS/60K pm/ 2 ఇల్లులు, Own బిజినెస్/10 ఎ॥ పొలం/Rents/3L pm కోట్ల ప్రాపర్టీ గల అమ్మ తప్ప ఫ్యామిలీని కోల్పోయిన వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను Ph: 7386919413 [H-781245]

కాపు/25/5'6"/Fair/ MS/ Working in Australia, కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను Ph: 8096592212 [H-781245]

SC మాల హిందూ : B.Tech 25y/5'4" సాఫ్ట్‌వేర్ ఇన్ఫోసిస్ (HYD) 60K per Month/చాలా అందమైన వధువుకు తగిన వరుడు కావలెను Ph: 9705960270 [H-780725]

పద్మశాలి : Caste No bar/ 46yrs/ 5'3"/ DEO (District Education Officer) విడో/ పిల్లలు లేరు/ సొంత ఇల్లు/ 17 ఎకరాల అగ్రికల్చర్ ల్యాండ్ గల వధువుకి వరుడు కావలెను. Ph: 9652877595 [H-780725]

బ్రాహ్మణ/33yrs/ 5'2"/ ఇంటర్/ 29 years /5'4"/ డిగ్రీ/ 25yrs/ 5'2"/ MBA వధువులకు వరులు కావలెను./రిట్వైర్/Pvt, Govt జాబ్ &పురోహితం అయినా Ok Ph: 9110723130 [H-780725]

కాపు : 28 Yrs/5'4"/ కలర్: Fair/ B.Tech/ సాఫ్ట్‌వేర్ జాబ్/ 80k per Month/ Open Plots & Own house వెల్ సెటిల్. Ph: 8500427582 [H-780725]

మహేంద్ర/27 Yrs / 5'.4"/M.S. (Computers) Software Engineer / Canada Visa గల వధువుకు Canada Software వరుడు కావలెను.కులప్రసక్తి లేదు ✆ 98482 42880 [B-1193462]

ఆర్యవైశ్య/23y&24y & 26y & 28y & 30y & 32y&34y&36y&39y&41y&43y&45y&47y& 49y&51y &53y&55y &57y&59y/జి.సుప్రజా గుప్తా "మా సేవ". PH/WA: 9291503949 [H-780723]

Reddy Br. 26/5'6"/B.Tech (Bits) MS-USA/200Cr. *24/5'5"/B.Tech- MS-USA. 20Cr. *25/5'6"/B.Tech, SWE, 20Cr. Cont: P.P.Reddy-9391198332 [H-189212]

Reddy/30/5'5"/MD (Pediatrics) 15Cr. *24/5'5"/MD (Radiology) 2nd yr. *25/5'5"/MD (Gynic). Cont : P.P.Reddy-9391198332 [H-189212]

Sunni Muslim/30/5'6"/Parents Invite Correspondence for their Beautiful Daughter, Looking for a Well Settled Groom Working in Hyd. 9949344520 [H-792895]

వేదికలు



రజక వివాహ వేదిక (1994)/ డాక్టర్స్/ ఇంజినీర్స్/ Abroad/ USA/ UK/ B.Ed/ Govt Job సంబంధాలకై సంప్రదించండి ఫోన్: 8106303155/ 9391265304. [H-788921]

Reddys Only దేశ విదేశ-S/W, Doctors & Business వధూవరుల 1వ, 2వ సంబంధాల ప్రత్యేక శ్రద్ధతో కుదుర్చబడును. సంప్ర: 7207633079 [HA-13626]

వడ్డెర వధువు వివాహ సంబంధాలు కుదుర్చబడును. దేశ, విదేశ తక్షణ సంబంధాల కొరకు సంప్రదించండి : 9381553423 [HA-13626]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Srinivas. Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13627]

Kamma - Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas. Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13627]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Srinivas. Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13627]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam. Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13627]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Shyam. Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13627]

రెడ్డి, కమ్మ, కాపు, ముదిరాజ్, పద్మశాలి, గౌడ అన్ని కులాల వారికి మొదటి, రెండవ సంబంధములు చూడబడును. Ph: 9640609128, 6301777958 [H-781245]

ధృవ మ్యారేజెస్. అన్ని కులాల వారికి 1/2/విడో/డైవర్స్ తగిన సంబంధాలు చూడబడును. 22 నుండి 60 సంll వారికి. 9949395407 [H-780919]

సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే. అన్ని కులాలవారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర: 8555980066/6302543297 [HA-10941]

పెళ్లి-పెళ్లి-పెళ్లి, ఎక్కడ ! ఎప్పుడు!! ఎలా!!! సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, అబ్రాడ్,రిచ్ వారికి ప్రత్యేక శ్రద్ధతో ఫాస్ట్ సెటిల్‌మెంట్.20years, పూర్ణ మాట్రిమోని, తిరుపతి, 7093722724. [T-1455]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/Est: 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/2nd వేద/విదేశ సంబంధాలకై సంll Sవాములు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకులు: స్వర్గీయ S.నారాయగౌడ్, Ph: 8790690909 [H-788922]

★

Free Registration బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE, Govt. Doctors, MNC Matches, Late & 2nd Matches కై సంప్రదించండి: 9704656103, 9533608887 (Whatsapp). [HA-245]

పద్మశాలి వధూవరుల స్వయంవరం (Online) 9th July Free Registration. bhavanimatrimony.com. Hyderabad. Ph: 9704656103, 9533608887 [HA-195]

విశ్వ బ్రాహ్మణ వధూ-వరుల స్వయంవరం (online) 13th August 2023, Free Registration. bhavanimatrimony.com Hyd. Ph: 9704656103, 9533608887 [HA-297]

★★

గాంధర్వ మ్యారేజెస్ : ఆంధ్ర మరియు తెలంగాణ అంతటా అన్ని కులముల మతముల వారికి సంబంధాలు చూడబడును. 8985611100. [C-785857]

మాల (క్రైస్తవ, హిందూ) B.Tech, M.Tech, MS, MBA, MBBS చదువులతో డాక్టర్స్, సాఫ్ట్‌వేర్, బ్యాంక్, Govt జాబ్ చేస్తున్న వధూవరుల వివరాలకు Kalyanamala.org. ✆ 94405 45049. [B-1193455]

కళ్యాణం మ్యారేజ్ బ్యూరో గచ్చిబౌలి, Hyd, AP, రెడ్డీస్, కమ్మ, కాపులకు, సాఫ్ట్‌వేర్, US, UK, AS, CANADA సంబంధములు కుదర్చబడును. ✆ 93922 34044, 98495 17613 [B-1193878]

1వ, 2వ, తోడు, ఒంటరి, రిటైర్డ్ సంబంధాలు కలవు. అన్ని కులాల వారికి ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్. సంప్ర : 83095 25477 [V- 797221]

హైకోర్టు జడ్జి, అడ్వొకేట్ జనరల్ ప్రత్యేక పూజలు



జస్టిస్ నవీన్‌రావు, రాష్ట్ర అడ్వొకేట్ జనరల్ ప్రసాద్‌ను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు

కొత్తపల్లి/కరీంనగర్ క్రైం: కరీంనగర్ జిల్లా కొత్తపల్లి శ్రీ సత్యనారాయణస్వామి ఆలయంలో శనివారం హైకోర్టు జడ్జి జస్టిస్ పి.నవీన్‌రావు, రాష్ట్ర అడ్వొకేట్ జనరల్ శివానంద ప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వీరిని ఆలయ వ్యవస్థాపకుడు బి.రాంచంద్ర, మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు ఘనంగా సత్కరించారు. అలాగే వీరిని ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్, సీపీ ఎల్.సుబ్బారాయుడు మర్యాదపూర్వకంగా కలిసి జ్ఞాపిక అందజేశారు.

మధ్యప్రదేశ్ అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టండి

సీఎం చౌహాన్‌కు ఎంపీ కృష్ణయ్య విజ్ఞప్తి



శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కలిసిన ఎంపీ కృష్ణయ్య

కాచిగూడ (హైదరాబాద్): మధ్యప్రదేశ్ అసెంబ్లీలో బీసీ బిల్లుపై తీర్మానించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. తెలుగు రాష్ట్రాలు అమలు చేస్తున్నట్టే విద్య, ఉద్యోగ పథకాలు.. బీసీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్, హాస్టళ్లు, బీసీ, ఎస్సీ, ఎస్టీల గురుకుల పాఠశాల పథకాలను మధ్యప్రదేశ్‌లోనూ అమలు చేయాలని కోరారు. న్యాయమైన బీసీల డిమాండ్లకు పార్టీ పరంగా పూర్తి మద్దతిస్తామని, ప్రధానితో చర్చిస్తామని చౌహాన్ హామీనిచ్చారని కృష్ణయ్య చెప్పారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పథకాలను మధ్యప్రదేశ్‌లో అమలు చేస్తున్నామని చెప్పారన్నారు.

లారీ ఢీకొని.. నాలాలో కూరుకుపోయి..

ఆటోలోని నలుగురు మృతి.. ఐదుగురికి గాయాలు

- ఆదిలాబాద్ జిల్లాలో ఘటన



రోడ్డుపై ఉన్న సూచిక సమీపంలో ప్రమాదం జరగగా హైవే పక్కన ఉన్న నాలాలో పడ్డ ఆటో

సాక్షి, ఆదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం మేకలగండి వద్ద హైవే నంబర్ 44లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వన్‌వేలో గుర్తు తెలియని భారీ వాహనం ప్రయాణికులతో వెళ్తున్న ఆటోను వెనుకనుంచి ఢీకొనడంతో రహదారికి సుమారు 20 అడుగుల దూరంలో ఉన్న పెద్ద నాలాలో ఆటో కూరుకుపోయింది. ఈ ఘటనలో నలుగురు దుర్మరణం చెందగా, ఐదుగురు గాయాలపాలయ్యారు.

ప్రత్యేక ప్రార్థనలకు వెళ్లివస్తూ..

ఆదిలాబాద్‌కు చెందిన ఆటోడ్రైవర్ కుటుంబం, మరో కుటుంబంతో కలిసి 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇచ్చోడలోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనల కోసం శుక్రవారం రాత్రి బయల్దేరి వెళ్లింది. శనివారం వేకువజామున 3 గంటల ప్రాంతంలో ప్రార్థనలు పూర్తి కావడంతో ఆదిలాబాద్‌కు తిరుగు ప్రయాణం అయ్యారు. ఇచ్చోడ బైపాస్ దాటుకుని హైవే పైనుంచి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఆటో డ్రైవర్ ఏముల పొచ్చన్న (58) ఆయన భార్య గంగమ్మ (48), కూతురు శైలజ (28), మరో కుటుంబానికి చెందిన మడావి సోంబాయి (63) సంఘటన స్థలంలోనే మృతి చెందారు. మరో ఐదుగురు గాయపడ్డారు. ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్నారు. ఆటోను ఢీకొన్న తర్వాత భారీ వాహనం ఆగకుండా వెళ్లిపోయింది. పోలీసులు ఆ వాహనం ఆచూకీ కనుక్కునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటనా స్థలి నుంచి కొద్ది దూరంలోనే కొద్ది నెలల కిందటే జరిగిన ప్రమాదంలో నలుగురు చనిపోయారు. ప్రధానంగా ఈ మార్గం పల్లంగా ఉండటంతో లారీలు న్యూట్రల్‌లో నడుపుతారు. ఈ ప్రమాదానికి కూడా అదే కారణమని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

మృత్యువును జయించిన చిన్నారులు

ఈ ప్రమాదంలో మృతి చెందిన శైలజ కుమార్తెలు కూడా అదే ఆటోలో ఉన్నారు. మూడేళ్ల వయసున్న ఆరాధ్య, ఎనిమిది నెలల పసిబిడ్డ అర్పిత ప్రమాదం నుంచి క్షేమంగా బయటపడినప్పటికీ వారి తల్లి మృతిచెందడం చూస్తున్నవారిని కంటతడి పెట్టించింది.

అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్యం

- నిమ్స్‌లో ప్రత్యేక ఓపీ కార్డు కౌంటర్‌ను ప్రారంభించిన సింగరేణి సంస్థ డైరెక్టర్ ఎస్.బలరామ్



నిమ్స్‌లో ఏర్పాటు చేసిన సింగరేణి ఉద్యోగుల కౌంటర్లను ప్రారంభిస్తున్న సింగరేణి ఫైనాన్స్ డైరెక్టర్ ఎస్ బలరామ్

లక్డీకాపూల్ (హైదరాబాద్): నిమ్స్‌లో అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తున్నారని సింగరేణి కాలరీస్ సంస్థ ఫైనాన్స్ అండ్ పర్సనల్ డైరెక్టర్ ఎస్.బలరామ్ అన్నారు. శనివారం నిమ్స్ ఓపీడీ, స్పెషాలిటీ, మిలీనియం బ్లాక్‌లలో సింగరేణి ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓపీ కౌంటర్లను నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్పతో కలిసి ఆయన ప్రారంభించారు. అంతకు ముందు ఆస్పత్రిలో లభిస్తున్న వైద్య సేవలను సంస్థ కోఆర్డినేషన్ జీఎం ఎం.సురేశ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని అన్ని విభాగాల్లో అందుతున్న ఆధునిక వైద్య సేవలను నిమ్స్ డైరెక్టర్ వివరించారు. అనంతరం బలరామ్ మాట్లాడుతూ.. నిమ్స్‌లో విశేష అనుభవంగల వైద్య నిపుణుల ద్వారా అందుతున్న అత్యాధునిక వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి ఉద్యోగులకు సూచించారు. కాగా, సింగరేణి ఉద్యోగులు అంటే మా ఉద్యోగులు అనే భావనతో సేవలందిస్తున్నామని నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప తెలిపారు. సింగరేణి డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాలకోటయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

యాదాద్రిలో ఏపీ హైకోర్టు జడ్జి పూజలు



ఏపీ హైకోర్టు జడ్జి జస్టిస్ గోపాలకృష్ణారావుకు లడ్డూ ప్రసాదం అందజేస్తున్న ఆలయాధికారి

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ వి.గోపాలకృష్ణారావు కుటుంబ సభ్యులతో కలిసి శనివారం పూజలు చేశారు. ముఖమండపంలో సువర్ణ పుష్పార్చన, అష్టోత్తర పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఆచార్యులు జస్టిస్ గోపాలకృష్ణారావుకు సంప్రదాయ స్వాగతం పలికారు. ఆచార్యులు వేదాశీర్వచనం చేసిన అనంతరం అధికారులు లడ్డూ ప్రసాదం అందజేశారు.

కృష్ణా ట్రిబ్యునల్ గడువు మరోసారి పొడిగింపు

సాక్షి, హైదరాబాద్: జస్టిస్ బ్రిజేశ్ కుమార్ నేతృత్వంలోని కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్–2 గడువును కేంద్ర ప్రభుత్వం మరోసారి పొడిగించింది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపకాలపై నివేదిక సమర్పించేందుకు ఈ నెల 31తో గడువు పూర్తికానుండగా, వచ్చే ఏడాది మార్చి 31 వరకు పొడిగిస్తూ కేంద్ర జలశక్తి శాఖ శుక్రవారం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని సెక్షన్ 89 ప్రకారం.. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో నీటి కేటాయింపులు జరగని ప్రాజెక్టులకు నిర్దేశిత కేటాయింపులు జరిపే బాధ్యతను కృష్ణా ట్రిబ్యునల్‌కు గతంలో కేంద్ర ప్రభుత్వం అప్పగించింది. నీటి కొరత ఉన్న సమయాల్లో ప్రాజెక్టుల వారీగా నీటి విడుదలకు సంబంధించిన ఆపరేషన్ ప్రొటోకాల్ రూపకల్పన బాధ్యతలను సైతం కృష్ణా ట్రిబ్యునల్‌దే. ఇందుకోసం అప్పట్లో ట్రిబ్యునల్ గడువును పొడిగించింది. ఆ తర్వాత ఏటా వరుసగా గడువు పెంచుకుంటూపోతోంది. సెక్షన్ 89 ప్రకారం గతంలో ట్రిబ్యునల్ ద్వారా ఇప్పటికే కేటాయింపులు జరిగిన ప్రాజెక్టుల కోటాలు యథాతథంగా కొనసాగనున్నాయి. నీటి కేటాయింపులు లేని ప్రాజెక్టులకు కొత్తగా కేటాయింపులను ప్రతిపాదిస్తూ వచ్చే ఏడాది మార్చి31లోగా కృష్ణా ట్రిబ్యునల్ కేంద్రానికి నివేదిక సమర్పించాల్సి ఉంటుంది.

విద్యార్థులకు సికిల్‌సెల్, తలసేమియా పరీక్షలు

తొమ్మిది జిల్లాల్లో పీఓసీ టెస్టులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పడమట నర్సాపురం ఆశ్రమ పాఠశాలలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

సాక్షి ప్రతినిధి, భద్రాద్రి కొత్తగూడెం: ప్రాణాంతక వ్యాధులైన తలసేమియా, సికిల్‌సెల్ ఎనీమియాలను నిర్మూలించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నడుం బిగించాయి. ఈ మేరకు వ్యాధి లక్షణాలు ఉన్న వారిని ముందుగానే గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించాయి. ఇందుకోసం ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులకు రక్త పరీక్షలు చేస్తున్నారు. ఈ వ్యాధులకు సంబంధించి 2018లో రాష్ట్రంలో ఓసారి ప్రాథమికంగా ర్యాపిడ్ టెస్టులు నిర్వహించారు. అందులో గోదావరి, కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న తొమ్మిది జిల్లాలు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మంచిర్యాల, ఆదిలాబాద్, కుమరంభీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు, నాగర్‌కర్నూల్‌లో సికిల్‌సెల్, తలసేమియా లక్షణాలు ఎక్కువగా ఉన్నట్టు తేలింది. మరింత లోతుగా వివరాలు సేకరించేందుకు ఇప్పుడు పీఓసీ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఒక్కో కిట్‌కు రూ.1600 వరకు ఖర్చు చేస్తున్నారు. భద్రాద్రి జిల్లాలో ఈనెల 3న పరీక్షలు మొదలయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 55 వేల మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటి వరకు 16 వేల మందికి పూర్తయ్యాయి.

వర్షాకాల సేవలకు సన్నద్ధం

- 210 మంది అగ్నిమాపకశాఖ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ

సాక్షి, హైదరాబాద్: వర్షాకాలంలో వరద ముప్పు ప్రాంతాల్లో సేవలందించేందుకు తెలంగాణ అగ్నిమాపకశాఖ సన్నద్ధమవుతోంది. ఇప్పటికే వర్షాలు ప్రారంభం కావడంతో గత అనుభవాల దృష్ట్యా.. వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉన్నట్టు అగ్నిమాపకశాఖ అధికారులు తెలిపారు. వర్షాకాలంలో చేపట్టే సహాయక చర్యలపై ఇప్పటికే సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్టు పేర్కొన్నారు. అగ్నిమాపకశాఖ వద్ద 13 ఇన్‌ఫ్లాటబుల్ బోట్లు (గాలితో కూడిన బోట్లు) అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీటి నిర్వహణపై నలుగురు డీఎఫ్‌వోలు (డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్లు), 11 మంది అడిషనల్ డీఎఫ్‌వోలు, 27 మంది ఎస్‌ఎఫ్‌వోలు (స్టేషన్ ఫైర్ ఆఫీసర్), 168 మంది ఫైర్‌మన్‌లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్టు వివరించారు. వారిని లోతట్టు ప్రాంతాల్లో ముందస్తుగానే అందుబాటులో ఉంచుతున్నట్టు వెల్లడించారు.






వీడు హీరో అయితే.. ఏ మిషనైనా పాజిబుల్!

➤ 4 వేల అడుగుల ఎత్తున్న ఒక పర్వతం.. అక్కడ ఫుట్‌పాత్ సైజులో ఉన్న స్టీల్ ర్యాంప్.. దానిపై ఒక వ్యక్తి 200 కిలోమీటర్ల వేగంతో బైక్‌పై దూసుకెళ్తున్నాడు.. అందరూ అలా నోరెళ్లబెట్టి చూస్తున్నారు.. అంతే.. ఒక్కసారిగా పర్వతం మీద నుంచి జంప్ చేసేశాడు.. అందరి గుండెలు దడదడలాడుతున్నాయి.. మృత్యువుకు అతనికి మధ్య ఉన్నది ఒక్క పారాచూట్ మాత్రమే.. దాన్ని సమయానికి తెరవకుంటే.. అతడి శవం ఆనవాలు కూడా దొరకదు.. పారాచూట్ తెరుచుకుంది. అతడు క్షేమంగా ల్యాండ్ అయ్యాడు. ప్రపంచ సినిమా చరిత్రలోనే అతిపెద్ద స్టంట్‌గా పేరొందిన ఈ సాహసాన్ని విజయవంతంగా పూర్తి చేసిన ఆ వ్యక్తి..

టామ్ క్రూజ్.. హాలీవుడ్ డాషింగ్ హీరో.. వయసు జస్ట్ 61 ఏళ్లు!!!

➤ మిషన్ ఇంపాజిబుల్ సిరీస్‌లోని తాజా చిత్రం డెడ్ రెకనింగ్ పార్ట్ 1 కోసం ఈ సాహసాన్ని చేశారు. సినిమాలో కేవలం 60 సెకన్లు ఉండే ఈ సన్నివేశం కోసం రిహార్సల్స్ మూడేళ్ల క్రితం ప్రారంభమయ్యాయని ఈ చిత్ర స్టంట్ కోఆర్డినేటర్ ఈస్ట్‌వుడ్ చెప్పారు. శిక్షణలో భాగంగా మన హీరో 13 వేల మోటార్ క్రాస్ జంప్స్, 500 స్కైడైవ్స్ చేశారట. '200 కిలోమీటర్ల వేగంతో బైక్ మీద వెళ్లి.. పర్‌ఫెక్ట్‌గా జంప్ చేయాలి. అదే సమయంలో గాలిలో కరెక్టు టైంకి బైక్‌ను వదిలేయాలి.. భూమికి 500 మీటర్ల ఎత్తులో ఉన్నప్పుడు పారాచూట్‌ను తెరవాలి. సరిగా బాలెన్స్ చేసుకుంటూ నేలపై దిగాలి. ఇందులో ఏ ఒక్క విషయంలో చిన్నపాటి తేడా జరిగినా ఇక అంతే.. టామ్‌కు చిన్నప్పటి నుంచి బైక్ డ్రైవింగ్ మీద మంచి గ్రిప్ ఉంది. అది ఇక్కడ ఉపయోగపడింది' అని ఈస్ట్‌వుడ్ తెలిపారు.

మీకో విషయంలో తెలుసా..?

ఒక బైక్ మీద వేగంగా వెళ్లి.. పర్వతంపై నుంచి దూకి.. వెంటనే పారాచూట్ తెరిచి.. ల్యాండ్ అవ్వాలన్నది టామ్ క్రూజ్ చిన్నప్పటి కల అట. చిన్నప్పుడు ఇంట్లో ర్యాంప్‌లాంటిది ఏర్పాటు చేసుకుని.. సైకిల్ మీద ఇలా జంప్ చేసిన ఘటనలు ఎన్నోనట. అలాగే దెబ్బలు తిన్న ఘటనలు కూడా.. ప్రాణాలకు తెగించి మరీ చేసిన ఈ స్టంట్‌తో ఇన్నాళ్లకు ఆయన కల తీరిందన్నమాట. ఈ వీడియోను నెట్లో చూసి నోళ్లంతా సూపర్ అనేస్తున్నారు. ఏంటీ సింపుల్‌గా సూపరా..

– సాక్షి, సెంట్రల్ డెస్క్

ఇది సూపర్‌సే ఊపర్!!







45 ఏళ్ల వరుడు..13 ఏళ్ల వధువు

అబ్బాపూర్(బి) తండాలో అర్ధరాత్రి బాల్య వివాహం



నవీపేట (నిజామాబాద్ జిల్లా): జిల్లాలోని నవీపేట మండలం ఫకీరాబాద్ గ్రామానికి చెందిన అబ్బాపూర్ (బి) తండాలో ఓ తండ్రి రూ.60 వేలకు ఆశపడి 13 ఏళ్ల తన కూతురుకు బాల్య వివాహం జరిపించేశాడు. గ్రామానికి చెందిన కొంతమంది యువకులు బాలిక తండ్రిని నిలదీయడంతో అప్పటికే పెళ్లికొడుకు బాలికతో కలిసి పరారయ్యాడు. ఫకీరాబాద్ గ్రామానికి చెందిన మలావాత్ సాయెబ్‌రావ్ (45)కు అప్పటికే పెళ్లయి ఇద్దరు పిల్లలున్నారు. అబ్బాపూర్ (బి) తండాకు చెందిన ఓ వ్యక్తి తన కూతుర్ని సాయెబ్‌రావ్‌కు ఇచ్చి వివాహం జరిపించాలని నిర్ణయించుకున్నాడు. అందుకుగాను సాయెబ్‌రావ్ వద్ద నుంచి రూ.60 వేలను బాలిక తండ్రి తీసుకున్నాడు.దీంతో శుక్రవారం అర్ధరాత్రి గుట్టుచప్పుడు కాకుండా ఇరువురు బంధువుల సమక్షంలో బాలికకు పెళ్లి జరిపించేశారు. అయితే బాల్యవివాహం గురించి తెలుసుకున్న గ్రామానికి చెందిన కొంతమంది యువకులు వెళ్లి బాలిక తండ్రిని, పెళ్లిపెద్దలను నిలదీయగా వారు సమాధానం చెప్పలేక నీళ్లు నమిలారు. దీంతో ఆ యువకులు హెల్ప్‌లైన్ ద్వారా పోలీసులకు, ఐసీడీఎస్‌కు సమాచారం ఇచ్చారు. ఈలోగా సాయెబ్‌రావ్ బాలికను తీసుకుని పారిపోయాడు. సమాచారం అందుకున్న డీసీపీవో చైతన్యకుమార్, చైల్డ్‌హెల్ప్‌లైన్ ప్రాజెక్ట్ కో–ఆర్డినేటర్ జ్యోత్స్నదేవి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ భాగ్యలక్ష్మి గ్రామానికి వెళ్లి విచారించారు. బాలిక తండ్రి అందుబాటులో లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. సాయెబ్‌రావ్‌తో పాటు పెళ్లికి సహకరించిన పెద్దలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఘటనపై జీపీ కార్యదర్శి షేక్ అహ్మద్ పాషా ఫిర్యాదు చేశారు.

ఎస్4 బోగీలో షార్ట్ సర్క్యూట్?

సాక్షి,యాదాద్రి/బీబీనగర్: ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ రైలు ఎస్–4లో షార్ట్ సర్క్యూట్‌తోనే అగ్ని ప్రమాదం జరిగిందని ఫోరెన్సిక్ నిపుణులు ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు సమాచారం. యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మాయపల్లి– పగిడిపల్లి మధ్యన శుక్రవారం ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ రైలుకు జరిగిన అగ్ని ప్రమాదంపై రైల్వే అధికారులు శనివారం ఉన్నత స్థాయి విచారణ చేపట్టారు. రైల్వే శాఖకు చెందిన ఎలక్ట్రానిక్ విభాగం సిబ్బంది బోగీలకు కింది భాగంలో గల బ్యాటరీలను క్షుణంగా పరిశీలించారు. బ్యాటరీల ద్వారా షార్ట్‌సర్క్యూట్ తలెత్తి వుండవచ్చని అనుమానిస్తున్నారు. సిగరెట్ తాగి ప్రయాణికులు ఎవరైనా టాయిలెట్‌లలో పడివేయడంతో అగ్గి రాజుకుందా అన్న కోణంలో విచారణ చేయగా అలాంటి ఆనవాళ్లు లేనట్లు అధికారులు ఒక స్పష్టతకు వచ్చారు. విచారణకు సంబంధించిన పూర్తి నివేదికను సిద్ధం చేశారు.

ఫలక్‌నుమా రైలు ప్రమాదానికి అదే కారణమని అంచనా

- 'సిగరెట్' వల్ల కాదని నిర్ధారణ
- బీబీనగర్ స్టేషన్‌కు రైల్వే అధికారుల బృందం



కాలిపోయిన బోగీలను పరిశీలిస్తున్న రైల్వే సేఫ్టీ విభాగం నిపుణులు

32విభాగాల అధికారుల విచారణ

ఘటనపై 32 విభాగాలకు చెందిన రైల్వే, రాష్ట్ర పోలీస్ అధికారులు విచారణ ప్రారంభించారు. బీబీనగర్ రైల్వేస్టేషన్‌లో ఉంచిన కాలిపోయిన బోగీలను శనివారం సుమారు 50 మంది అధికారులు పరిశీలించారు. ఎస్–4 బోగీతో పాటు కాలిపోయిన అన్ని బోగీల బ్యాటరీలను క్షుణ్ణంగా పరిశీలించారు. రిజర్వేషన్ బోగీల్లో సెల్‌ఫోన్ చార్జింగ్ సాకెట్‌లలో ఏమైనా స్పార్క్ వచ్చిందా, లేక రైలు చక్రాల కింద నిప్పు రవ్వలు లేచి బోగీ అంటుకుందా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. కాగా, కాలిపోయిన బోగీల్లో అధికారులకు బంగారు, వెండి ఆభరణాలు లభించాయి. అవి కాలిపోయి నల్లగా మారాయి. అలాగే ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్‌లు, సెల్‌ఫోన్ చార్జర్‌లు కాలిపోయి కన్పించాయి.





సీజేను సన్మానిస్తున్న తెలంగాణ న్యాయమూర్తుల సంఘం ప్రతినిధులు

'జిల్లా కోర్టుల ఏర్పాటులో సీజే కృషి అభినందనీయం'

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని 33 జిల్లాలకు జిల్లా న్యాయస్థానాలను, న్యాయ సేవాధికార సంస్థలను ఏర్పాటు చేయడంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ కృషి అభినందనీయమని తెలంగాణ న్యాయమూర్తుల సంఘం కొనియాడింది. పదోన్నతికి సుప్రీం కోర్టు సిఫార్సు చేసిన జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌ను సంఘం ప్రతినిధులు శనివారం ఆయన నివాసంలో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నందికొండ నర్సింగ్‌రావు, ఉపాధ్యక్షుడు సుదర్శన్, ప్రధాన కార్యదర్శి కె.మురళీమోహన్, సహాయ కార్యదర్శి ఉపేందర్‌రావు, కార్యవర్గ సభ్యులు మంద వెంకటేశ్వరరావు, శ్రీ జలీల్, శ్రీ రాజు, శ్రీ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

భూమి పంచుకుని అమ్మను గెంటేశారు

కరీంనగర్ జిల్లా హిమ్మత్‌నగర్‌లో ఘటన



మధురమ్మ

వీణవంక (కరీంనగర్ జిల్లా): కొన్నేళ్లక్రితం భర్త చనిపోతే ఉన్న ఇద్దరి కొడుకులకు సమానంగా భూమిని పంచి ఇచ్చేసింది ఓ తల్లి. భూమిని పంచుకున్నట్లే ఆమె పోషణను కూడా కొడుకులిద్దరూ సమానంగా పంచుకున్నారు. నెలలో 15 రోజులు ఒకరి దగ్గర, మరో పక్షం రోజులు మరో కొడుకు వద్ద ఉండేలా వంతుల ఒప్పందం చేసుకున్నారు. అయితే ఇప్పుడా తల్లి రెండు రోజుల నుంచి తిండీ తిప్పలు లేక రోడ్డున పడింది. ఈ ఘటన కరీంనగర్ జిల్లా వీణవంక మండలం హిమ్మత్‌నగర్ గ్రామంలో చోటు చేసుకొంది. గ్రామానికి చెందిన సంఘ మధురమ్మ(65)కు ఇద్దరు కొడుకులు, కూతురు ఉన్నారు. కొడుకులు ఉపాధి నిమిత్తం మహా రాష్ట్రలో ఉంటున్నారు. మధురమ్మ భర్త కొద్దికాలం క్రితం మృతిచెందాడు. అతడు కూడబెట్టిన భూమిని చెరో ఐదెకరాల చొప్పున కొడుకులకు రాసిచ్చింది. అప్పట్నుంచి తల్లిని తలో 15రోజులు వంతుల వారీగా పోషిస్తున్నారు. తనవంతైపోయిందని ఒక కొడుకు రెండురోజుల క్రితం తన ఇంటికి తాళం వేసుకుని వెళ్లిపోగా... మరో కొడుకు ఇంకా చేరదీయలేదు. దీంతో మధురమ్మ ఇంటిసమీపంలో తలదాచుకుంటోంది. రెండురోజుల నుంచి తిండిలేక తిప్పలు పడుతున్నానని విలపిస్తోంది.

రైళ్లలో అరకొరగా ఆన్‌బోర్డు సేవలు

- బోగీల్లో చెత్తా చెదారం, తినుబండారాలతో బొద్దింకలు, ఎలుకలు
- దెబ్బతింటున్న విద్యుత్ వైర్లు.. షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలు



సాక్షి, హైదరాబాద్: రైలు బోగీల పరిశుభ్రత, ఇతర నిర్వహణకు సంబంధించిన ఆన్‌బోర్డు సేవలు సరిగా లేకపోవడం ప్రమాదాలకు దారితీస్తోంది. బోగీల్లో చెత్తా చెదారం పేరుకుపోవడం, ప్రయాణికులు తిని వదిలేసిన, పడేసిన తినుబండారాల వల్ల ఎలుకలు, బొద్దింకలు వంటివి పెరిగిపోతున్నాయి. విద్యుత్ వైర్లను ఎలుకలు కొరికేయడంతో షార్ట్ సర్క్యూట్ ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో ఒకట్రెండు సార్లు ఇలాంటి ఘటనలు జరిగాయి కూడా. బోగీల్లో ఎలుకలు, బొద్దింకలపై ప్రయాణికులు తరచూ ఫిర్యాదులు చేస్తూనే ఉన్నా అధికారుల్లో చలనం లేదనే విమర్శలు వస్తున్నాయి.

కోవిడ్ తర్వాత ఆన్‌బోర్డు సేవలు దెబ్బతిని

కోవిడ్ సమయంలో కొన్ని నెలలపాటు రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. అన్ని రకాల ప్రయాణికుల సేవలకూ బ్రేక్ పడింది. తర్వాత దశలవారీగా రైళ్లన్నీ పట్టాలెక్కినా.. ఆన్ బోర్డు సేవలను అందజేసే ప్రైవేట్ సంస్థలతో పూర్తిస్థాయి ఒప్పందాలు మాత్రం కుదుర్చుకోలేదు. ఒప్పందం చేసుకున్న పలు కాంట్రాక్టు సంస్థలు సరిపడా సిబ్బందిని ఏర్పాటు చేయక బోగీల నిర్వహణ అధ్వానంగా మారుతోందని.. దీనితో కొన్ని రైళ్లలో ఆన్‌బోర్డు సేవలు సరిగా అందడం లేదని, చాలా రైళ్లలో ఇటీవలివరకు బెడ్‌రోల్స్‌ను కూడా అందజేయలేకపోయారని అధికారులు చెప్తున్నారు.

తరచూ షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలు

గతంలో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో ఉండగానే జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా రెండు బోగీల్లో మంటలు వచ్చాయి. మరోసారి సికింద్రాబాద్ స్టేషన్‌లోనే చెన్నైకి వెళ్లే చార్మినార్ ఎక్స్‌ప్రెస్‌లో కూడా షార్ట్‌సర్క్యూట్ జరిగి బోగీలు దెబ్బతిన్నాయి. నాంపల్లి స్టేషన్‌లో నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్ ఇదే తరహా ప్రమాదానికి గురైంది. తాజాగా ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లోనూ ఐదు బోగీలు కాలిపోయాయి.

'మెమరీ' కిడ్!

రెండేళ్ల వయసులోనే ఆరు రికార్డులు

- అబ్బురపరిచే జ్ఞాపకశక్తి
- 11 నిమిషాల్లోనే 150కి పైగా పక్షులు, జంతువులు, వస్తువుల పేర్లు చెబుతున్న బుడతడు



తెనాలి: రెండేళ్ల బుడతడు తన అద్భుతమైన మెమరీ పవర్‌తో రికార్డుల వేట సాగిస్తున్నాడు. సూపర్ కిడ్ అంటూ రికార్డు పుస్తకాల్లో ఆ చిన్నారి పేరు చేరిపోతోంది. అవార్డులనూ అందుకుంటున్నాడు. అందులో ఐదు ప్రపంచ రికార్డులైతే, మరొకటి జాతీయ రికార్డు. ఆ బాలుడే ప్రదీప్‌నారాయణ్. 150 పైగా జంతువులు, పక్షులు, కూరగాయలు, ఇంట్లోని ఇతర వస్తువుల పేర్లు ఇట్టే చెప్పేస్తున్నాడు. మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ.. వారం కిందట రెండు కేటగిరీల్లో బాలుడికి 'బెస్ట్ ఎచీవర్స్ కిడ్', 'సూపర్ గ్రాస్పింగ్ అండ్ మెమరీ పవర్' అవార్డులనిచ్చి రికార్డ్స్ పుస్తకంలో నమోదు చేసింది. వీటితో కలిపి ఈ బుడతడికి మొత్తం ఆరు అవార్డులొచ్చాయి. ప్రదీప్‌నారాయణ్ తల్లిదండ్రులు గుణప్రియ, రాజేష్. రాజేష్ స్వగ్రామం గుంటూరు జిల్లా తెనాలి సమీపంలోని గుడివాడ. ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లే. వర్క్ ఫ్రమ్ హోమ్‌లో భాగంగా గుడివాడలోనే ఉంటున్నారు. బాబుకు ఏడాదిన్నర వయసులో కొన్ని పదాలు చెప్పగానే రెండు మూడు రోజుల తర్వాత కూడా అదే పనిగా చెప్పగలుగుతున్నాడు. మరికొన్ని పదాలు నేర్పడంతో వాటిని వల్లెవేయడం మొదలెట్టాడు. ఆయా వస్తువులను చూపితే పేర్లు చెప్పసాగాడు. వాటన్నింటినీ తల్లిదండ్రులు వీడియో రికార్డ్ చేసి ఐదారు నెలల కిందట సరదాగా అమృత్‌సర్‌కు చెందిన ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు పంపారు. ఆశ్చర్యకరంగా ఆ సంస్థ బాలుడిని 'సూపర్ టాలెంటెడ్ కిడ్'గా రికార్డ్ పుస్తకంలో నమోదుచేసింది. అబ్బాయి చెప్పే విశేషాలను వీడియో రికార్డ్ చేసి చెన్నైలోని కలామ్ వరల్డ్ రికార్డ్స్‌కు పంపితే.. వారు కూడా 'కలామ్ బెస్ట్ కిడ్ అవార్డు'ను ప్రకటించారు. తర్వాత న్యూఢిల్లీకి చెందిన ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ 'బెస్ట్ కిడ్'గా నామినేట్ చేసింది అన్నింటికీ మించి జైపూర్‌లోని ఇన్‌ఫ్లూయెన్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ప్రదీప్‌నారాయణ్‌కు చోటు లభించడం విశేషం. ఏటా వివిధ రంగాల్లోని నిష్ణాతులను వందమందిని ఎంపికచేసి, అవార్డులను ప్రదానం చేసే ఆ సంస్థ, చిన్నవయసులోనే ప్రదీప్‌నారాయణ్ జ్ఞాపకశక్తిని గుర్తించి, 11వ స్థానం ఇచ్చిందని తల్లిదండ్రులు చెప్పారు.

'గురునానక్, శ్రీనిధి' విద్యార్థుల సమస్యపై కమిటీ

సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వ గుర్తింపు లేకున్నా శ్రీనిధి యూనివర్సిటీ, గురునానక్ యూనివర్సిటీలు విద్యార్థులకు ప్రవేశాలు కల్పించి ఇబ్బందులకు గురిచేసిన అంశంపై తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి (టీఎస్‌సీహెచ్‌ఈ) స్పందించింది. బాధిత విద్యార్థుల సమస్య పరిష్కారం దిశగా తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వానికి పలు సూచనలు చేసేందుకు ప్రత్యేకంగా కమిటీ ఏర్పాటైంది. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆర్.లింబాద్రి ఈ కమిటీకి అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. సభ్యులుగా జేఎన్‌టీయూ వైస్ చాన్సలర్ కట్టా నర్సింహారెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డి.రవీందర్, ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్లు వి.వెంకటరమణ, ఎస్.కె.మహమూద్ వ్యవహరిస్తారు. ఈ మేరకు తెలంగాణ ఉన్నత విద్యా మండలి సర్క్యులర్ జారీ చేసింది. ఇందులో భాగంగా కమిటీ సభ్యులు టీఎస్‌సీహెచ్‌ఈ కార్యాలయంలో తాజాగా భేటీ అయ్యారు. అనుమతి లేని ఈ రెండు వర్సిటీల్లో ప్రవేశాలు పొంది, విద్యార్థులు నష్టపోయిన తీరుపై చర్చించారు. ఈ విద్యార్థులు విద్యా సంవత్సరం నష్టపోకుండా ఏ మేరకు చర్యలు తీసుకోవాలనే అంశంపైనా చర్చించారు. త్వరలో ప్రభుత్వానికి నివేదిక అందించనున్నట్లు సమాచారం.



Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482.